నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సంపుటి 11 | సంచిక 132
గురువారం | 8 మార్చి 2018 | హైదరాబాద్
| పేజీలు 12+16 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, బహుళ పక్ష తిథి : పంచమి తె.3.12, స్వాతి రా.11.24, వర్జ్యం తె.5.17 నుంచి 6.58 వరకు, రాహుకాలం: మ.3.00 నుంచి 4.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు, తిరిగి రా.10.46 నుంచి 11.36 వరకు సూర్యోదయం : ఉ.6.34 గం; సూర్యాస్తమయం: సా. 6.21 గం.

పార్లమెంటులో హోదా రభస



11లో

- మోడీ సర్కార్‌కు కలిసిరాని మలి విడత బడ్జెట్ సమావేశాలు
- హోదాపై ఏపీ ఎంపీలు విగ్రహాల కూల్చివేత, కావేరి జలాలపై ఇతర పార్టీల ఎంపీలు ఆందోళన

అమెరికాకు పారికర్



- ముంబై నుంచి అమెరికాకు పయనం
- క్లోమ సంబంధ వ్యాధికి మెరుగైన చికిత్స కోసమే
- ఇండియాలో లభించని పరిష్కారం

వివరాలు 5లో

నేటి నుంచి సినిమాలు



- నేటి నుంచి యథావిధిగా సినిమాల ప్రదర్శన
- వీపీఎఫ్ ఛార్జీల తగ్గింపుకు డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల అంగీకారం

వివరాలు 6లో

బిజెపితో తెగదెంపులు

సంచలన నిర్ణయాన్ని ప్రకటించిన చంద్రబాబు


నేడు సుజన, అశోక్‌గజపతిరాజు రాజీనామా



- సుదీర్ఘ చర్చల తరువాత కీలక నిర్ణయం
- న్యాయం జరుగుతుందనే ఇంతకాలం బీజేపీతో దోస్తీ
- ఇక వైదొలగడమే సబబన్న చంద్రబాబు
- అందరూ నాటకాలు ఆడారు ఏం చెయ్యాలో నాకు తెలుసు
- ప్రజల మనోభావాలను గౌరవించని స్నేహితులు ఎందుకు?
- నాలుగు సంవత్సరాల ఓపిక నశించింది
- ఎన్డీయే సర్కారు నుంచి వైదొలగడమే మంచిదని భావించా
- మీడియా సమావేశంలో చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాల తొలిరోజున గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఏపీ సీఎం చంద్రబాబు మాట్లాడిన తరువాత కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ మీడియా సమావేశం పెట్టి మరీ హెూదా, ప్యాకేజీలు లేవని చెప్పడం బీజేపీ, తెలుగుదేశం పార్టీల మధ్య నాలుగేళ్లుగా కొనసాగుతున్న మిత్రబంధం బీటలు వారేలా చేసింది. తమ మంత్రులు రాజీనామా చేస్తారని ఎన్డీయేలో మాత్రం కొనసాగుతామని చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు.






హైదరాబాద్: అందరూ ఊహిస్తున్నట్టుగానే తెలుగుదేశం పార్టీ, బీజేపీ మధ్య బంధం తెగిపోయింది. బుధవారం సాయంత్రం కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ మీడియా సమావేశం తరువాత పరిస్థితులు ఒక్కసారిగా మారిపోగా, రాష్ట్రాన్ని ఆదుకునే ఉద్దేశం ఏమాత్రం లేని బీజేపీతో పొత్తు, కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం అక్కర్లేదన్న భావనకు వచ్చానని రాత్రి 10.30 గంటల తరువాత మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మీడియాకు వెల్లడించారు. ప్రత్యేక హోదా ఇవ్వబోమని, ప్యాకేజీకి కూడా కొర్రీలు పెట్టిన భాగస్వామితో ఇంక కలిసుండటం కుదరదని తేల్చి చెప్పారు. ప్రజల హక్కుల కోసమే తాను పోరాడుతున్నానని, నాడు ఇచ్చిన హామీల్లో తాము కూడా భాగస్వామినన్న విషయాన్ని బీజేపీ మరచిపోయిందని నిప్పులు చెరిగారు. నాడు ప్రత్యేక హోదా విషయంలో బీజేపీ నేతలు కూడా డిమాండ్ చేశారన్న విషయాన్ని గుర్తు చేసిన చంద్రబాబు, ఇప్పుడు ఇతర రాష్ట్రాల సెంటిమెంట్‌ను బూచిగా చూపించడం ఏంటని ప్రశ్నించారు. విభజన హామీలన్నీ నెరవేర్చాలని తాను ఎంతగానో పోరాడానని, కేంద్రమంత్రులు రాజీనామా చేసే విషయమై ఇప్పటికే సుజనా చౌదరి, అశోక్ గజపతి రాజులతో సుదీర్ఘంగా మాట్లాడానని, వారు కూడా తన అభిప్రాయాన్ని గౌరవించానని అన్నారు. కేంద్రం నుంచి టీడీపీ వైదొలగనున్న నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి చెప్పనున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. అంతకుముందు సీఎం నివాసంలో హైడ్రామానే జరిగింది. ఏపీకి

మిగతా 6లో

టీడీపీ దారిలోనే బీజేపీ కూడా
కామినేని, పైడికొండల రాజీనామా




- కేంద్ర మంత్రివర్గం నుంచి తప్పుకున్న టీడీపీ
- ఆ వెంటనే రాష్ట్ర మంత్రివర్గం నుంచి తప్పుకున్న బీజేపీ
- తమ మంత్రులు రాజీనామా చేస్తారన్న విష్ణుకుమార్ రాజు



6లో

ప్రస్తుతం ఏ రాష్ట్రానికీ
ప్రత్యేక హోదా లేదు

- జీఎస్టీ రాబడి కేంద్ర, రాష్ట్రాలకు పంపిణీ జరుగుతుంది
- తగినంత రాబడి లేకపోవడం వల్లే ఆశాన్య రాష్ట్రాలకు గతంలో ప్రత్యేక హోదా ఇచ్చారు
- ఈశాన్య రాష్ట్రాలకు 90:10 నిష్పత్తిలో నిధులు పంపిణీ జరుగుతోంది
- తర్వాత కొన్ని పరిణామాల వల్ల ప్రత్యేక హోదా అనే అంశం మనుగడలో లేదు



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా కోసం డిమాండ్ పెరుగుతోన్న నేపథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ బుధవారం నాడు ఢిల్లీలో కేంద్ర మంత్రి సుజనా చౌదరితో గంటసేపు చర్చించారు. అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరణ ఇచ్చారు. జీఎస్టీ రాబడి కేంద్ర, రాష్ట్రాలకు పంపిణీ జరుగుతుందని అన్నారు. తగినంత రాబడి లేకపోవడం వల్లే ఆశాన్య రాష్ట్రాలకు గతంలో ప్రత్యేక హోదా ఇచ్చారని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాలకు 90:10 నిష్పత్తిలో నిధుల

మిగతా 6లో

విగ్రహాల ధ్వంసం

- తమిళనాట పెరియార్ విగ్రహం ధ్వంసం
- కోల్‌కతాలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ విగ్రహం
- ఆపై యూపీలో అంబేద్కర్‌కు అవమానం
- విగ్రహాల విధ్వంసంపై ప్రధాని సీరియస్
- ఎవరైనా సరే ఉపేక్షించబోమని హెచ్చరిక
- నేతల విగ్రహాల వద్ద మరింత భద్రత



న్యూఢిల్లీ: దేశంలోని పలు ప్రాంతాల్లో విగ్రహాల విధ్వంసాలు జరుగుతూ ఉండటంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతుండగా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ అధికారులతో చర్చించారు. త్రిపురలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత కమ్యూనిస్టు యోధుడు లెనిన్ విగ్రహాన్ని బుల్డోజరుతో ధ్వంసం చేయడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశం కాగా, తమిళనాడులో ఉగ్రవాది రామస్వామి విగ్రహాలను ధ్వంసం చేస్తామని బీజేపీ నేత హెచ్ రాజా తన ఫేస్ బుక్ లో పెట్టిన పోస్టు సంచలనాన్నే

మిగతా 6లో

హస్తినలో కాంగ్రెస్
విందు రాజకీయం

- ఈ నెల 13న విందుకు రావాలని ప్రతిపక్షాలకు సోనియా ఆహ్వానం
- బీజేపీకి వ్యతిరేక కూటమి ఏర్పాటు దిశగా చర్యలు ?
- థర్డ్‌ఫ్రంట్‌కు ముందస్తుగా చెక్‌పెట్టేందుకేనా ?
- జాతీయ పార్టీలతోపాటు, ప్రాంతీయ పార్టీలకు ఆహ్వానం
- ఈ విందుకు చంద్రబాబు వెళ్లనున్నారా ?

(ఏపీ-పొలిటికల్‌బ్యూరో) : దేశవ్యాప్తంగా థర్డ్ ఫ్రంట్ ఏర్పాటుచేస్తున్నామని టీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్రముఖ్యంత్రి కేసీఆర్ ప్రకటించడంతో జాతీయ రాజకీయాలలో వేడిపుట్టుకొచ్చింది. దీంతో రంగంలోకి దిగేందుకు జాతీయ స్థాయిలో పెద్ద పార్టీ అయిన కాంగ్రెస్ సమాయత్తమవుతున్నట్లు సమాచారం. ఈ నెల 13న బీజేపీయేతర జాతీయ పార్టీలతోపాటు ప్రాంతీయ పార్టీల నేతలకు ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ విందుకు ఆహ్వానించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో దేశ రాజకీయాలలో కొత్త చర్చ ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల థర్డ్ ఫ్రంట్ పల్లవి ఎత్తుకొన్న విషయం తెలిసిందే. ఇది కార్యరూపం దాల్చేముందే బీజేపీ తరువాత దేశంలో పెద్ద జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ తానే ఓ మహాకూటమి ఏర్పాటుదిశగా చర్యలు సాగుతున్నాయన్న ప్రచారం కూడా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 13వ తేదీన సోనియాగాంధీ ప్రతిపక్షాలకు ఇస్తున్న విందు అని పేర్కొంటున్నారు. ఈ



విందులోనే సామరస్యపూర్వకభేటీయే కాకుండా దేశ రాజకీయాలపై చర్చలు జరిగే అవకాశాలున్నాయని సమాచారం.

బీజేపీ ఎదుర్కొనేందుకు ఒకే కూటమి అన్న నినాదం

ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీని రెండు, మూడు కూటముల ద్వారా ఎదుర్కొంటే అది తిరిగి మోడీ సర్కార్‌కు మేలు చేస్తుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ వాదనతో కాంగ్రెస్ నేతలు సైతం ఏకీభవిస్తున్నారు. తాజా రాజకీయ పరిణామాలను

మిగతా 6లో



ట్రంప్ వాణిజ్య యుద్ధం

- ఇతర దేశాలతో వాణిజ్యంలో 800 బిలియన్ డాలర్ల లోటు
- స్టీల్, అల్యూమినియంపై సుంకాల విధింపును ప్రతిఘటిస్తే యుద్ధానికి సిద్ధమే

5లో

ఖరీఫ్‌కు మిడ్ మానేరు

75 వేల ఎకరాలకు నీరందిస్తామన్న మంత్రి హరీష్‌రావు

- వచ్చే యాసంగిలో గౌరవెల్లి ద్వారా 75 వేల ఎకరాలుకు నీరందిస్తాం
- కరువు పీడిత ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తాం
- గౌరవెల్లి పంప్ హౌజ్ 2 నెలల్లో పూర్తి చేస్తాం
- మంత్రి హరీశ్‌రావు

కాళేశ్వరం తొలిఫలితం హుస్నాబాద్ తదితర దుర్భిక్ష ప్రాంతాలకు అందనున్నట్టు ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు చెప్పారు. సిరిసిల్ల, హుస్నాబాద్, మానకొండూరు, ఇల్లంతకుంట, స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గాలను సస్యశ్యామలం చేయడం ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డివిజన్ లోని గౌరవెల్లి సాగునీటి ప్రాజెక్ట్ ద్వారా వచ్చే యాసంగి లో 75 వేల ఎకరాలకు సాగునీటిని అందించనున్నట్టు మంత్రి చెప్పారు. మిడ్ మానేరు ద్వారా ఈ ఖరీఫ్ లో 75 వేల ఎకరాలకు సాగునీరందివ్వనున్నట్టు ఆయన తెలిపారు. బుధవారం మంత్రి హరీశ్ రావు మీడియా సమావేశంలో మాట్లాడారు.



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: అంతకుముందు ఆయన తోటపల్లి రిజర్వాయర్, తోటపల్లి లిఫ్ట్ పథకం, మోయతుమ్మెద వాగుపై అక్విడెక్ట్ లు, గౌరవెల్లి రిజర్వాయర్ పంప్ హౌజ్, టన్నెల్, సర్జ్ పూల్, కెనాల్స్ పనులు తనిఖీ చేశారు. 8.3 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో సుమారు లక్ష 20 వేల ఎకరాలకు సాగునీరు అందించేలా గౌరవెల్లి ప్రాజెక్టును నిర్మిస్తున్నామని ఆయన చెప్పారు. గౌరవెల్లి లో 12 కిలోమీటర్ల టన్నెల్ పనులలో 6 కిలోమీటర్ల టన్నెల్ పనులు పూర్తయినట్టు హరీశ్ రావు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి 75 కిలోమీటర్ల కాలువలో 73 కిలోమీటర్లు పూర్తయిందని వివరించారు. ఈ 2 కిలోమీటర్ల పనులకు గాను మిగిలిపోయిన భూసేకరణ పనులను పూర్తి చేయాలని సిద్ధిపేట, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లను మంత్రి కోరారు. గౌరవెల్లి కింద సీలింగ్ భూములు, మొఖా మీద ఉన్న వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తిగా సహకరిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఇక్కడ వరద కాలువ జీవనదిగా మారుతున్నదని చెప్పారు. ఎస్సారెస్పీ నిండినా నిండకపోయినా, వరద వచ్చినా రాకపోయినా కాళేశ్వరం ద్వారా ఈ ప్రాజెక్టు ఒక్క ఏడాదిలోనే జీవకాలువగా మారుతుందని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర పాలకులు ప్రాజెక్టులు నిజంగా రైతులకు నీళ్లు ఇచ్చే ఉద్దేశ్యంతో కట్టలేదని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుని యుద్ధ ప్రాతిపాదికన నిర్మిస్తున్నామని, ఇప్పటికే 75 శాతం

మిగతా 6లో

అంతా ఇంతే!



విగ్రహాల విషయంలో మన వాళ్లు నిగ్రహం కోల్పోతున్నారు.

రైతన్నలకు జగన్ భరోసా

- మాకు గిట్టుబాటు ధర దక్కడంలేదు సారూ
- జగన్‌తో మొరపెట్టుకున్న రైతులు
- పత్తి, మిరప, పొగాకు... ఏ పంట వేసినా నష్టమేనని వెల్లడించిన రైతులు
- మద్దతు ధర లభించేలా చూస్తానని వైఎస్ జగన్ హామీ
- త్వరలోనే పరిస్థితులు మారతాయని భరోసా
- కృష్ణా నీటిని పరుచూరు ప్రాంతానికి అందిస్తానన్న జగన్
- ప్రకాశం జిల్లాలో కొనసాగుతున్న జగన్ ప్రజాసంకల్పయాత్ర

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సంకల్ప యాత్రలో ప్రతిపక్షనేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డితో ప్రజలు తమ సమస్యలను ఏకరువు పెట్టుకుంటున్నారు. బుధవారం జిల్లాలోని రైతులు వైఎస్ జగన్‌ని కలిశారు. ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించి ఒదని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా నీటిని పర్చూరు తీసుకు వస్తే, తీవ్ర కరువుతో అల్లాడుతున్న పరిసర గ్రామాలకు సాగు, తాగునీరు అందుతుందన్నారు. ఈమేరకు ప్రభుత్వంపై వత్తిడి తీసుకు రావాలంటూ జననేతకు వినతి పత్రం ఇచ్చారు. దివం గత నేత వైఎస్ఆర్ హాయాంలో కృష్ణా నీటిని తీసుకురావడానికి రూ.70 లక్షలతో సర్వే చేయించారని, ఆయన మరణం అనం తరం వచ్చిన ప్రభుత్వాలు వాటిని పట్టించుకోలేదని రైతులు విన్నవించుకున్నారు.

దిగుమతి తగ్గిపోయింది మద్దతు ధర లేదు

ఇంకొల్లు మండలంలోని మిర్చి, శెనగ రైతులు బుధవారం వైఎస్ జగన్‌ను కలిశారు.



మండలంతో పదివేల ఎకరాలలో మిర్చి, 30 వేల ఎకరాలలో శెనగ పండిస్తున్నామని తెలిపారు. సాగర్ నుంచి నీరు లేక సాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్నామని రైతులు వాపోయారు. గతంలో ఎకరానికి 30 క్వింటాల్ దిగుబడి వస్తుండగా నీటి ఎద్దడితో ఇప్పుడు 15 క్వింటాళ్లకు పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మద్దతు

మిగతా 6లో

నీట్‌కు ఆధార్
తప్పనిసరి కాదు

- మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన సుప్రీంకోర్టు
- గతంలో ఆధార్‌ను తప్పనిసరి చేసిన సీబీఎస్ఈ
- తాజా తీర్పుతో విద్యార్థుల హర్షం



న్యూఢిల్లీ: నీట్‌తో సహా అఖిల భారత స్థాయిలో జరిగే ఏ పరీక్షలకైనా ఆధార్ తప్పని సరికాదని సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వోటర్ ఐడీ, బ్యాంక్ ఖాతా, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు, రేషన్ కార్డు వంటివి కూడా గుర్తింపు కార్డులుగా చూపించవచ్చని పేర్కొంది. గతంలో సీబీఎస్ఈ నీట్ పరీక్షలకు ఆధార్ కార్డును తప్పని సరి చేసింది. మరోపక్క సీబీఎస్ఈ నిర్వహించే నీట్ పరీక్షల దరఖాస్తు గడువు మార్చి 9తో ముగియనుంది. ఈ కేసుపై వాదనల సందర్భంగా అటార్నీ జనరల్ కె.కె.వేణుగోపాల్ మాట్లాడుతూ.. జమ్ము కశ్మీర్, మేఘాలయా, అసోంలో వలే ఐడీ ప్రూఫ్‌లు చూపించి కూడా పరీక్షలు రాయవచ్చని తెలిపారు. దీంతో సుప్రీం నీట్‌కు ఆధార్ తప్పని సరికాదని పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది.

సూర్య వెబ్‌సైట్


సూర్య ఈ - పేపర్

తెలుగు రాష్ట్రాల వివాదాలను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రానిదే

హైదరాబాద్,సూర్యబ్యూరో: తెలుగు రాష్ట్రాల వివాదాలను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రానిదే అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ జేఎఫ్‌సీ పరిశోధనలో తేలిన అంశాలను అధ్యయనం చేశానని అన్నారు. కేంద్రంలోని టీడీపీ మంత్రులు ఎప్పుడో రాజీనామా చేయాల్సిందని అభిప్రాయపడ్డారు. టీడీపీ, వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌లో గట్టిగా పోరాడుతారనుకున్నానన్న పవన్ మాఫియా మాటిస్తే నిలబెట్టుకుంటోంది కానీ నేతలు నిలబెట్టుకోవడం లేదన్నారు. పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం లేనప్పుడు ఢిల్లీ వెళ్లి పోరాడితే న్యాయం జరుగుతోందన్న నమ్మకం లేదని వ్యాఖ్యానించారు. వైసీపీ అవిశ్వాసంతో ఉపయోగం లేదని పవన్ చెప్పుకొచ్చారు. కేంద్రంతో సయోధ్యగా ఉంటే తప్పులేనప్పుడు మరో తెలుగు ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సయోధ్యగా ఉంటే తప్పేంటి అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. ఈ నెల 14న సభలో జనసేన భవిష్యత్ ప్రణాళిక ప్రకటిస్తామని తెలిపారు. 2019 ఎన్నికల్లో ఏపీ, తెలంగాణలో ఎన్ని స్థానాల్లో పోటీ చేసేది ప్రకటిస్తామన్నారు. 2019లో తాను ముఖ్యమంత్రి అవుతానంటే ప్రజలు చేసేస్తారా? అని జగన్‌ను ఉద్దేశించి మరోసారి వ్యాఖ్యానించారు. సినిమాల్లో నటించాలని ఉంది కానీ.. సమయం లేదని ఈ సందర్భంగా పవన్ మీడియాతో అన్నారు. విభజన విషయంలో చేస్ని తప్పును సరిచేసుకోవడానికే ప్రత్యేకహోదాపై తొలి సంతకమంటూ రాహుల్ ప్రకటన చేశారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం అందరినీ కలుపుకుని ఉద్యమాన్ని చేద్దామనుకుంటే ఆఖరి వరకూ నిలబడతారన్న నమ్మకం కలగడం లేదన్నారు. హోదాను అన్ని పార్టీలు స్వప్రయోజనాల కోసం వాడుకుంటున్నాయని పవన్ ఆరోపించారు.



బాధ్యతను విస్మరించిన బీజేపీ



- హోదాతోపాటు 18 డిమాండ్లు కేంద్రం ముందు పెట్టాం
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు పెట్టుకోవడం జరిగింది
- ఎన్డీయేలో పార్టీ పొత్తు గురించి ఇంకా నిర్ణయం చేయలేదు
- ఇద్దరు మంత్రులతో రాజీనామా చేయించాలని నిర్ణయించాం

సీఎం చంద్రబాబు నాయుడు



వెలగపూడి, సూర్య ప్రతినిధి : నేడు సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే సందర్భంలో విభజన చట్టంలో మనకు రావాల్సిన వాటి గురించి వివరించాం. అలాగే కేంద్రం కూడా ఈ విషయంలో స్పందించి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. సెంటిమెంట్స్ పని చేయవని, హోదా ఇవ్వలేమని, ఈశాన్య రాష్ట్రాల మాదిరిగా మనకు వర్తించదని చెప్పారు. ఆర్థిక లోటు కూడా 138 కోట్లే వస్తాయని చెప్పారు. మరో లెక్క ప్రకారం 1600 కోట్లు వస్తాయని, తీసుకున్నా, లేకున్నా మా ఇష్టమని మాట్లాడారు. ఈఏపీ, ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ గురించి మాట్లాడకుండా సింపుల్‌గా సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ గురించేనని చెప్పారు. వారు సహాయం చేసే ఉద్దేశం కనిపించలేదు. మంత్రులు, ఎంపీలతో చర్చించాం. విభజన తర్వాత రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు పెట్టుకోవడం జరిగింది- విభజనలో నష్టపోవడాన్ని తట్టుకోలేక ప్రజలు కాంగ్రెస్ ను తిరస్కరించారు. అయినా కేంద్రం పట్టించుకోకుండా వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరు మంత్రులతో రాజీనామా చేయించాలని నిర్ణయించాం. ఎంపీలు, కేంద్ర మంత్రులు, అందుబాటులో ఉన్న మంత్రులతో మాటాడాం. టీడీపీకి ఎప్పుడూ పదవులు ముఖ్యం కాదని చెప్పారు. 29 మంది ఎంపీలున్నప్పుడు కూడా ఏ పదవీ తీసుకోకుండా కేంద్రంతో సహకరించామన్నారు. ఇప్పుడు పనులవుతాయనే మంత్రి పదవులు తీసుకున్నామని అన్నారు. ఇప్పుడు అది కూడా జరగకపోవడం వల్ల వైదొలగాలని నిర్ణయించాం. అదే విషయాన్ని ప్రధానికి కూడా చెప్పాలని ప్రయత్నించాం. ఆయన అందుబాటులోకి రాకపోవడంతో ఓఎస్డీకి వివరించాం. రేవు రాజీనామాలు చేయాలని పార్టీ తరఫున నిర్ణయించాం. ప్రభుత్వంలో మా మంత్రులు ఉండరు. ఎన్డీయేలో పార్టీ పొత్తు గురించి ఇంకా నిర్ణయం చేయలేదు. ఏపీ ప్రజలు చాలా కోపంగా ఉన్నారు. విభజన చట్టంలోని అంశాల గురించి, 18 అంశాల గురించి స్పష్టంగా వివరించామన్నారు. వీటిలో న్యాయం చేయాలని మాత్రమే కోరాం. విభజన మనం కోరుకున్నది కాదు. బలవంతంగా రాష్ట్రాన్ని విభజించారు. యాక్ట్‌లో పెట్టిన వాటిని అమలు చేయమంటే దానికి ఈ విధంగా మాట్లాడటం సరికాదు, రాష్ట్ర మంత్రివర్గంలో ఉంటారా లేదా అనే నిర్ణయాన్ని వారికే వదిలిపెడుతున్నాం. రాష్ట్రం పూర్తిగా నష్టపోయింది. ప్రజలు నమ్మి ఓట్లేశారు. ఈ రోజు కష్టాలు వచ్చినా, ఇబ్బందులు సృష్టించినా, ప్రజల మనోభావాలే ముఖ్యం. అన్ని ప్రయత్నాలు చేసిన తర్వాత విధి లేని పరిస్థితుల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఢిల్లీలో 29 సార్లు మాట్లాడేందుకు ప్రయత్నాలు చేశా. కేంద్ర రాష్ట్ర సంబంధాలను కూడా పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదు. ఏదీ చేయనప్పుడు గౌరవంగా బయటకు రావాలనే నిర్ణయం తీసుకున్నాం. విభజన చెందినప్పుడు ప్రజలు చాలా ఆందోళన చెందారు. సెంటిమెంట్‌తో ఫండ్స్ రావు అంటూ మాట్లాడటం చాలా బాధేసింది. డిఫెన్స్ డబ్బులను మనం అడిగినట్లు మాట్లాడటం కరెక్ట్ కాదు. వెనుకబడిన జిల్లాలకు 350 కోట్లు చొప్పున ఇవ్వాలి. ఇచ్చిన నిధులన్నింటికీ యూసీలు ఇచ్చాం. ఇంకా రూ. 104 కోట్లకు యూసీలు ఇవ్వాలి. రాజధానికి ఇచ్చిన నిధులకూ యూసీ ఇచ్చాం. పోలవరానికి యూసీలు అవసరం లేదు. జపాన్ తరహాలో అభివృద్ధి చెందేలా పని చేయాలి. ఈ సమస్యపైన స్పందిస్తున్న అందరికీ ధన్యవాదాలు. అందరి ధ్యేయం రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకోవడమే. పరిస్థితిని బట్టి ఎప్పటికప్పుడు ఆలోచిద్దాం. నామీద చాలా మంది విమర్శలు చేశారు. వాటిని నేను పట్టించుకోను. పీఎం కార్యాలయం చుట్టూ 24 గంటలూ తిరగడానికి ప్రతిపక్షానికి ఏం పని? మేం భాగస్వాములం కాబట్టి మాకు పనులుంటాయి ఏ ఉద్దేశంతో రాష్ట్రపతి అభ్యర్థికి మద్దతు పలికారు. ప్రత్యేక హోదా ఎవరికీ ఇవ్వడం లేదని ఆనాడు చెప్పారు ఇప్పుడు ఈశాన్య రాష్ట్రాలకు హోదా ఇచ్చి ఏపీకి ఇవ్వడం కుదరదు అనడం కరెక్ట్ కాదు జీఎస్టీ తరువాత ఎవరికీ హోదా ఇవ్వబోం అని చెప్పి ఇవాళ కొన్ని రాష్ట్రాలకు ఎందుకిచ్చారు? నాకెందుకు ఆనాడు అలా చెప్పారు అందుకే, హోదాతోపాటు 18 డిమాండ్లు కేంద్రం ముందు పెట్టాం. చివరి వరకు ప్రయత్నించినా కనీసం మా వినతిని పరిగణనలోకి కూడా తీసుకోకుండా కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదు. ఎన్డీయే నేతలను నేను వ్యతిరేకించానంటే అది రాష్ట్ర ప్రయోజనాల కోసమే. అన్ని రాష్ట్రాలకూ సహాయం చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. కేంద్రం సహకరించకపోయినా నంబర్ వన్‌గా గ్రోత్ వచ్చాం. రాజకీయాల్లో ఊహాగానాలు కరెక్ట్ కాదు. ఈ రోజు జరిగిందే వాస్తవం. భావితరాల భవిష్యత్తు గురించే ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నాం

ప్రత్యేక హెూదా డిమాండ్ రెండు మూడు రోజుల్లో తేలిపోతుంది



న్యూఢిల్లీ,సూర్యబ్యూరో: ప్రత్యేక హోదా డిమాండ్ రెండు మూడు రోజుల్లో తేలిపోతుందని ఎంపీ మురళీ మోహన్ తెలిపారు. బుధవారం ఎంపీ మురళీ మోహన్‌ను ప్రత్యేక హోదా సాధన సమితి సభ్యులు అడ్డుకున్నారు. ప్రత్యేక హోదా కోసం చిత్తశుద్ధితో పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రత్యేక హోదా సాధన సమితి ఢిల్లీలో పోరాటాన్ని ఉధృతం చేసింది. రెండు రోజులుగా ఆందోళన చేస్తున్న సమితి సభ్యులు మూడో రోజు పార్లమెంటు ముట్టడికి యత్నించారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చేది లేదని కేంద్రం స్పష్టం చేయడం పట్ల టీడీపీ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విభజనతో తీవ్రంగా నష్టపోయిన ఏపీని ఆదుకోవాల్సిన కేంద్రం బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. ఏపీకి ఎంతో ఇచ్చామంటూ దొంగలెక్కలు చెబుతున్నారని ఆరోపించారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకపోగా, ప్రత్యేక ప్యాకేజీ కూడా ఇచ్చేది లేదని బీజేపీ స్పష్టం చేసిందన్నారు. కేంద్రంలో జరుగుతున్న పరిణామాలపై ఎంపీలు, కేంద్రమంత్రులు, ఎమ్మెల్యేల అభిప్రాయాలను సీఎం చంద్రబాబు సేకరించారని రెండు మూడు రోజుల్లో గట్టి నిర్ణయం తీసుకోబోతున్నామని ఎంపీ మురళీమోహన్ స్పష్టం చేశారు.

ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి

ఎంపీ తోట నర్సింహం



ఢిల్లీ,సూర్యబ్యూరో: ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని ఎంపీ తోట నర్సింహం కేంద్రాకన్ని కోరారు. బుధవారం వివిద పక్షాల నేతలతో లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ సమావేశమయ్యారు. సభా కార్యకలాపాలు సజావుగా జరిగేలా సహకరించాలని ఎంపీలను స్పీకర్ కోరారు. ఏపీకి ఇచ్చిన హామీలు నెరవేరు స్తారనే నాలుగేళ్లు ఓపిక పట్టామని, ప్రభుత్వానికి సహకరించామని టీడీపీ ఎంపీ తోట నర్సింహం చెప్పారు.

హామీలు అమలు చేయకపోవడంతోనే ఆందోళనకు దిగామని ఆయన స్పీకర్‌కు వివరించారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్నారని, చర్చించి పరిష్కరించుకోవాలని పలు పార్టీల నేతలు టీడీపీకి సూచించారు. సభా కార్యకలాపాలు జరగాలనే టీడీపీ కోరుకుంటోందన్నారు.

ప్రతిష్ఠాత్మకంగా కుంటాల జలపాతాన్ని అభివృద్ధి చేస్తాం

- సహజ సౌందర్యం, అటవీ ప్రాంతం ఏ మాత్రం దెబ్బతినకుండా చర్యలు
- విహారం కోసం వచ్చే వారి ప్రాణాలు బలికాకుండా ప్రత్యేక అభివృద్ధి
- స్థానికులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే చర్చించి పరిష్కరిస్తాం
- కుంటాల జలపాతం అభివృద్ధిపై అరణ్య భవన్ లో

అటవీ, పర్యావరణ శాఖ మంత్రి జోగు రామన్న సమీక్ష



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: కుంటాల జలపాతం తెలంగాణ పర్యాటక రంగానికే తలమానికం అని, అయితే అక్కడకు విహారం కోసం వచ్చే యువతీ, యువకులు ప్రమాదాల బారిన పడి చనిపోవటం చాలా బాధాకరమని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి జోగురామన్న అన్నారు. కుంటాల వాటర్ ఫాల్స్ దగ్గర పర్యాటకుల కోసం కనీస వసతి సౌకర్యాలు, వచ్చే సందర్శకులు ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అరణ్య భవన్ లో ఉన్నతాధికారులతో బుధవారం మంత్రి సమీక్షించారు. కుంటాల సహజ సౌందర్యం, అటవీ ప్రాంతం ఏ మాత్రం దెబ్బకుండా, పర్యావరణ హితమైన టూరిజంలో భాగంగా కుంటాల వాటర్ ఫాల్స్ దగ్గర అభివృద్ధి పనులు చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. జలపాతం ఎగువన ఉన్న గుండంలో పడి చాలా మంది చనిపోతున్నారని, అక్కడి ప్రమాదకర పరిస్థితుల వల్ల జలపాతంలో పడి ఇప్పటిదాకా 136 మంది చనిపోయినట్లు రికార్డులు చెబుతున్నా యన్నారు. ఇకముందు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు ఉండాలన్నారు.

తాజాగా అధికారులు తయారు చేసిన ప్రతిపాదనలను స్వయంగా పరిశీలించిన మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. వాస్తవానికి కుంటాల అభివృద్ధి ఉమ్మడి రాష్ట్రంలోనే జరగాల్సిందని, అప్పటి పాలకులు నిర్లక్ష్యం చేశారని అన్నారు. అదిలాబాద్ ను రెండవ కాశ్మీర్ గా పేర్కొన్న ముఖ్యమంత్రి కేసీయార్ జిల్లాలో పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. జలపాతం సందర్శనకు వచ్చేవారికి టాయిలెట్లు, బాత్ రూమ్ లాంటి కనీస సౌకర్యాలకు తోడు, ప్రమాదాల బారిన పడకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని, అదే సమయంలో స్థానికులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే చర్చించి పరిష్కరిస్తామని మంత్రి రామన్న స్పష్టం చేశారు.

బీజేపీతో పొత్తుపై ఎంపీ జేసీ సంచలన వ్యాఖ్యలు



ఢిల్లీ,సూర్యబ్యూరో: బీజేపీతో పొత్తుపై తెలుగుదేశం పార్టీకి చెందిన అనంతపురం పార్లమెంటు సభ్యుడు జేసీ దివాకర్‌డ్డి బుధవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. నెలాఖరులోగా బీజేపీకి తలాఖ్ చేప్పే అవకాశం ఉందన్నారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై అకారణమైన కోపం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై మోదీకి ఎందుకంత ఈర్ష్యే తెలియదు అన్నారు. పార్లమెంట్ లోపల, బయట నిరసనలు కొనసాగిస్తామని, ప్రజలు కాంగ్రెస్‌పై చూపిన కోపాన్నే బీజేపీపైనా చూపిస్తున్నారని జేసీ అన్నారు. అలాగే ప్రజలను మోసం చేసేందుకే జగన్‌మోహన్‌రెడ్డి అవిశ్వాసం పెడుతున్నారని, ప్యాకేజిలో చెప్పినవన్నీ ఇచ్చి ఉంటే హోదా అడిగేవాళ్లమా? అని దివాకర్‌రెడ్డి అన్నారు ఏపీకి చెందిన కేంద్రమంత్రులు తప్పకుండా వైదొలుగుతారని టీడీపీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మా నిరసనలు.. చెవిటివాడి ముందు శంఖం ఊదినట్టుగా ఉందన్నారు. అయితే కేంద్రం నుంచి వైదొలిగితే వచ్చే పప్పుబెల్లాలు కూడా రావు కానీ ప్రజాభిప్రాయానికి అనుగుణంగా వెళ్లాల్సిందేనని జేసీ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని జేసీ పేర్కొన్నారు.

10 లక్షల మందితో గొల్ల, కురుమల బహిరంగసభ



- ఏప్రిల్ 29న సికింద్రాబాద్ జింఖానా మైదానం
- సభకు ప్రతి గ్రామం నుంచి గొల్ల, కురుమలు హాజరు
- రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో ఏప్రిల్ 29 వ తేదీన సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో 10 లక్షల మంది యాదవ, కురుమల తో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖల మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ వెల్లడించారు. బుధవారం సచివాలయంలోని తన చాంబర్ లో యాదవ, కురుమ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బహిరంగసభ కు ప్రతి గ్రామ నుండి గొల్ల, కురుమలు తరలి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీని కోసం గొల్ల, కురుమ నాయకులతో ఉమ్మడి జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమన్వయ కమిటీల సభ్యులు ఈ నెల 11 వ తేదీ నుండి జిల్లాలకు వెళ్లి జిల్లా, డివిజన్, మండలస్థాయిలో సమావేశాలు నిర్వహించి, బహిరంగసభ ఉద్దేశాన్ని వివరించి సభకు అధికసంఖ్యలో గొల్ల, కురుమలు తరలివచ్చే విధంగా చర్యలు చేపడుతారన్నారు. బహిరంగ సభ గురించి వాల్ పోస్టర్లు, వాల్ పెయింటింగ్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తలసాని వివరించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాలలో గొల్ల, కురుమల సంక్షేమం కోసం ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలోని తెలంగాణ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అడగకుండానే 5 వేల కోట్ల రూపాయల ఖర్చుతో గొల్ల, కురుమలకు గొర్రెలను పంపిణీ చేస్తున్నారని, ఇప్పటి వరకు 47 లక్షల గొర్రెలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పంపిణీ చేసిన గొర్రెల ద్వారా లబ్ధిదారులకు 15 లక్షల గొర్రె పిల్లలు జన్మించినట్లు తలసాని వివరించారు. కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యెగ్గే మల్లేశం కు ఎమ్మెల్సీ పదవి కేటాయించను న్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని, యాదవ కులస్తుడిని రాజ్యసభకు పంపు తామని పేర్కొన్న విషయాన్ని ఈసందర్భంగా మంత్రి గుర్తుచేశారు. గొల్ల, కురుమ కులస్థుల కోసం ఎంతో చేస్తున్న ముఖ్యమంత్రికి, తెలంగాణ ప్రభుత్వా నికి ఈ సభ ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తామని మంత్రి చెప్పారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ఈ సభకు ముఖ్య అతిధిగా హాజరవుతారని చెప్పారు. ఈ సభ తర్వాత రాజకీయంగా యాదవ, కురుమల దశ మారబోతుందని చెప్పారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ప్రమోద్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

కావడితో రైతు వేషధారణలో వచ్చి కేంద్ర ప్రభుత్వానికి తన నిరసన



ఢిల్లీ,సూర్యబ్యూరో: పార్లమెంటు ఆవరణలో టీడీపీ ఎంపీ శివప్రసాద్ వినూత్న నిరసన తెలిపారు. బుధవారం రైతు వేషధారణలో వచ్చిన శివప్రసాద్ పార్లమెంటు ఆవరణలో నిరసనను వ్యక్తం చేశారు. ఏపీకి న్యాయం చేయాలని, విభజన హామీలను అమలు చేయాలని గత కొన్ని రోజులుగా టీడీపీ ఎంపీలు పార్లమెంటులో ధర్నాలు, నిరసనలు తెలుపుతున్న విషయం తెలిసిందే. నిరసనలో భాగంగా టీడీపీ ఎంపీ శివప్రసాద్ కావడితో రైతు వేషాధారణలో వచ్చి కేంద్ర ప్రభుత్వానికి తన నిరసనను తెలిపారు. ఏపీ రాజధానికి ప్రధాని ఇచ్చిన మట్టి, నీటిని ఎంపీ శివప్రసాద్ రెండు కుండల్లో తీసుకొచ్చారు. కావడితో వచ్చిన శివప్రసాద్ పవిత్ర మట్టి, నీటిని స్పీకర్ ద్వారా తిరిగి కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వనున్నారు. ఇదిలా ఉండగా సోమవారం నుంచి పార్లమెంటు మలివిడత సమావేశాలు ప్రారంభం కాగా మొదటి రోజు శ్రీకృష్ణుడి వేషం వేసిన ఎంపీ శివప్రసాద్ రెండో రోజు ఎన్టీఆర్ గెటప్‌తో ఆకట్టుకున్నారు. తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ స్థాయిలో వినిపించిన ఎన్టీఆర్ వేషంలో పార్లమెంట్‌కు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. 'చెయ్యెత్తు జై కొట్టు తెలుగోడా గతమెంతో ఘనకీర్తి కలవోడా ' అంటూ పాట కూడా పాడారు. ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని దెబ్బకొటితే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని కేంద్రాన్ని హెచ్చరించారు.

బీసీల 210 డిమాండ్ల ముసాయిదా తీర్మాణాలను ఆమోదించాలి: ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: బీసీ ప్రజాప్రతినిధుల సమావేశంలో విస్తృతంగా చర్చించి తయారు చేసిన 210 డిమాండ్ల ముసాయిదా తీర్మాణాలను వెంటనే ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. కాగా..ఇటీవల ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బిసి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. అందులో విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక, కులవృత్తులు, రిజర్వేషన్ల అంశాలపై లోతైన చర్చ జరిగింది. బుధవారం బీసీ భవన్‌లో సత్యానారాయణ, గుజ్జ కృష్ణ సంయుక్తాధ్వర్యంలో బీసీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన బీసీ ప్రజాప్రతినిధుల సమావేశంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారని చెప్పారని, అర్థికపరమైన అంశాలకు పరిమితి ఉన్న రాజకీయ-సామాజికపరమైన అంశాలకు ముఖ్యమంత్రి విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకవెళ్లి చట్ట సభలలో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు పెట్టాలని ప్రధానమంత్రి పై ఒత్తిడి తేవడానికి చర్యలు తీసుకోవాని కోరారు. బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించే వరకు వదిలిపెట్టేది లేదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే ఈనెల 10న లక్డీకపూల్ సెంట్రల్ కోర్టు హోటల్లో బీసీ అడ్వకేట్ల రాష్ట్రస్థాయి సమావేశం జరుగనుందని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో నీల వెంటకేశ్, కె.నర్సింహాగౌడ్, సి.రాజేందర్, భూపేష్ సాగర్, జి.కృష్ణ, సతీష్, జాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ విగ్రహం కూల్చడం అవివేకం : వామపక్షాలు





హైదరాబాద్, మేజర్‌న్యూస్: త్రిపురలో వ్లాదిమిర్ లెనిన్ విగ్రహాన్ని కూల్చివేయడాన్ని నిరసిస్తూ వామపక్ష పార్టీలు హైదరాబాద్‌లో ఆందోళన చేపట్టాయి. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బషీర్ బాగ్ చౌరస్తాలో ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, చాడ వెంకట్‌రెడ్డితో పాటు పలువురు వామపక్ష నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రిపురలో లెనిన్ విగ్రహాన్ని కూల్చడం సంఘ్ పరివార్ శక్తుల నిరంకుశత్వానికి నిదర్శమని ఆరోపించారు. వామపక్ష కార్యాలయాల మీద దాడులు చేసి ఆక్రమించుకోవడం సంఘ్ పరివార్ వికృత స్వరూపాన్ని బహిర్గతం చేస్తోందన్నారు.

లౌకిక వాదులందరూ ఈ సంఘటనలను నిరసించాలని వారు పిలుపునిచ్చారు. ఒక పథకం ప్రకారమే విగ్రహాల కూల్చి వేతకు బీజేపీ పాల్పడుతోందని విమర్శించారు. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పా లని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నిందితులను అరెస్టు చేయాలని, లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తమ్మినేని, చాడ హెచ్చరించారు.

రిజర్వేషన్ల అంశంపై స్పష్టతనిచ్చే వరకూ ఆందోళన కొనసాగిస్తాం



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: రిజర్వేషన్ల అంశంపై కేంద్రం స్పష్టత ఇచ్చే వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని ఎంపీ జితేందర్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ సమావేశాల తర్వాత ఆయన పార్లమెంట్ ఆవరణలో మీడియా తో మాట్లాడుతూ విభజన చట్టంలోని హామీ లు, తెలంగాణ సమస్యలపై కేంద్రం చిన్న చూపు చూస్తున్నదని విమర్శించారు. ఈవిషయాన్ని స్పీకర్‌కు వివరించినట్లు జితేందర్ రెడ్డి తెలిపారు. రిజర్వేషన్ల అంశాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన విషయాన్ని కూడా గుర్తు చేసినట్లు వెల్లడించారు. గురువారం కూడా పార్లమెంట్‌లో తమ ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. నాలుగేళ్లుగా అనేక అంశాలపై కేంద్రానికి తాము మద్దతు ఇస్తూ వస్తున్నట్లుగా ఆయన తెలియ జేశారు. పార్లమెంట్ సమావేశాల మొదటి రోజు లోక్‌సభ స్పీకర్‌కు టీఆర్ఎస్ పార్టీ పక్షాన రిజర్వేషన్ల అంశంపై వాయిదా తీర్మానం ఇచ్చామన్నారు. కానీ స్పీకర్ వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రెండో రోజు రిజర్వేషన్ల అమలుపై లోక్‌సభలో తమ ఎంపీలు ఆందోళన చేపట్టార న్నారు.

రానున్న ఎన్నికల్లో వైశ్యులు సత్తా చూపాలి

- వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు సర్కార్ చర్యలు తీసుకోవాలి
- రాష్ట్రంలో అర్థాకలితో అలమటిస్తున్న 20 లక్షల మంది వైశ్యులు
- ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: రానున్నా ఎన్నికల్లో వైశ్యులు తమ సత్తా చాటాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో వైశ్యులు పెద్ద సంఖ్యలో ఉన్నారన్నారు. ప్రతి నియోజకవర్గంలో గెలుపోటముల్లో మనం కీలకభూమిక పోషించనున్నామని ఆయన చెప్పారు. రానున్నా ఎన్నికల్లో వైశ్యులకు పెద్దపీట వేసిన పార్టీలకు ప్రాధాన్యతనివాలని సూచించారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత ముగ్గురికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు కట్టబెట్టడం ముదహమని ఆయన అన్నారు. గడ్డిఅన్నారం ఆర్యవైశ్యసంఘం కార్యావర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి తమిళనాడు మాజీ గవర్నర్ కోణిజేటి రోశయ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఆర్యవైశ్యులకు ఏ పదవులిచ్చినా వాటికి సముచిత న్యాయం చేస్తారన్నారు. రాష్ట్రంలో 25 లక్షల మంది ఆర్యవైశ్యులున్నారన్న ఆయన, 20 లక్షల మంది అర్థాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 20 లక్షల మంది పేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా సానుకూలంగానే ఉన్నారన్నారు. ఇప్పటికే ఈవిషయమై ఆయనకు పలుసార్లు కలిసి వినతిపత్రాలను అందజేయడం జరిగిందని చెప్పారు.



మహిళలకు సముచిత గౌరవం దక్కేలా మోదీ పాలన : ఎమ్మెల్యే లక్ష్మణ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః అమ్మాయిలు చదవాలి-అమ్మాయిలు ఎదగాలి అన్న లక్ష్యంతో మోదీ ప్రభుత్వం మహిళలకు సముచిత గౌరవం దక్కేలా అనేక కార్యక్రమాలను చేపడుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ తెలిపారు. బేటీ పడావో-బేటీ బచావో, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలతో మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న పార్టీ బీజేపీ అని ఆయన స్పష్టం చేశారు. బుధవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడారు. ముందుగా రాష్ట్ర మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మానవతా దృక్పథంతో మోదీ ప్రభుత్వం తల్లీ బిడ్డల క్షేమం కోసం అనేక చర్యలు తీసుకుందని, మహిళా ఉద్యోగులైన గర్భిణులకు 12 నుంచి 26 వారాల పాటు సెలవు రోజులను ప్రకటించిందని లక్ష్మణ్ తెలిపారు. పేదరికాన్ని అనుభవించిన వ్యక్తిగా, కట్టెల పొయ్యి జీవితాన్ని అనుభవించిన వ్యక్తిగా ప్రధాని మోదీ ..8కోట్ల నిరుపేద మహిళలకు ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారని చెప్పారు. మహిళల గౌరవాన్ని ఇనుమడింపజేసేలా దేశవ్యాప్తంగా కోట్లాదిమందికి అందుబాటులో ఉండేలా..ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు రూ.12వేలను ఇచ్చారని చెప్పారు. కానీ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లలో ఇంత వరకు ఒక్క మహిళకు కూడా మంత్రి వర్గంలో స్థానం కల్పించలేదని, ఇక దేశరాజకీయాల్లోకి వెళ్లి మహిళల ప్రాతినిధ్యం లేకుండా చేస్తారా అని లక్ష్మణ్ ప్రశ్నించారు.

భవిష్యత్తులో రాష్ట్రానికి సీఎం అభ్యర్థి ఎవరు?

- కేటీఆర్, కవిత, హరీషా?
- జాతీయ రాజకీయాలపై కేసీఆర్ దృష్టి
- మూడవ ఫ్రంట్ ఏర్పాటుకు ఇప్పటికే సన్నాహాలు
- కేసీఆర్ రాజకీయ వారసునిగా కేటీఆర్
- ప్లీనరీ వేదికగా కార్యనిర్వాహక అధ్యక్ష పదవి
- రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించనున్న కవిత
- రానున్న ఎన్నికల్లో లోక్‌సభకు పోటీ చేయనున్న హరీష్ ?!
- హరీష్ విముఖత వ్యక్తం చేస్తే పార్టీలో, ప్రభుత్వంలో కీలక బాధ్యతలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ రాజకీయాలపై దృష్టిసారించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఆయన వారసుడిగా రాష్ట్ర పార్టీ బాధ్యతలను చేపట్టేది ఎవరన్న చర్చ సర్వత్రా కొనసాగుతోంది. దేశ రాజకీయాల్లో గుణాత్మకమైన మార్పే లక్ష్యంగా తృతీయ ఫ్రంట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్న కేసీఆర్ ఇక నుంచి జాతీయ రాజకీయాలపైనే ఎక్కువగా దృష్టిసారించనుండడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే థర్డ్‌ఫ్రంట్ ఏర్పాటుకు ఆయన కార్యాచరణను కూడా సిద్ధం చేసుకున్నారు. దేశ వ్యాప్తంగా పర్యటించి వివిధ వర్గాలతో సమావేశమై ఏజెండా రూపకల్పన చేసేందుకు సమాలోచనలు చేయాలని నిర్ణయించారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో పార్టీని ముందుండి నడిపించే నాయకుడెవరన్న ప్రశ్న సహజంగానే టీఆర్ఎస్ శ్రేణుల్లో తలెత్తే అవకాశాలున్నాయి. కేసీఆర్ రాజకీయ వారసునిగా పార్టీ బాధ్యతలతోపాటు, భవిష్యత్తులో ముఖ్యమంత్రి అభ్యర్థిగా రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖల మంత్రి కేటీఆర్‌ను ప్రకటించడం లాంఛనమేనన్న ప్రచారం పార్టీ వర్గాల్లో కొనసాగుతుంది. కేటీఆర్‌తోపాటు ఎంపీ కవితకు కూడా పార్టీలో, భవిష్యత్తులో ప్రభుత్వంలో కీలక బాధ్యతలను అప్పగించే అవకాశాలు లేకపోలేదంటున్నారు. రాష్ట్ర భారీనీటిపారుదలశాఖమంత్రి హరీష్‌రావును రానున్నా ఎన్నికల్లో లోక్‌సభ అభ్యర్థిగా బరిలోకి దించడం ద్వారా, తనతోపాటు జాతీయ రాజకీయాల్లో క్రియాశీలంగా వ్యవహరించేలా చూడాలని కేసీఆర్ ఇప్పటికే ఒక నిర్ణయానికొచ్చారన్న ఊహగహానాల నేపథ్యంలో, రాష్ట్రంలో పార్టీ బాధ్యతలను కేటీఆర్, కవితలకు అప్పగించే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. రానున్నా ఎన్నికల్లో లోక్‌సభకు పోటీ చేసేందుకు ఒకవేళ హరీష్‌రావు విముఖత ప్రదర్శిస్తే, పార్టీ, ప్రభుత్వంలోను ఆయనకు కీలకబాధ్యతలు అప్పగించే అవకాశాలు లేకపోలేదంటున్నారు. కేసీఆర్ మరో ఒకటి, రెండు నెలల్లో థర్డ్‌ఫ్రంట్ ఏర్పాటులో తలమునకలయ్యే పరిస్థితులున్నాయని, అప్పటిలోగా రాష్ట్ర పార్టీ బాధ్యతలను ఎవరికి అప్పగించాలన్నదానిపై ఆయన ఒక స్పష్టతనిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఏప్రిల్ ప్రతి ఏటా టీఆర్ఎస్ ప్లీనరీ సమావేశాలను నిర్వహిస్తోంది. ఎన్నికల ఏడాది కావడంతో ఈసారి కూడా ప్లీనరీ సమావేశాలను ఘనంగా నిర్వహించాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ప్లీనరీ వేదిక గానే కేసీఆర్ తన రాజకీయ వారసుడిగా కేటీఆర్‌ను ప్రకటించే అవకాశాలు న్నాయని టీఆర్ఎస్ వర్గాలు భావిస్తున్నాయి. టీఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షునిగా కేటీఆర్‌ను నియమించవచ్చునని అంచనా వేస్తున్నారు. గతంలోను ఆయన్ని కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తారన్న ఊహగహానాలు వినిపించాయి. అయితే ఎందుకో తెలియదు కానీ కేసీఆర్, తనయుడిని కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించకుండా, ఆయన్ని కార్యవర్గానికి దూరం పెట్టారు. ఈసారి ప్లీనరీలో ఆయన్ని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎంపిక చేస్తే, రానున్నా ఎన్నికల నాటికి తన అనుయాయులతో విన్నింగ్ టీమ్‌ను సిద్ధం చేసుకేనే అవకాశం కేటీఆర్‌కు లభిస్తుందని పార్టీ వర్గాలంటున్నాయి. ఇప్పటికే కేటీఆర్ ప్రజల్లో పట్టు సాధించే దిశగా గత కొంతకాలంగా జిల్లాల పర్యటిస్తున్నారు. ఇటీవల గద్వాల, తుంగతుర్తి, వరంగల్, కోదాడ పట్టణాల్లో జరిగిన బహిరంగసభల్లో పాల్గొని ప్రసంగించారు. ఎక్కడికక్కడ విపక్ష కాంగ్రెస్‌పై విరుచుకుపడుతూ, పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపే ప్రయత్నాన్ని కేటీఆర్ చేస్తున్నారు.

ప్రజల్లో తన ఇమేజ్‌ను పెంచుకోవడం తోపాటు, రాష్ట్ర వ్యాప్తంగా యువ నాయకత్వాన్ని గుర్తించాలన్న లక్ష్యంతోనే కేటీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో అడుగిడిన తరువాత కేటీఆర్, కవితలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక భూమిక పోషించనున్నారని, పార్టీ ఏ బాధ్యతలు అప్పగించినా స్వీకరించేందుకు ఇద్దరు సిద్ధంగా ఉన్నారని అంటున్నారు.

వర్శిటీల్లో ఆశించిన స్థాయిలో పనులు జగరడం లేదు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని ఏడు యూనివర్సిటీలకు టెండర్లు పిలిచి వివిధ అభివృద్ధి పనులు చేపట్టాలని రూ.420 కోట్లు ఇచ్చామని, అయినా ఇచ్చి న నిధుల్లో 10 శాతం కూడా ఇంకా ఖర్చు చేయకపోవడం పట్ల రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం నాంపల్లిలోని రూసా బిల్డింగ్ లో కడియం శ్రీహరి అధ్యక్షతన విశ్వవిద్యాలయాల వీసీల సమావేశం జరిగి ంది. ఈ సమావేశంలో కడియం మాట్లాడుతూ గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఆరు నెలల్లో అమలు చేయాలని ఆదేశించడం జరిగిందని, కానీ తీసుకున్న నిర్ణయాలు ఆశించిన మేరకు అమలు చేయలేదన్నారు. .తెలంగాణ విద్యావిధానం గొప్పగా ఉందని చెప్పుకునేలా పనిచేయాలని వీసీలకు కడియం నిర్దేశించారు. యూనివర్సిటీ పనులు, వ్యవహారాల్లో రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా ఉన్నదన్నారు. వీసీలకు ఇబ్బందులుంటే ప్రభుత్వంతో మాట్లాడాలని సూచించారు. మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అవకతవకలు, అనుమానాలకు అవకాశం లేకుండా పనిచేయాలని వీసీలను సూచించారు.

కాంగ్రెస్ బస్సు యాత్ర అట్టర్‌ఫ్లాప్

మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



నిర్మల్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ బస్సు యాత్ర అట్టర్ ఫ్లాప్ అని మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి.. కాంగ్రెస్ నీచమైన రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలోనే కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. వచ్చే 2019 ఎన్నికలల్లో ఖచ్చితంగా టీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. దేశ రాజకీయాల్లో బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయంగా సీఎం కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటుపై దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తున్నదని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు.

ప్రజలకు మెరుగైన సేవలు

- టెక్నాలజీతో అనుసంధానం
- ఆకమై కంపెనీ ప్రతినిధులతో మంత్రి లోకేష్ భేటీ



(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :ఆకమై కంపెనీ ఏషియా పసిఫిక్, జపాన్ డైరెక్టర్ గ్రామీ బియర్డ్సెల్, ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ బుధవారం వెలగపూడి సచివాలయంలోని తన ఛాంబర్‌లో భేటీ అయ్యారు. కంటెంట్ డెలివరీ నెట్‌వర్క్, సర్వీసెస్,సైబర్ సెక్యూరిటీ సర్వీసెస్‌ను అకమై అందిస్తోంది. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ టెక్నాలజీ అనుసంధానం తోప్రజలకు మెరుగైన సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తరువాత లక్ష్యాలు పెట్టుకొని పనిచేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ 2022 నాటికి దేశంలో అభివద్ధి చెందిన మొదటి మూడు రాష్ట్రాల్లో ఒక్కటి గానూ,2029 దేశంలో నెంబర్ వన్ స్థానంలోనూ, 2050 కి ప్రపంచం తోనూ పోటీ పడాలి అని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామన్నారు. 15 శాతం వద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం 12 శాతం వ ద్ధి సాధించామని, రాష్ట్రంలో డేటా వినియోగం పెరిగితే మరింత వ ద్ధి సాధించే అవకాశం ఉందన్నారు. ఏపి ఫైబర్ నెట్ ఏర్పాటు చేసాం.149 రూపాయిలకు వైఫై,టెలివిజన్,టెలిఫోన్ అందిస్తున్నామన్నారు. దీని వలన గ్రామీణ ప్రాంతాల్లో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని, గూగుల్ ఎక్స్ ఎఫ్సాక్ టెక్నాలజీ ద్వారా మారుమూల గ్రామాలకు కూడా ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఈ ప్రగతి ప్లాట్ ఫార్మ్ ద్వారా ప్రభుత్వ సమాచారం అంతా ఒకే వేదిక పైకి తీసుకొచ్చి,సింగిల్ సోర్స్ ఆఫ్ ట్రూత్ ఏర్పాటు చేస్తున్నామని, రియల్ టైం గవర్నెన్స్ అమలు చేస్తున్నాం.సెన్సార్లు, డ్రోన్లు, ఐఒటి ద్వారా ఎప్పటికప్పుడు పెన్షన్స్,రేషన్,వాతావరణం,భూ సార పరీక్షలు తదితర అంశాలు రియల్ టైంలో తెలుసుకుంటున్నామన్నారు. ల్యాండ్ల రికార్డ్స్ డిజిటైజేషన్ చేస్తున్నామన్నారు. సర్టిఫికెట్ లెస్ గవర్నెన్స్ తీసుకొస్తున్నామన్నారు. టెక్నాలజీ అనుసంధానం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు,అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్ద ఎత్తున టెక్నాలజీ వినియోగిస్తుందన్నారు. టెక్నాలజీ వినియోగం ఎంత ఉపయోగం ఉందొ అదే స్థాయి లో సైబర్ అటాక్స్ జరిగే ప్రమాదం కూడా ఉందన్నారు. ఆకమై సైబర్ సెక్యూరిటీ లో లీడర్ గా ఉంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తో కలిసి పనిచెయ్యాలి అని కోరుతున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న యువతకు శిక్షణ ఇచ్చి సైబర్ సెక్యూరిటీ వారియర్స్ గా తయారు చేసేందుకు ఆకమై సహకారం కావాలన్నారు.

ఆకమై నెట్వర్క్ సమర్ధవంతంగా పనిచెయ్యడానికి,సైబర్ సెక్యూరిటీ లోనూ ఆంధ్రప్రదేశ్ కు సహకారం అందించాలని మంత్రి నారా లోకేష్ కోరారు. ఆకమై కంపెనీ ఏషియా పసిఫిక్,జపాన్ డైరెక్టర్ గ్రామీ బియర్డ్సెల్ మాట్లాడుతూ ఐఐడిటి తో భాగస్వామ్యం అవుతాం.సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ సైబర్ సెక్యూరిటీ ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేస్తామన్నారు.

ఫైబర్ గ్రిడ్ల నెట్వర్క్ సమర్ధవంతంగా పనిచెయ్యడానికి,సైబర్ సెక్యూరిటీ లోనూ ఆంధ్రప్రదేశ్ కు సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వ శాఖల సమాచారానికి సైబర్ సెక్యూరిటీ కల్పిస్తామన్నారు.

తప్పని తేలితే రాజకీయాలను వదిలేస్తా : కోటంరెడ్డి



నెల్లూరు, మేజర్‌న్యూస్: తనపై తప్పుడు కేసులు పెట్టేందుకు కుట్ర పన్నుతున్నారని వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేల కాల్‌డేటా బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యసభ ఎన్నికలు ఉన్నందునే తనను విచారణకు పిలిచారని చెప్పుకొచ్చారు. క్రికెట్ బెట్టింగ్ బుకీలతో సంబంధాలున్న వారిని విచారించ డం లేదని ఆరోపించారు. హైకోర్టు జ్యుడీషియల్ విచారణకు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తాను తప్పుచేసినట్టు తేలితే ఎమ్మెల్యే పదవికి రాజీనా మా చేస్తా, రాజకీయాలను వదిలేస్తానని వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి సవాల్ విసిరారు. వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి పోలీసులు నోటీసులు పంపారు.

క్రికెట్ బెట్టింగ్ కేసులో విచారణకు రావాలని పోలీసులు నోటీసుల్లో పేర్కొ న్నారు. అయితే ప్రస్తుతం రాజ్యసభకు నామినేషన్లు జరుగుతున్న కారణంగా నేను విచారణకు రాలేనంటూ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పోలీసులకు వివరణ ఇచ్చా రు. క్రికెట్ బెట్టింగ్ కేసులో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పాత్రపై అప్పట్లో వార్తలు వెలు వడ్డ సంగతి తెలిసిందే. కోటంరెడ్డి పాత్రపై పోలీసుల వద్ద కీలక ఆధారాలు ఉన్న ట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే విచారణకు రావాలంటూ పోలీసులు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది.

మహిళలను అవమానిస్తున్న సీఎం కేసీఆర్

పిసిసి ప్రధాన కార్యదర్శి ఉజ్మా షాకీర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వం మహిళలను అవమానపరుస్తుందని, ఇది చాల దుర్మార్గమైన ప్రభుత్వమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉజ్మా షాకీర్ విమర్శించారు. బుధవారం గాంధీభవన్‌లో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని ఆర్భాటంగా జరపడం కాదని, మహిళలకు సముచిత స్థానం కల్పించా లని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ అంబాసి డర్లలో తెలంగాణ మహిళలకు అవకాశం ఇవ్వకపోవడం దారుణమని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఎంతో మేలు జరిగింద న్నారు.

ఆర్థికంగా మహిళలను ఆదుకునేందుకు ప్రయత్నించడంతోపాటు, మహిళలకు మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. టిఆర్ ఎస్ మహిళల పట్ల చూపుతున్న నిరాధరనకు వచ్చే ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆమె కోరారు.

శివారుకు 'కాలుష్యం' !



- నగరం నుంచి కాలుష్య కారక పరిశ్రమల తరలింపు
- తొలిదశలో కాటేదాన్‌లోని వెయ్యి పరిశ్రమలు
- షాద్‌నగర్, వికారాబాద్, జహీరాబాద్‌కు...


హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: హైదరాబాద్ నగరంలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను నగర శివారు జిల్లాలకు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆదేశంతో టీఎస్ఐఐసీ చర్యలు చేపట్టింది. ఇందులో తొలివిడతగా కాటేదాన్ పారిశ్రామిక వాడలోని సుమారు వెయ్యి కంపెనీలను రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్, వికారాబాద్, జహీరాబాద్ ప్రాంతాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. కాటేదాన్‌లోని కాలుష్యం వెదజల్లే పలు పరిశ్రమలు ఇప్పటికే షాద్‌నగర్ నియోజకవర్గంలోని మొగలిగిద్ద శివారుకు తరలాయి. దీంతో ఆ ప్రాంతం కాలుష్యమయమైందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇంకా కాటేదాన్‌లో ఉన్న పరిశ్రమలను వికారాబాద్ శివారుకు, జహీరాబాద్ శివారులోని పారిశ్రామిక వాడలకు తరలించబోతున్నారు. తర్వాత మరికొన్ని పరిశ్రమలను సైతం ముచ్చెర్ల ఫార్మా సిటీకి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తొలిదశలో కాటేదాన్ పారిశ్రామిక వాడలోని సుమారు వెయ్యి కంపెనీలను షాద్‌నగర్, వికారాబాద్, జహీరాబాద్ ప్రాంతాలకు తరలించబోతున్నారు. అనంతరం జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, మల్లాపూర్, బాలానగర్ తదితర ప్రాంతాల్లోని మరో వెయ్యి బల్క్‌డ్రగ్, ఫార్మా పరిశ్రమలను ముచ్చెర్లలో ఏర్పాటు చేయనున్న ఫార్మాసిటీకి దశలవారీగా తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే పరిశ్రమల తరలింపును కాటేదాన్ పారిశ్రామిక వాడకు సంబంధించిన పరిశ్రమల వర్గాలు వ్యతిరేకిస్తుండగా, కాలుష్యకారక పరిశ్రమలు ఏర్పాటును షాద్‌నగర్ పరిసర ప్రాంత ప్రజలు సైతం వ్యతిరేకిస్తుండడం గమనార్హం.

థర్డ్ ఫ్రంట్ ఆలోచన మజ్లీస్‌దే : కిషన్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మజ్లిస్ చేతిలో టీఆర్ఎస్ కీలుబొమ్మ అని భారతీయ జనతా పార్టీ శాసన సభాపక్ష నేత జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ థర్డ్ ఫ్రంట్ ఆలోచన మజ్లిస్‌దే అని కేసీఆర్‌ది కాదని అన్నారు. రిజర్వేషన్ల నిర్ణయం రాష్ట్రాలకే ఉండాలనడం సరికాదని ఆయన తెలిపారు. కేసీఆర్ ఆలోచనను దేశప్రజలపై రుద్దాలనుకోవడం అవివేకమని మండిపడ్డారు. మతపరమైన రిజర్వేషన్లను 12శాతానికి పెంచాలని టీఆర్ఎస్ కోరుకుంటోందని విమర్శించారు. ముస్లింల 4 శాతం రిజర్వేషన్లను గిరిజనులకు బదలాయించాలని ప్రభుత్వాన్ని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

కాంగ్రెస్, టీడీపీ పాలనలో బీసీలకు ఒరిగిందేంలేదు : జోగురామన్న



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్, టీడీపీ పాలనలో బీసీలకు ఒరిగింది ఏమీ లేదని మంత్రి జోగు రామన్న అన్నారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని మోదీ బీసీ అయి ఉండి కూడా బీసీలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు గురుకులాలు, ఫీజు రియింబర్స్‌మెంట్ ఇస్తున్నదన్న మంత్రి.. జాతీయ పార్టీల పెత్తనంతో రాష్ట్రాల్లో బీసీలు నష్టపోతున్నరన్నారు. బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించడంలో బీజేపీ విఫలమైందన్నారు. బీసీల జనాభాపై కేంద్రం దగ్గర ఇంత వరకు కచ్చితమైన లెక్కలు లేవని జోగు రామన్న స్పష్టం చేశారు.

బాడీ బిల్డర్‌కు ప్రభుత్వం రూ. 10 లక్షల ఆర్థిక సహాయం



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి): పంజాబ్ లూథియానాలో ఇటీవల జరిగిన 70 కిలోల విభాగం బాడీబిల్డింగ్ ఛాంపియన్ షిప్‌లో రజత పతకం సాధించిన తెలుగు తేజం, కర్నూలు జిల్లాకు చెందిన కే. సుధీర్ కుమార్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సత్కరించారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ బాడీ బిల్డర్స్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన సుధీర్ కుమార్ కు రూ. 10 లక్షలు ఆర్థిక సహాయంను ముఖ్యమంత్రి ప్రకటించారు. కర్నూలు జిల్లా పాణ్యం మండలం బలపనూరు గ్రామానికి చెందిన 23 ఏళ్ల సుధీర్ కుమార్ నంద్యాలలోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రస్తుతం జిమ్ ట్రైనర్ గా పనిచేస్తున్నాడు. సుధీర్ కుమార్ తండ్రి ఆర్టీసీలో మెకానిక్, తల్లి గహిణి. సుధీర్ కుమార్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

జర్నలిస్టు శ్రీనివాస్‌కు 15 లక్షల సహాయం

ప్రెస్ క్లబ్ కృషి అమోఘం : అల్లం నారాయణ




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్: జర్నలిస్టులు ఐక్యంగా ఉంది ఒకరికొకరు సహకరించుకోవాలని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సూచించారు.క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్న 'నమస్తే తెలంగాణ దినపత్రిక' హఫీజ్ పేట్ రిపోర్టర్ నస్కంటి శ్రీనివాస్ కు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజె -హెచ్ 143) అండగా నిలిచింది.శ్రీనివాస్ కు చికిత్సను అందించే ఆర్థిక స్తోమత లేక వారి కుటుంబం నిస్సహాయ స్థితిలో పడింది.ఈ క్రమంలో స్థానిక శేరిలింగంపల్లి జర్నలిస్టులంతా కలిసి రూ.3 లక్షల 79 వేలు కూడగట్టగా స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ రూ.1 .50 లక్షలు, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ రూ.1 .50 లక్షలు, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ రూ.1 లక్ష, గచ్చిబౌలి కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా రూ.1 లక్ష,కొండాపూర్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ రూ.75 వేలు,మియాపూర్ కార్పొరేట్ మేక రమేష్ రూ.10 వేలు,స్థానికయా నాయకులు పులిపాటి రాజేందర్ రూ.2 లక్షలు,స్థానిక వ్యాపారి మహేష్ రూ.1 .50 లక్షలు,పఠాన్ చెరువు టీఆర్ఎస్ ఇంచార్జి గాలి అనిల్ కుమార్ రూ.50 వేలు, వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ రూ.50 వేలు,బిజెపి నాయకుడు చింతకింది గోవర్ధన్ గౌడ్ రూ.26 వేలు,ప్రముఖ బిల్డర్ మిరియాల రాఘవరావు,రూ.25 వేలు,స్థానికుడు సుధాకర్ గౌడ్ రూ.20 వేలు,టీఆర్ఎస్ వీరేశం గౌడ్ రూ.10 ,సీపీఎం నాయకుడు శోభన్ రూ.5 వేలు ఆర్థిక సాయం ఆర్థిక సహాయం చేసారు. ఆ మొత్తం రూ.15 లక్షల సహాయానిధిని శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి వుట్ల వినయ్ కుమార్ గౌడ్‌ల అధ్యక్షతన బుధవారం మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ చేతుల మీదుగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ శేరిలింగంపల్లి జర్నలిస్టులు తమ తోటి పాత్రికేయుడు ఆపదలో ఉన్నప్పుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మేమున్నామంటూ భరోసా ఇవ్వడం,పెద్ద మొత్తంలో సహాయానిధిని కూడగట్టడం అభినందనీయమని అన్నారు.

వికలాంగుల జీవితాలతో సీఎం కేసీఆర్ చెలగాటం

టీ-పీసీసీ వికలాంగుల విభాగం చైర్మన్ వీరయ్య



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఉద్యోగం రాదనే బెంగతో మహేందర్ అనే వికలాంగుడు ఆత్మహత్య చేసుకున్నారని ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని టిపిసిసి వికలాంగుల విభాగం చైర్మన్ ముత్తినేని వీరయ్య ఆరోపించారు. బుధవారం ఆయన గాంధీ భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే మానసిక ధైర్యం కోల్పోయి వికలాంగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. వికలాంగుల జీవితాలతో ముఖ్యమంత్రి కేసిఆర్ చెలగాటమాడుతున్నారని విమర్శించారు. మహేందర్ ఆత్మహత్య చేసుకుంటే ఒక్క టిఆర్ ఎస్ నేత కూడా పరామర్శించకపోగా వందలాది మంది పోలీసులు వచ్చి శవాన్ని బలవంతంగా తరలించారన్నారు. వికలాంగుల సంక్షేమానికి ఎన్ని పోరాటాలు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహేందర్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల రూ.ల పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.

వికలాంగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని, లేనిపక్షంలో ప్రగతి భవన్ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

స్థానిక భౌగోళికపరిస్థితుల ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేయండి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిఎస్ దినేష్ కుమార్



(వెలగపూడి సూర్య ప్రధాన ప్రతినిధి) : రాష్ట్ర భౌగోళిక అనుకూల పరిస్థితులను దష్టిలో ఉంచుకుని ఏయే ప్రాంతాల్లో ఏయే పరిశ్రమలు ఏర్పాటు చేస్తే బాగుంటుందో గుర్తించి ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ఆర్థికాభివద్ధి బోర్డు సిఇఒ క ష్ణ కిషోర్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం అమరావతి సచివాలయంలో ఎపి ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డు(ఎపిఇడిబి)పై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయా ప్రాంతాల పరిస్థితులకనుగుణంగా యూనిట్లను ఏర్పాటు చేసేవిధంగా తగిన ప్రణాళికలను రూపొందించాలన్నారు. ఆయా రంగాల్లో మన రాష్ట్రంతో పోటీ పడే ఇతర రాష్ట్రాలను కూడా దష్టిలో ఉంచుకుని ప్రణాళికలను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అంతేగాక రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పరిశ్రమలకు ప్రభుత్వం పెద్దఎత్తున రాయితీలు కల్పిస్తుందన్నారు.

అయితే ఆయా పరిశ్రమలు ఏర్పాటు అవుతునాయా ఎంత మందికి ఉద్యోగ కల్పించాయి? అనే వివరాలు ఎప్పటి కప్పుడు రోడ్డు మ్యాప్ తయారు చేయాలని సిఎస్ ఆదేశించారు. ప్రభుత్వం పెద్దఎత్తున రాయితీలు,ఇతర సౌకర్యాలను కల్పించి ఇచ్చిన భూములను సకాలంలో వినియోగంలోకి తెచ్చి యూనిట్లు ఏర్పాటు ద్వారా రాష్ట్రాభివ ద్ధికి దోహదపడేలా కషి చేయాల్సిన అవసరం ఉందని సిఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు.రాష్ట్రంలో ఆహారశుద్ధి రంగం అభివద్ధికి(ఫుడ్ ప్రాసెసింగ్ రంగం) ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందని, అందుకనుగుణమైన ప్రాంతాలను గుర్తించి తగిన పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు చేయాలని రాష్ట్ర ఆర్థికాభివద్ధి బోర్డు (ఎపి ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డు)ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ ఆదేశించారు. దేశం నుండి ఎగుమతి య్యే రొయ్యల ఉత్పత్తిలో 70 శాతం, ఇతర ఆక్వా ఉత్పత్తుల నుండి 38 శాతం ఆదాయం మన రాష్ట్రం నుండే వస్తోందని అన్నారు. అంతేగాక రాష్ట్రంలో రైతులు పెద్దఎత్తున మామిడి పండ్లను పండిస్తు న్నారని అదే విధంగా మిర్చి,టమాటా వంటి పంటలు సాగుచేసి అధిక దిగుబ డులు వచ్చినవుడు ఒక్కోసారి సరైన ధరలు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతుంటారని అలాంటి పరిస్థితుల నుండి వారికి ఉపశమనం కలిగించే రీతిలో ఆహార శుద్ధికి సంబంధించిన అనువైన పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కషి చేయాల్సిన అవసరం ఉందని, ఆదిశగా ఇడిబి తగిన ప్రయత్నం చేయాలని చెప్పారు. ఎపిఇడిబి ద్వారా ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ కు చేస్తున్న కషిని వివరించారు. ఈ సమావేశంలో ఇడిబి బోర్డు కన్సల్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

> "పెరియార్ రామస్వామి విగ్రహంపై దాడికి కాషాయ మూకలను ఫేస్‌బుక్ పోస్టింగ్ ద్వారా రెచ్చగొట్టిందే బీజేపీ జాతీయ కార్యదర్శి హెచ్. రాజా కావడం గమనార్హం. 'లెనిన్ ఎవరు? ఆయనకు భారత్‌కు సంబంధం ఏమిటీ? కమ్యూనిస్టులకు భారత్‌కు ఉన్న సంబంధం ఏమిటీ? నేడు లెనిన్ విగ్రహం, రేపు తమిళనాడులోని ఈవీ రామస్వామి (పెరియార్) విగ్రహం' అంటూ బీజేపీ నాయకుడు ఫేస్‌బుక్‌లో పెట్టిన పోస్టు అగ్నికి ఆజ్యం పోసింది. దీంతో బీజేపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. తమిళనాడులోని వెల్లూర్‌కు సమీపంలోని తిరుపట్టూర్‌లో ఉన్న పెరియార్ విగ్రహంపై బీజేపీ కార్యకర్తగా భావిస్తున్న ఓ వ్యక్తి, మరో యువకుడు రాళ్లు రువ్వారు. దీంతో విగ్రహం కళ్లద్దాలు పగిలిపోగా, కన్ను దెబ్బతింది. రాజాను గూండా చట్టం కింద అరెస్ట్ చేయాలంటూ డీఎంకే నాయకుడు ఎంకే స్టాలిన్, విగ్రహాన్ని ముట్టుకున్న చేతుల్ని నరికేస్తామంటూ ఎండీఎంకే నాయకుడు వైకో తీవ్ర హెచ్చరికలు చేశారు. ఆపై హెచ్. రాజా వెంటనే ఫేస్‌బుక్‌లోని తన పోస్టింగ్‌ను ఉపసంహరించుకుని, తన ఫేస్ బుక్ ఖాతా అడ్మినిస్ట్రేటర్, తనకు తెలియకుండా ఈ పోస్టును ఉంచాడని నచ్చజెప్పే ప్రయత్నం చేసినా, అప్పటికే నష్టం జరిగిపోయింది. ఇప్పుడాయన మాటలను నమ్మేవారు కనిపించడం లేదు. పెరియార్ రామస్వామి విగ్రహాలను తొలగించాలని బీజేపీ కార్యకర్తలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారని బీజేపీ తమిళనాడు ప్రతినిధి నారాయణన్ తిరుపతి చెప్పారు. బీజేపీకైనా, సంఘ్ పరివార్‌కైనా పెరియార్ రామస్వామి అంటే ఎందుకు కోపం? ఆయన ఎవరు ? ఆయన సిద్ధాంతం ఏమిటీ ?"

విగ్రహ విధ్వంస రాజకీయమా?

భారతావని ఇప్పుడు మరో కొత్త సమస్యను ఎదుర్కోనుంది. వివిధ ప్రాంతాలు, భాషలు, సంస్కృతులతో వర్ధిల్లుతున్న సువిశాల దేశంలో తమకు నచ్చని, తాము వ్యతిరేకించే నేతల విగ్రహాలు ఉండరాదని అధికార పక్షం భావిస్తోందా? గత రెండు రోజుల నుంచి జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తే అవుననే అనిపిస్తోంది. ఇటీవలి త్రిపుర రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పాతికేళ్ల వామపక్ష ప్రభుత్వాన్ని గద్దెదించుతూ, భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ విగ్రహ విధ్వంస రాజకీయం తెరపైకి వచ్చింది. త్రిపురలోని ఓ యూనివర్శిటీలో రష్యా యోధుడు, కమ్యూనిస్టు నేత వీఐ లెనిన్ విగ్రహాన్ని బుల్డోజర్ సాయంతో కూల్చేయడం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఆపై గంటలు గడవకముందే తమిళనాడులో పెరియార్ (గౌరవనీయ) రామస్వామి విగ్రహం, ఆపై కోల్‌కతాలోని ప్రఖ్యాత కాళీ ఘాట్ సమీపంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ విగ్రహం, ఉత్తరప్రదేశ్‌లో అంబేద్కర్ విగ్రహం విధ్వంసానికి గురయ్యాయి. దీంతో ఒక్కసారిగా దేశమంతా ఉలిక్కిపడింది. తప్పు బీజేపీదేనన్న చర్చ ప్రారంభంకాగా, నష్ట నివారణకు స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా రంగంలోకి దిగారు.

పెరియార్ రామస్వామి విగ్రహంపై దాడికి కాషాయ మూకలను ఫేస్‌బుక్ పోస్టింగ్ ద్వారా రెచ్చగొట్టిందే బీజేపీ జాతీయ కార్యదర్శి హెచ్. రాజా కావడం గమనార్హం. 'లెనిన్ ఎవరు? ఆయనకు భారత్‌కు సంబంధం ఏమిటీ? కమ్యూనిస్టులకు భారత్‌కు ఉన్న సంబంధం ఏమిటీ? నేడు లెనిన్ విగ్రహం, రేపు తమిళనాడులోని ఈవీ రామస్వామి (పెరియార్) విగ్రహం' అంటూ బీజేపీ నాయకుడు ఫేస్‌బుక్‌లో పెట్టిన పోస్టు అగ్నికి ఆజ్యం పోసింది. దీంతో బీజేపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. తమిళనాడులోని వెల్లూర్‌కు సమీపంలోని తిరుపట్టూర్‌లో ఉన్న పెరియార్ విగ్రహంపై బీజేపీ కార్యకర్తగా భావిస్తున్న ఓ వ్యక్తి, మరో యువకుడు రాళ్లు రువ్వారు. దీంతో విగ్రహం కళ్లద్దాలు పగిలిపోగా, కన్ను దెబ్బతింది. రాజాను గూండా చట్టం కింద అరెస్ట్ చేయాలంటూ డీఎంకే నాయకుడు ఎంకే స్టాలిన్, విగ్రహాన్ని ముట్టుకున్న చేతుల్ని నరికేస్తామంటూ ఎండీఎంకే నాయకుడు వైకో తీవ్ర హెచ్చరికలు చేశారు. ఆపై హెచ్. రాజా వెంటనే ఫేస్‌బుక్‌లోని తన పోస్టింగ్‌ను ఉపసంహరించుకుని, తన ఫేస్ బుక్ ఖాతా అడ్మినిస్ట్రేటర్, తనకు తెలియకుండా ఈ పోస్టును ఉంచాడని నచ్చజెప్పే ప్రయత్నం చేసినా, అప్పటికే నష్టం జరిగిపోయింది. ఇప్పుడాయన మాటలను నమ్మేవారు కనిపించడం లేదు. పెరియార్ రామస్వామి విగ్రహాలను తొలగించాలని బీజేపీ కార్యకర్తలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారని బీజేపీ తమిళనాడు ప్రతినిధి నారాయణన్ తిరుపతి చెప్పారు. బీజేపీకైనా, సంఘ్ పరివార్‌కైనా పెరియార్ రామస్వామి అంటే ఎందుకు కోపం? ఆయన ఎవరు ? ఆయన సిద్ధాంతం ఏమిటీ ? తమిళనాడులోని ఈరోడ్‌లో 1879, సెప్టెంబర్‌లో ఈవీ రామస్వామి జన్మించారు. ఆయన అసలు పేరు వెంకట రామస్వామి. ఈరోడ్‌లో పుట్టినందున ఈరోడ్ వెంకట రామస్వామి అయ్యారు. ఆ తర్వాత ఆయన ప్రజల దష్టిలో పెరియార్ రామస్వామిగా మారారు. పెరియార్ అంటే తమిళంలో గౌరవనీయులు లేదా పెద్ద అని అర్థం. పొడవాటి గుబురు గడ్డం. ముఖాన గుండ్రటి కళ్లజోడు. ఉదారత్వం ఉట్టిపడే ఆయన నవ్వును చూస్తే ఎవరైనా ఆయన్ని గౌరవనీయులని అనుకుంటారు. ఆయనలో ర్యాడికల్ సిద్ధాంతం రగులుకుంటుందని ఎవరూ ఊహించరు. సమాజంలో ఆయన కుల, మత, వర్గ ఆధిపత్యాలపై తిరుగుబాటు చేశారు. కుల, మత రహిత సమసమాజం కావాలని కాంక్షించారు. మహిళలకూ సమాన హక్కులు కావాలన్నారు. స్వతహాగా సమాజంలో అణచివేతకు గురవుతున్న బలిజ కుటుంబానికి చెందిన పెరియార్ సమాజంలో ప్రధానంగా బ్రాహ్మణ ఆధిపత్యాన్ని ప్రశ్నించారు. దక్షిణ భారతానికి చెందిన ద్రావిడులపై ఉత్తరానికి చెందిన బ్రాహ్మణ ఆధిపత్యాన్ని సహించేది లేదంటూ స్వీయాభిమాన ఉద్యమాన్ని నిర్మించారు. అగ్రవర్ణాలు ఇతర వర్గాలపై తమ ఆధిపత్యం కొనసాగించడం కోసం, వారిని తిరుగుబాటు చేయకుండా కట్టడి చేయడం కోసం దేవుళ్లను, వారి పేరిట గుళ్లూ గోపురాలను, పనికి మాలిన పురాణాలను సష్టించారంటూ ప్రచారోద్యమాన్ని సాగించడం ద్వారా ఆయన ప్రముఖ హేతువాదిగా ముద్రపడ్డారు. దేర్ ఈజ్ నో గాడ్, దేర్ ఈజ్ నో గాడ్, దేర్ ఈజ్ నో గాడ్ ఎటాల్ (దేవుడు లేడు, దేవుడు లేడూ, అసలు దేవుడే లేడు) పెరియార్ ఉద్యమంలో ప్రధాన నినాదం. దేవుడు దుష్టుడు, దేవున్ని పూజించే వారు ఆటవికులు అని కూడా అన్నారు. కుల, మత వ్యత్యాసాలు కలిగిన భారత దేశమే తనకు వద్దని, కుల, మత రహిత దక్షిణ భారతమే తనకు దేశంగా కావాలన్నారు. కుల, మతాలకు విలువనిస్తున్న భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించారు. 1957లో పెరియార్ మూడువేల మంది తన అనుచరులతో కలిసి భారత రాజ్యాంగం ప్రతులను తగులబెట్టి అరెస్టయ్యారు. పెరియార్ తన ఆశయాల లక్ష్య సాధన కోసం 1916లో ఏర్పడిన జస్టిస్ పార్టీలో 1939లో చేరారు. 1944లో ఆ పార్టీని ద్రావిడదార్ కళగంగా మార్చారు. ఎన్నికల రాజకీయాలకు దూరంగా ఉంటూ సామాజికోద్యమానికే ప్రాధాన్యతనిచ్చారు. ఎన్నికల రాజకీయాలు కూడా ముఖ్యమేనంటూ అందులో నుంచి 1949లో సీఎన్ అన్నాదురై నాయకత్వాన డీఎంకే పుట్టింది. దాని నుంచి అన్నాడీఎంకే ఆవిర్భవించింది. కుల, మతాలను రాజ్యాంగం నిషేధించినప్పుడే కుల, మత రహిత సమాజం ఏర్పడుతుందని వాదించారు. హిందూత్వ వాదాన్ని పూర్తిగా వ్యతిరేకించారు. ఈ కారణంగానే బీజేపీకి ఆయన అంటే పడదు. ఈ కారణంగానే బీజేపీ ద్రావిడ రాష్ట్రాలపై ఇప్పటికీ పట్టు సాధించలేక పోతోంది. దక్షిణాదిలో కూడా పార్టీని బలోపేతం చేసుకోవడం కోసం సైద్ధాంతిక వాదనలకుగాని, విగ్రహ విధ్వంసానికి గానీ బీజేపీ నేతలు ఇంతకాలం దూరంగా ఉంటూ వచ్చారు. దేశంలోని 20కి పైగా రాష్ట్రల్లో అధికారం తమదేనన్న గర్వమో, అహంకారమో ఇప్పుడు వారిలోని మరో కొత్త కోణాన్ని బయటకు తెచ్చిందని భావించాలేమో.

బిజెపి హవా ఆపడం ఎవరికి సాధ్యం?

ఎం.రామ్‌గోపాల్, హైదరాబాద్

- వరుస విజయాలతో బిజెపిలో మితిమీరిన విశ్వాసం
- మేఘాలయలో అధికారం పంచుకున్న కమలనాధులు
- అటు ప్రమాణ స్వీకారం... ఇటు కూటమిలో లుకలుకలు
- బిజెపిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న హెచ్ఎస్డీపీపీ
- నాగాలాండ్‌లో మిత్ర పక్షంతో కలిసి అధికారంలోకి



దేశంలో భాజపా హవా కొనసాగుతోంది. దీన్ని ఎవరూ కాదనలేక పోతున్నారు. ఈ మధ్య కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ సీనియర్ నాయకుడు టీవీ చర్చల్లో మాట్లాడుతూ– ప్రస్తుతం దేశంలో భాజపా గాలి వీస్తోంది. ఆ పార్టీకి బాగా కలిసొస్తోంది. ఇందులో వింతేముంది. అని చెపుతూనే, దేశంలో ప్రతి పక్షాల పనితీరు ఇంకా మెరుపడాల్సి ఉందని, కేంద్రంలో అటు రాష్ట్రాలలో బిజెపి విజయం అనంతరం తాము చేస్తున్నదేమిటీ అనేది విపక్షాలన్నీ ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మనసులోని మాటని వెల్లడించారు. ఏది ఏమైనా ప్రజల తీర్పును గౌరవిస్తూ ప్రతిపక్ష నాయకులంతా భాజపా గెలువును స్వాగతించక తప్పదని స్పష్టం చేసారు.

నిజమే! ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చాక ముక్త్ భారత్ కాంగ్రెస్ నినాదంతో దేశంలో జరుగుతున్న ప్రతి ఎన్నికను ఎదుర్కొంటూ, అప్రతిహతంగా అన్నిరాష్ట్రాలలో పాగా వేసేందుకు ముందుకు సాగుతున్నారు. ఒక్కో రాష్ట్రంను తన ఖాతాలో వేసుకుంటూ పోతున్న బీజేపీ అదే ఉత్సాహంతో కమ్యూనిస్టుల కంచుకోటకు బీటలుపెట్టీ కమలం వికసించింది. త్రిపురలో ఎలాంటి ప్రాతినిధ్యం లేని స్థానం నుంచి అధికారం అందుకునే స్థాయికి పార్టీని పటిష్టపరచి పాతికేళ్లుగా పాలన సాగిస్తున్న కమ్యూనిస్టు పార్టీకి అందునా ప్రజల మనిషిగా పేరొందిన మాణిక్ సర్కారును ఓడించడం భాజపాకు గొప్పగా చెప్పుకునే విషయమే. దశాబ్దాలుగా సీపీఎం ఆధీనంలో ఉన్నా.. ఒక్క పైసా పోగు చేసుకోని ఎంతో మంది నిజాయితీకి నిలువుటద్దంలా నిలచిన ప్రజాప్రతినిధులు ఉన్నా బీజేపీ ఆ నీతిమంతులను నిర్ధాక్షిణ్యంగా తోసివుచ్చేలా ప్రజల చేతి ఓట్ల తీర్పు చెప్పించింది. బీజేపీ భాగస్వామి టీపీఎఫ్టీతో కలిసి స్వయంగా ప్రభుత్వం ఏర్పాటు చేసుకునే సత్తా కల్పించారు అక్కడి ప్రజలు చైనాతో డోక్లాం ఘటనను బూచిగా చూపి బీజేపీ రెచ్చిపోయి ప్రచారం ఆ పార్టీకి కలసి వచ్చింది. మాణిక్ సర్కారు నీతిపై ప్రచారం చేసి చతికిలబడింది. కమ్యూనిసుల్టు మూలాలను పరిగణలోనికి తీసుకుని భారత దేశంతో కయ్యానికి కాలు దువ్వుతున్న చైనాను ఇప్పటికీ భుజాన ఎత్తుకోవడం కూడా అక్కడి ప్రజలు ప్రత్యక్షంగా అనుభవిస్తున్న ఇబ్బందుల మేరకే తగిన తీర్పు ఇవ్వడంలో ఆశ్చర్యం ఏమీ అనిపించదు.

ఇక మేఘాలయాలో గత అసెంబ్లీ ఎన్నికల్లో 29 స్థానాలు సాధించి అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ ఈ సారి 21 స్థానాలకే పరిమితమై, రాష్ట్రంలో పెద్ద పార్టీగా ఓట్లు, సీట్లు సాధించింది. అయితే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు 9 సీట్ల దూరంలోనే మిగిలిపోవటాన్ని విపక్ష భారతీయ జనతా పార్టీ అంది పుచ్చుకుంది. నిజానికి మేఘాలయా ప్రజలు భారతీయ జనతా పార్టీని కాని, ఆ పార్టీ ప్రచారాన్ని కానీ పట్టించుకోలేదు. వారి దృష్టి దివంగత మాజీ లోక్‌సభ స్పీకర్ సంగ్మా నేతృత్వంలోని నేషనల్ పీవుల్స్ పార్టీ వైపే ఉండేది. సంగ్మా అంతిమరోజులలో పడిన అవమానాలను ప్రచారం చేసిన ఓటర్లపై గాలం వేసిన ఆ పార్టీ 19 స్థానాలు దక్కించుకుని రెండోస్థానంలో నిలచింది. అయితే ఈ పార్టీతో జతకట్టి పోటీకి దిగినందుకు బిజెపి కేవలం రెండు స్థానాలు గెలిచి.. తొలిసారి మేఘాలయ అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్న బీజేపీ.. అధికారం లోకి తన మిత్రుడిని తీసుకువచ్చి కాంగ్రెస్ చేతి నుంచి రాష్ట్రాలను తప్పించాలన్న వ్యూహానికి తెరలేపింది. రాష్ట్రంలోని ఇతర చిన్న పార్టీలకు చెందిన 13 సభ్యులతో పాటు స్వతంత్రులు ఇద్దరు సభ్యులను కలుపుకుని ఏకంగా ప్రభుత్వ ఏర్పాటు దిశగా కదిలింది.

భాజపా మేఘాలయలో ముందుకు సాగేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎన్నికల అనంతరమే గుర్తించిన కాంగ్రెస్ హడావిడిగా ప్రతినిదులను పంపి, ప్రభుత్వ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని గవర్నర్‌కు లేఖ అందించి చేతులు దులుపుకుంది మినహా ప్రభుత్వ ఏర్పాటు దిశగా ఇతర పార్టీలను కలుపుకు పోయేందుకు యత్నం చేసిన దాఖలాలు లేనే లేవు. సరైన సంఖ్యా బలం లేకపోయినా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ తన పార్టీ పరిశీలకులను ప్రభుత్వ ఏర్పాటుకోసం మేఘాలయకు పంపించారని, ఇది ఆయనలో రాజకీయ పరిణతి లేకపోవడాన్ని చాటుతోందని హేమంత బిస్వా శర్మ విమర్శించిన తీరు చూస్తుంటే ప్రతిపక్షాలు చేస్తున్న తప్పులు భాజపాకు వరంగా మారుతున్నాయన్న వాదన సహేతుకమే అనిపించక మానదు. ఈ కారణంగానే కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనీ ఆరుగురు యూడీపీ ఎమ్మెల్యేలు ఉన్న దంకూపర్ రాయ్ పట్టుబట్టడం, ఆయన సంగ్మా నాయకత్వాన్ని బలపరుస్తామని ముందుకు రావడంతో ఎన్పీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మార్గం సుగమమయ్యింది. ఆరుగురు యూడీపీ ఎమ్మెల్యేలు, నలుగురు పీడీఎఫ్ ఎమ్మెల్యేలు, ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలు, ఇద్దరు హెచ్ఎస్పీడీపీ ఎమ్మెల్యేలు ఆ పార్టీకి మద్దతు తెలిపారు. మరికొందరు ఇండి పెండెంట్లతో ఎన్పీపీ బలం 34కు పెరిగింది. దీంతో మేఘాలయాకు 12వ ముఖ్యమంత్రిగా నేషనల్ పీవుల్స్ పార్టీ (ఎన్పీపీ) చీఫ్, మాజీ స్పీకర్ పీఏ సంగ్మా కుమారుడు కన్రాడ్ సంగ్మా ప్రమాణస్వీకారం చేశారు. సంగ్మాచే గవర్నర్ గంగా ప్రసాద్ ప్రమాణం చేయించారు. ఈ కేంద్ర హోంమంత్రి రాజ్నాథ్ సింగ్, బీజేపీ చీఫ్ అమిత్ షాలు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

అయితే మేఘాలయా ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన కొన్ని గంటలు అవ్వకుండానే సీఎం కాన్రాడ్ సంగ్మాకు మిత్రపక్షమైన హిల్ స్టేట్ పీవుల్స్ డెమొక్రటిక్ పార్టీ (హెచ్ఎస్డీపీపీ) తేరుకోలేని షాకిచ్చింది. దీంతో ఆ పార్టీ నేతలను బుజ్జగించే పనుల్లో ముఖ్యమంత్రి సంగ్మా నిమగ్నం కావాల్సి వచ్చింది. అయితే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీయేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని యూడీపీ నేతలు ప్రకటించడాన్ని ఆ పార్టీ నేతలు పదే పదే మీడియా ముందుకు తీసుకు వస్తుండటంతో ఇవుడు సంగ్మా సారథ్యంలో ఏర్పాటైన ప్రభుత్వంలో బీజేపీ చేరడాన్ని హెచ్ఎస్డీపీపీతో పాటు యూడీపీ నేతలు వ్యతిరేకిస్తున్నారు. ఈ వ్యతిరేక మరింత పెరిగి... ఈ రెండు పార్టీలు కాన్రాడ్ సర్కారుకు ఇస్తున్న మద్దతును ఉపసంహరించుకుంటే మేఘాలయా సర్కారు కూలిపోవడం ఖాయంగా తెలుస్తోంది.

నాగాలాండ్‌లో విజయదరహాసాన్ని చూపాలనుకున్న భారతీయ జనతా పార్టీ తన కూటమితో కలిసి స్పష్టమైన ఆధిక్యం సంపాదించాలని చూసినా అందులో విఫలమైంది. ఎన్‌డిడిపి, భాజపాలు వరుసగా 18, 12స్థానాల్లో విజయం సాధించినా ప్రభుత్వం ఏర్పాటుకు ఇతర పార్టీల మద్దతు తప్పనిసరి కావటంతో ఎన్పీపీ, జేడీ(యూ), ఒక స్వతంత్ర సభ్యుడితో కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పాటు అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే నేషనల్ డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (ఎన్‌డీడీపీ) అధినేత నెఫియో రియో, గవర్నర్‌ను కలిసి తనకు అసెంబ్లీలో 32 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్న విషయాన్ని తెలియ జేయటంతో ఈ విషయంపై ఇతర పార్టీలు అభ్యంతరాలు లేకపోవటంతో రియో సిఎం కావటం ఖాయంగా కనిపిస్తోంది.

చరిత్రలో ఈరోజు

మార్చి 8

1956: భారత లోక్‌సభ స్పీకర్‌గా ఎమ్.అనంతశయనం అయ్యంగార్ పదవిని స్వీకరించాడు.
1917: ప్రఖ్యాత విద్యుత్తు రంగ నిపుణుడు నార్ల తాతారావు, జననం.
1897: దామెర్ల రామారావు, ఆయన గీసిన చిత్రాలు బరోడా మహారాజు వంటి రాజులు, సంస్థానాధీశులను అబ్బురపరిచాయి, జననం.
అంతర్జాతీయ మహిళా దినోత్సవం
1950: రోవర్ కంపెనీ గ్యాస్ టర్బైన్ కారుకు రోడ్ టెస్ట్‌ను నిర్వహించింది.
1972: లాస్‌వెగాస్ విమానాశ్రయంలో ట్రాన్స్‌వరల్డ్ ఎయిర్‌లైన్స్ విమానంలోని కాక్‌పిట్‌లో బాంబు పేలుడు సంభవించింది.

అనంతశయనం అయ్యంగారు


మాడభూషి అనంతశయనం అయ్యంగారు స్వాతంత్ర్య సమర యోధుడు, పార్లమెంటు సభ్యుడు మరియు లోక్‌సభ స్పీకరు. ఇతడు 1891, ఫిబ్రవరి 4 తేదీన చిత్తూరు జిల్లా, తిరుచానూరులో వెంకట వరదాచారి దంపతులకు జన్మించాడు. పచియప్పా కళాశాల నుండి బి.ఏ.పట్టా పొందిన పిదప మద్రాసు లా కాలేజీ నుండి 1913లో బి.ఎల్. పట్టా పొందారు. 1934లో మొదటిసారిగా కేంద్ర శాసనసభలో సభ్యునిగా ఎన్నుకోబడ్డాడు. భారత స్వాతంత్ర్యం అనంతరం జరిగిన మొదటి సాధారణ ఎన్నికలలో తిరుపతి లోక్‌సభ నియోజకవర్గం నుండి, రెండవ లోక్‌సభ ఎన్నికలలో చిత్తూరు నుండి ఎంపీగా ఎన్నికయ్యాడు. 1948లో మొదటి లోక్‌సభలో డిప్యూటీ స్పీకరుగా తరువాత 1956లో స్పీకరుగా ఎన్నుకోబడ్డాడు. 1962లో బీహార్ గవర్నరుగా నియమితులై 1967 వరకు ఆ పదవిలో ఉన్నాడు.

దామెర్ల రామారావు



దామెర్ల రామారావు తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో 1897 మార్చి 8వ తేదీన జన్మించాడు. ఆయన ప్రముఖ చిత్రకారుడు. 1922లో కలకత్తా చిత్రకళా ప్రదర్శనలో ఆయన ప్రదర్శించిన 'ఋష్య శృంగ బంధనం' చిత్రానికి ప్రథమ బహుమతిగా 'వైస్రాయి ఆఫ్ ఇండియా' పతకం వచ్చింది. అంతేకాకుండా అప్పటి వైస్రాయి లార్డ్ రీడింగ్ రామారావును స్వయంగా పరిచయం చేసుకొని ఆయన వేసిన చిత్రాల్లో ఒకదాన్ని కొన్నాడు. రామారావు చిత్రించిన గొల్లపడుచు, గోదావరి లోయ, వుష్పాలంకారం, ద్రోణుడు, 'సిద్ధార్థుని రాగోదయం', 'బావి దగ్గర', భరతవంశవు రాకుమారులు, గొల్లపడుచులు, కార్తీక పౌర్ణమి వంటి రామారావు చిత్రాలు దేశ, విదేశాలలో ఎన్నో ప్రశంసలు పొందాయి. సీమంతం – 1923 వ సంవత్సరంలో దామెర్ల రామారావు చిత్రించిన అసాధారణ అత్యద్భుత చిత్రం వుష్పాలంకరణ.

నార్ల తాతారావు



నార్ల తాతారావు ప్రఖ్యాత భారత విద్యుత్తు రంగ నిపుణుడు, పూర్వవు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్తు బోర్డు మాజీ ఛైర్మన్. నార్ల తాతారావు కృష్ణా జిల్లా కౌతవరం గ్రామంలో 1917 మార్చి 8వ తేదీన జన్మించాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్తు సంస్థ (ఏపీఎస్ఈబీ) డివిజనల్ ఇంజినీరుగా ఉద్యోగ జీవితం మొదలు పెట్టాడు. ఆ తర్వాత మధ్యప్రదేశ్ విద్యుత్తు బోర్డులో పనిచేసిన కాలంలో దేశంలోనే ఆ సంస్థను అగ్రగామిగా నిలిపాడు. థర్మల్ విద్యుత్తు కేంద్రాల డిజైన్లను మార్చడంద్వారా ఈ రంగంలో పెద్ద విప్లవమే తీసుకొచ్చాడు. ఆ తర్వాత ఆ డిజైన్లు దేశానికంతటికీ ఆదర్శమయ్యాయి. 1974 నుంచి 1988 వరకూ 14 ఏళ్లపాటు ఏపీఎస్ఈబీ ఛైర్మన్‌గా పనిచేసాడు. విద్యుత్తు రంగానికి విశిష్ట సేవలందించినందుకుగాను 1983లో కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. నాగార్జున సాగర్, శ్రీశైలం, దిగువ సీలేరు లలో విద్యుత్ ఉత్పాదక సామర్ధ్యము పెంచడంలో ప్రముఖ పాత్ర వహించాడు. రైతులకు ఉచిత విద్యుత్తు ఇవ్వడాన్ని నార్ల తాతారావు గట్టిగా సమర్థించాడు. పేదలకు తక్కువ ధరకే విద్యుత్తు అందజేయాలనేది ఆయన లక్ష్యం. విద్యుత్తుతో వ్యాపారంచేయవద్దనేది ఆయన నినాదం.

కల్పవృక్షం అమ్మ

కని,పెంచిన అమ్మ
కలకాలం నీడనిచ్చే
కల్పవృక్షవు కొమ్మ.

తోడబుట్టిన సహోదరి ,
గాఢమైన మమతలతో నేసిన
పందిరి.

తోడుగా వచ్చిన శ్రీమతి,
బీడు బ్రతుకులో
నిరంతరమూ కురిసే శాంతి.

గారాలపట్టి కన్న కూతురు,
నీ కోసం దిగివచ్చిన
స్వర్గలోకవు వెలుతురు.

ఓ మనిషీ,
అమృతానికి అనేక రూపాలు
అయినా అన్నీ మహిళా మూర్తులే.
మహిలో దేవుని పాదముద్రలే.

–డా.డి.వి.జి.శంకరరావు,
మాజీ ఎంపీ, పార్వతీపురం.

మహిళలు

మమతల వెలుగు దివ్వెలు
భవితకు పాదులు వేసే
భవ్యమైన మాతృమూర్తులు ...
అవనిలో వెలసిన
అనుబంధాల రూపాలు ...
ప్రకృతి ప్రసాదించిన
జీవన వుష్పాలు ...
నవరస పోషణకు
నాందీవాచక భావాలు ..
ఓరిమి పేరిమికి
నామవాచక ప్రతిరూపాలు ..

వురుషాధిక్య ప్రపంచాన
నిలదొక్కుకుంటున్న కెరటాలు ..
సబలలుగా స్ఫూర్తినిచ్చు
బలీయమైన శక్తికేంద్రాలు ...
ఆగ్రహనిగ్రహాలను సంలీనపర్చే
సమర్థ సంధానకర్తలు ..
పంచభూతాలు పరమోన్నతంగా
మూర్తీభవించిన శక్తి స్వరూపాలు .
సామాజిక గృహాలను సంభాళించు
అద్భుతఅధినాయకురాళ్ళు ....
సృఎష్టి ఆవిర్భావ కార్యాచరణకు
క్షేత్రమైన పాత్రధారులు ...

శిశువుల్లో జ్ఞానప్రదీవ్తులను
వెలిగించే ఆదిగురువులు ...
కుటుంబ గౌరవప్రతిష్టలను
ఎల్లెడలా ఎగురవేసే
వైజయంతికలు ...
ప్రేమాభిమానాలను పంచే
ప్రేమమూర్తులు ..
ఆత్మీయ లతలతోఅనుబంధాలను
పెనవేసుకున్న అందాల సుమాలు

నివురుగప్పిన నిప్పు కణికలు
అవసరరీత్యా జ్వలనగతులు..
అంతట్లోనే సాంత్వన పరిచే
శాంతిపావురాలు ....
మహిళలు.
.జీవన ప్రగతి పథరథచక్రలు ..
మానవీయతను ప్రోదిపర్చుకున్న
మహోన్నత మానవతామూర్తులు.
మహిళామూర్తులూ. !
మీకు వేనవేల శనార్తులు ..
కలలోనైనా ఇలలోనైనా
అగ్రతాంబూలమందుకునే
అసలైన చరితార్థులు ...

–బాదేపల్లి వెంకటయ్యగౌడ్
9948508939 .

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా
Editor, Surya, Surya Soudha, Plot.No.185, MCH no. 258/1/185, Siddi vinayk nagar, Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i t

సాధికారికతతోనే మహిళల అభివృద్ధి

- అన్నింటా మహిళ ఆధారపడాలన్న ధోరణి మారాలి
- మహిళా బిల్లుపై నేటికీ ముందుకు సాగని కేంద్రం
- చట్టాలు చేసినా అమలు అంతంత మాత్రమే
- అందుకే మహిళలపై అడుగడుగునా వేధింపులు
- నేటికీ ఆచరణలోకి రాని చట్టాలు బోలెడు





పోతుల సునీత, శాసన మండలి సభ్యురాలు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

మన దేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా స్త్రీలు శారీరిక, మానసిక, లైంగిక, ఆర్థిక హింసలకు గురవుతున్నారు. మహిళలపై హింసకు సంబంధిం చి ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన నివేదికలో ఎన్నో దిగ్భ్రాంతికరమైన నిజాలున్నాయి. ఆదిమ సమాజంలో పురుషునితో సమానంగా స్త్రీ స్వేచ్ఛ అను భవించింది. అడవికి వెళ్ళా–పిట్టను కొట్టా– పొయ్యిలో పెట్టా అనేంత కాలం స్త్రీ స్వేచ్ఛకు ఆటంకం రాలేదు. సంతానోత్పత్తి కారణంగా స్త్రీ ఇంటికి పరిమితం అయి పురుషుడు బయటకు వెళ్లి సంపాదన ప్రారంభించటంతో విభజన మొద లైంది. అంతరాల దొంతర లాంటి సమాజంలో పురుష బానిసకు మరో బానిసగా స్త్రీ మారింది. పురుషస్వామ్య సమాజంలో నేటికీ తలకిందు భావనలే సవ్యమైనవిగా చెలామణీ కావటం విచిత్రం. మనిషి పుట్టుకకు, యవ్వనంలోనూ, వృద్ధాప్యంలోనూ.నిరంతరం స్త్రీపైనే ఆధార పడి వుంటాడు. కానీ స్త్రీ పరాధీన అనటం మనస్మృతిని అణువణువున జీర్ణించు కుని పోయిన పురుషులకుఅలవాటై పోయింది.స్త్రీ హక్కుల గురించి సాధికారత గురించి మాట్టాడగానే అది పురుషులకు వ్యతిరేకం కాదు. అంతర్జాతీయ ఆర్థిక వేదిక వెలువరించిన స్త్రీ పురుష సమానత నివేదిక–2017లో 144 దేశాల జాబితాలో భారత్ 108వ స్థానంలో వుండటం చాలా విషాదం. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఝాన్సీలక్ష్మీభాయి నుంచి కెప్టెన్ లక్ష్మీసెహగల్, అరుణా అసఫలీ, కల్పనాదత్ వరకు ఎందరో మహిళలు అసాధారణ ప్రతిభ కనబరిచారు. కానీ క్రమంగా రాజకీయాల్లో మహిళా సాధికారత ప్రాధాన్యం తగ్గుతోంది. 1993 నాటికి 73–74 రాజ్యాంగ వరణల ద్వారా పంచాయితీరాజ్ వ్యవస్థలో మహిళలకు మూడోవంతు రిజర్వేషన్లు కల్పించారు. దీనివలన స్థానిక సంస్థల్లో దేశవ్యాప్తంగా 32 లక్షల మంది ఎన్నికైన ప్రపతినిధుల్లో 14 మంది మహిళలు వున్నారు. పార్లమెంట్‌లోనూ రాష్ట్రాల శాసనసభల్లోనూ మహిళలకు మూడోవంతు ప్రాతినిధ్యం కల్పించాలన్న బిల్లు నేటికి 22 ఏళ్లు గడిచినా పారమెంట్ ఆమోదం పొందలేదు. పార్లమెంట్‌లో మహిళల ప్రాధాన్యాం మన దేశంలో 12 శాతం, బంగ్లాదేశ్‌లో 20 శాతం, పాకిస్తాన్‌లో 17.5 శాతం వుంది. స్కాండినేవియన్ దేశాలైన డెన్మార్క్, నార్వే, స్వీడన్‌లో మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ ఎప్పటినుంచో వుంది. 2011లో భారత రాష్ట్రపతి, లోక్‌సభ స్పీకర్, ప్రతిపక్ష నాయకులులాంటి అత్యున్నత పదవులను మహిళలు చేపట్టినా మహిళా రిజర్వేషన్ బిల్లులో కదలిక రాలేదు. మార్చి 9, 2016న మహిళా రిజర్వేషన్ బిల్లు వెంటనే ఆమోదించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రపపంచంలోనే మొదటిసారిగా జాతీయ మహిళా పార్లమెంట్‌ను 2017, ఫిబ్రవరిలో విజయవాడలో జరిపి అమరావతి డిక్లరేషన్‌ను 2017, నవంబర్ 17న ప్రపకటించారు. విద్య, చట్టపరమైన హక్కులు, ఆరోగ్యం–పోషకాహారం, ఎంటర్‌ప్రెనర్‌షిప్, రీసెర్చ్ మరియు ఇన్నోవేషన్, రాజకీయాలు, సామాజిక భద్రత, సమతుల్య అభివృద్ధి లక్ష్యాలు, సామాజిక అభివృద్ధి–డిజిట్–అక్షరాస్యత లాంటి పది అంశాలపై దబుష్టిసారించి మహిళల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అమరావతి డిక్లరేషన్ కార్యాచరణ ప్రణాళిక సూచించింది. జాతీయ ఉమెన్ పార్లమెంట్ విజయవంతంగా నిర్వహించిన ఆంధ్రప్రపదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, స్పీకర్ కోడెల శివప్రసాద్ అభినందనీయులు. బాల్య వివాహాలు. సతీసహగమనం, వితంతు వివాహాలులాంటి సాంఘిక దురాచారాలు రూపుమాపేందుకు కందుకూరి వీరేశలింగం చేసిన కార్యాచరణ మనకు ఆదర్శం కావాలి. ఆడపిల్లలకు వేధింపులు, వరకట్న సమస్య, గృహహింస పెరిగిపోతున్నాయి. గృహ హింస చట్టం కూడా పురుషస్వామ్య భావజాలానికి అడ్డం వేయలేకపోతోంది. కేంద్ర హోంశాఖ నివేదిక ప్రకారం ప్రతి 44 నిముషాలకు ఒక కిడ్నాప్, 47 నిముషాలకు ఒక రేప్, 17 నిముషాలకు ఒక వరకట్న హత్య జరుగుతున్నాయి. స్త్రీల పట్ల ఘోరమైన నేరాలు జరుగుతుంటే సమాజం చూపిస్తున్న నిర్లిప్తత ఆందోళన కలిగిస్తోంది. మనకు రాజ్యాంగం ప్రకారం అన్ని హక్కులు వున్నాయి. కానీ ఆచరణలో మాత్రం వెనుకబడి వున్నాం. రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ అన్నట్లు ఆచరణలోకి రాని చట్టాలు ఎన్ని మాత్రం వుంటే ఏం? అనేది ఎంతో నిజం. అప్పుడూ, ఇప్పుడూ స్త్రీ జీవించే హక్కు కోసం, స్వేచ్ఛ, భద్రతల కోసం, ప్రైవసీ కోసం, రాజ్యాంగబద్ధ హక్కుల కోసం పోరాడుతూనే వుంది. చట్టం తన పని తాను చేయకపోవడం వల్ల పోలీసులు శాంతి భద్రతలను మాత్రమే తమ బాధ్యతగా భావించడం మహిళల దుస్థితికి మరో కారణం జనాభాలో సగభాగం వున్న మహిళల మీద జరుగున్న హింసని నివారించాల్సిన, అడ్డుకట్ట వేయాల్సిన అంశంగా పోలీసులు భావించడం వల్ల ప్రభుత్వాలు చేసిన సర్వ చట్టాలు బూడిదలో పోసిన పన్నీరుగా సనికి రాకుండా పోతున్నాయి.సతీసహగమనం దురాచారాన్ని వ్యతిరేకిస్తున్న నాటి బ్రిటిష్ పాలకులు చట్టం చేశారు. సతీసహగమనం వద్దని ఈరోజు ఎవరికీ చెప్పాల్సిన పనిలేదు. సంఘ సంస్కార స్థాయి ఆ మేరకు పెరిగింది. వరకట్న నిషేధ చట్టం వున్నప్పటికీ కట్నం సమస్య అలానే వుంది. స్త్రీ సంక్షేమ చట్టాలు చేయటంలో పాటు, అమలు కోసం గట్టిల చర్యలు, ప్రణాళిక అవసరం. మహిళ పురుషుడితో సమానమని, ఎందులోనూ తక్కువ కాదని చిన్నతనం నుంచే ప్రతి మగవాడికి తలిదండ్రులు చెబుతూ ఉత్తమ సంస్కారాన్ని అందించటం అవసరం. ఆడపిల్లగా పుట్టినందుకే నాకు ఇన్ని కష్టాలు అని ఏ ఆడపిల్ల అనుకోకుండా సమాజంలోని సంస్కార స్థాయి పెరిగేందుకు, పితృస్వామ్య భావితరాన్ని వ్యతిరేకించేందుకు అందరమూ కృషి చేయాలి. మహిళా సాధికారతతోనే సమాజ పురోగతి సాధ్యం అని గుర్తించాలి. అప్పుడే మహాకవి గురజాడ చెప్పినట్లు ఆధునిక మహిళ చరిత్రను తిరగ రాయగలరు.



భారత యువ కుబేరుడిగా విజయ్ శేఖర్

న్యూఢిల్లీ: పేటీఎం వ్యవస్థాపకుడు విజయ్ శేఖర్ శర్మ భారత యువ కుబేరుడిగా అవతరించారు. ఇక భారత్‌లో అత్యంత వృద్ధ కుబేరుడిగా ఎమెరిటస్ అల్కేమ్ లాబొరేటరీస్ ఛైర్మన్ అయిన 92 ఏళ్ల సంప్రదాసింగ్ ఉన్నారు. ఈ వివరాలను ఫోర్బ్స్ వెల్లడించింది. 1.7 బిలియన్ డాలర్లతో పేటీఎం అధినేత 1,394వ ర్యాంక్‌లో నిలిచారు. ఇక భారత్ నుంచి 40 ఏళ్లలోపు వయసున్న బిలియనీర్ ఆయన ఒక్కరే కావడం విశేషం. 2011లో పేటీఎంను శర్మ స్థాపించారు. అనంతరం వ్యాపారాన్ని విస్తరించి, పేటీఎం మాల్, ఈకామర్స్ బిజినెస్, పేటీఎం పేమెంట్స్ బ్యాంకులను స్థాపించారు. భారత్‌లో పెద్దనోట్ల రద్దు అనంతరం పేటీఎం ఎక్కువగా లాభపడింది. ఆ సమయంలో 250 మిలియన్ రిజిస్టర్ యూజర్లతో రోజుకు 7 మిలియన్ల లావాదేవీలు జరిగాయి. శర్మకు పేటీఎంలో 16 శాతం వాటా ఉంది. ఇప్పుడు పేటీఎం విలువ 9.4 బిలియన్ డాలర్లకు చేరింది అని ఫోర్బ్స్ వెల్లడించింది. ఫోర్బ్స్ జాబితాలోని మొత్తం 2,208 బిలియనీర్లలో 40 ఏళ్లలోపువారు కేవలం 63 మంది ఉన్నారు. వీరి మొత్తం సంపద 265 బిలియన్ డాలర్లు. గత ఏడాది (208 బిలియన్ డాలర్లు)తో పోల్చుకుంటే ఇది ఎక్కువ. ఇక ఎమెరిటస్ అల్కేమ్ లాబొరేటరీస్ ఛైర్మన్ అయిన 92 ఏళ్ల సంప్రదాసింగ్ భారత్‌లో వృద్ధ బిలియనీర్‌గా నిలిచారు. 1.2 బిలియన్ డాలర్ల సంపదతో 1,867వ స్థానంలో ఆయన ఉన్నారు.

బిజినెస్

వాణిజ్య యుద్ధానికి తెరలేపిన ట్రంప్

- ఇతర దేశాలతో వాణిజ్య పరంగా 800 బిలియన్ డాలర్ల లోటు
- స్టీల్, అల్యూమినియంపై సుంకాల విధింపును ప్రతిఘటిస్తే యుద్ధానికి సిద్ధమే
- వాణిజ్య పరంగానే కాదు, సైనిక పరంగానూ నష్టపోతున్నాం
- అగ్రరాజ్యాధిపతి నిస్పృహ వ్యాఖ్యలు
- మార్కెట్లపై ట్రంప్ ప్రభావం
- వరుసగా ఆరో రోజూ నష్టాలే
- 284 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 95 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ



వాషింగ్టన్/ముంబై: మిత్ర దేశాలతో వాణిజ్య యుద్ధానికి సిద్ధంగానే ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇతర దేశాలతో అమెరికాకు 800 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు ఉందని, తమ దేశంలోకి దిగుమతి అయ్యే స్టీల్ పై 25 శాతం, అల్యూమినియంపై 10 శాతం సుంకాల విధింపును ప్రతిఘటిస్తే వారితో వాణిజ్య యుద్ధానికి సిద్ధమేనన్నారు. మీకు తెలుసు, కొన్ని సందర్భాల్లో మేము వాణిజ్యాన్ని కోల్పోతున్నాం. దీనికి అదనంగా వారికి సైనిక సాయం అందిస్తున్నాం. వారికి గణనీయంగా సబ్సిడీలు అందిస్తున్నాం. అంటే వాణిజ్యం మాత్రమే కోల్పోవడం లేదు, సైనిక పరంగానూ నష్టపోతున్నాం. మా దేశంలో ఈ విధమైన తీవ్ర లోటు ఉంది. కనుక దీన్ని ప్రేమ పూర్వక విధానంలో తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం అని ట్రంప్ వైట్ హౌస్ వద్ద మీడియాతో చెప్పారు. స్టీల్, అల్యూమినియం టారిఫ్ లపై ఒక్కో దేశం వారీగా విధానాన్ని అనుసరించకపోవడాన్ని ట్రంప్ సమర్థించుకున్నారు. కాగా, ట్రేడ్ వార్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధమవుతున్నారనే వార్తలతో అంతర్జాతీయంగా మార్కెట్లు కుదేలయ్యాయి. వీటి ప్రభావం భారత మార్కెట్లపై కూడా పడింది. ఫలితంగా వరుసగా ఆరో రోజు కూడా మన మార్కెట్లు నష్టాలను చవిచూశాయి. బ్యాంకింగ్, మెటల్, ఎనర్జీ స్టాకులు నష్టాలను ముందుండి నడిపించాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి... సెన్సెక్స్ 284 పాయింట్లు నష్టపోయి 33,033కు పడిపోయింది. నిఫ్టీ 95 పాయింట్లు కోల్పోయి 10,154కు జారిపోయింది.

బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్‌గా వక్రాంగీ (4.39%), సెంట్రల్ బ్యాంక్ (3.93%), ఐపీసీఏ లేబొరేటరీస్ (2.65%), హెక్సావేర్ టెక్నాలజీస్ (2.49%), నెట్ వర్క్ 18 (2.29%) తదితర కంపెనీలు ఉండగా, ఫోర్టిస్ హెల్త్ కేర్ (-8.56%), జైప్రకాశ్ అసోసియేట్స్ (-8.36%), కర్ణాటక బ్యాంక్ (-8.17%), ఆంధ్రా బ్యాంక్ (-7.74%), అదానీ ట్రాన్స్ మిషన్ లిమిటెడ్ (-7.67%) తదితర కంపెనీలు నష్టపోయాయి.

7-3-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		& నిఫ్టీ	
ఆరంభం	34,258.74	ఆరంభం	10,420.50
గరిష్ఠం	34,265.22	గరిష్ఠం	10,438.85
కనిష్ఠం	33,032.46	కనిష్ఠం	10,249.85
ముగింపు	**33,033.09**	ముగింపు	**10,154.20**
మార్పు (పా)	-284.11	మార్పు (పా)	-95.05
మార్పు (శా)	-0.85	మార్పు (శా)	-0.93

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,613.10	-87.16	-0.81
S&P BSE SENSEX Next 50	32,568.24	-417.00	-1.26
S&P BSE 100	10,508.94	-93.78	-0.88
S&P BSE Bharat 22 Index	3,475.16	-31.75	-0.91

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
VAKRANGEE	178.15	+7.50	+4.39
CENTRALBK	66.15	+2.50	+3.93
HEXAWARE	354.35	+8.60	+2.49
IPCALAB	673.25	+15.70	+2.39
NETWORK18	49.05	+1.10	+2.29

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
FORTIS	147.40	-13.80	-8.56
WABAG	477.60	-44.00	-8.44
JPASSOCIAT	14.80	-1.35	-8.36
KTKBANK	117.50	-10.45	-8.17
ANDHRABANK	39.35	-3.30	-7.74

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
HINDALCO	224.20	97.77	4407533
FORTIS	147.40	61.87	4054600
SBIN	246.65	58.96	2370683
IDBI	79.25	54.94	6770532
VISHAL	666.90	51.05	763917

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.9222	యూరో	79.6790
యెన్	60.0500	పౌండ్	89.5486

కార్తీ చిదంబరం సీబీఐ కస్టడీని పొడిగించిన స్పెషల్ కోర్టు

మధ్యంతర ఉత్తర్వులకు సుప్రీం నిరాకరణ

- సీబీఐ కస్టడీని శుక్రవారం వరకు పొడిగించిన ప్రత్యేక కోర్టు
- అరెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్న ఈడీ
- ఐదు రోజుల కస్టడీలో కేవలం 25 నిమిషాలు మాత్రమే విచారించిన సీబీఐ



న్యూఢిల్లీ: కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం కుమారుడు కార్తీకి మంగళవారం రెండు ఎదురుదెబ్బలు తగిలాయి. సీబీఐ కస్టడీని శుక్రవారం వరకు పొడిగిస్తూ ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేయగా, మరోవైపు మనీ లాండరింగ్ కేసులో కార్తీని అరెస్ట్ చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సిద్ధమవుతోంది. ఐదు రోజుల కస్టడీ ముగియడంతో మంగళవారం కార్తీని కోర్టులో ప్రవేశపెట్టిన సీబీఐ కస్టడీ పొడిగించాలని కోరింది. సీబీఐ తరపు న్యాయవాది, అదనపు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ కార్తీని ప్రశ్నించేందుకు మరింత సమయం కావాలని కోరారు. లేకుంటే అతడు సాక్షులను ప్రభావితం చేయడంతోపాటు సాక్ష్యాలను నాశనం చేసే అవకాశం ఉందని కోర్టుకు తెలిపారు. సీబీఐ వాదనను కార్తీ తరపు లాయర్ అభిషేక్ మను సింఘ్వీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఐదు రోజుల కస్టడీలో కార్తీని కేవలం 25 నిమిషాలు మాత్రమే ప్రశ్నించారని, అటువంటప్పుడు మరిన్ని రోజుల కస్టడీ ఎందుకని ప్రశ్నించారు. ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు కార్తీ కస్టడీని మరో మూడు రోజుల పాటు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ఈడీ జారీ చేసిన సమన్ల నుంచి తనకు రక్షణ కల్పించాల్సిందిగా సుప్రీంకోర్టులో కార్తీ చేసుకున్న అభ్యర్థనను కోర్టు కొట్టివేసింది. ఈడీ అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసేందుకు కోర్టు నిరాకరించింది.


ఆగ్రా కోసం యూపీ, శ్రీ ఇన్‌ఫ్రా ఒప్పందం

హైదరాబాద్: శ్రీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ లిమిటెడ్ అనుబంధ శ్రీ అడ్వయిజరీ సంస్థ, యూపీ ప్రభుత్వం మధ్య ఓ ఒప్పందం కుదిరింది. ఈ అవగాహనా ఒప్పందంలో భాగంగా, ఆగ్రను టూరిస్ట్ కమ్ హాలిడే డెస్టినేషన్‌గా మార్చేందుకు కృషి చేయనున్నామని, తాజ్ మహల్‌తో పాటు ఆగ్రా నగరం మొత్తాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని, భవిష్యత్తులో ఇందుకోసం 25 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నామని శ్రీ అడ్వయిజరీ సీనియర్ సలహాదారు డాక్టర్ రతిరంజన్ మండల్ వెల్లడించారు. ప్రతి సంవత్సరం తాజ్‌ను సందర్శించేందుకు లక్షలాది మంది వస్తుంటారని, వారికి మరింత ఉత్సాహం, ఆనందం కలిగించడమే తమ లక్ష్యమని తెలిపారు.

వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు గ్రేట్ లెర్నింగ్ శిక్షణ

వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు డేటా అండ్ అనలిటిక్స్ విభాగంలో నిష్ణాతులైనవారితో శిక్షణ ఇప్పించనున్నట్లు గ్రేట్ లెర్నింగ్ వెల్లడించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ విభాగాల్లో ఈ శిక్షణ ఉంటుందని, హైదరాబాద్‌లోని మాదాపూర్ లో ఉన్న గ్రేట్ లెర్నింగ్ కార్యాలయంలో ఈ నెల 10 నుంచి రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం ఉంటుందని సంస్థ సహవ్యవస్థాపకుడు హరి క్రిష్ణన్ నాయర్ వెల్లడించారు. భవిష్యత్తులో ఉద్యోగాలకు అర్హత సాధించాలంటే కావాల్సిన అనుభవాన్ని, నైపుణ్యాన్ని ఇక్కడ నేర్చుకోవచ్చని ఆయన తెలిపారు.

ఫెర్న్స్ అండ్ పెటల్స్ ఆరో ఔట్‌లెట్



హైదరాబాద్: పూల బొకేలను ప్రపంచవ్యాప్తంగా మార్కెటింగ్ చేస్తున్న ఫెర్న్స్ అండ్ పెటల్స్ హైదరాబాద్‌లో తన ఆరో ఔట్‌లెట్‌ను అత్తాపూర్‌లో ప్రారంభించింది. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ రిటైల్ అండ్ ఫ్రాంఛైజ్ విభాగం వైస్ ప్రెసిడెంట్ అనిల్ శర్మ మాట్లాడుతూ, 300 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో ప్రపంచవ్యాప్తంగా లభించే అన్ని రకాల పూలు లభ్యమవుతాయని, మరింత వేగవంతమైన డెలివరీ తమ లక్ష్యమని ఆయన తెలిపారు.

గుంటూరులో అగర్వాల్స్ తొలి గ్లూడ్ శస్త్రచికిత్స



గుంటూరు: కంటి సమస్యలకు సేవలందిస్తున్న డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్స్, గుంటూరులో తొలిసారిగా గ్లూడ్ ఐఓఎల్ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. కంటి లోపల కటకాలను అమర్చేందుకు వినియోగించే ఈ వినూత్న చికిత్సా విధానాన్ని డాక్టర్ అమర్ అగర్వాల్ కనుగొనగా, గుంటూరులో తొలి చికిత్సను డాక్టర్ మేఘన చేశారు. 74 సంవత్సరాల వయసున్న వ్యక్తికి ఈ ఆపరేషన్ చేశామని, కేవలం కుడికంటిద్వారా ఒక మీటరు దూరంలోని వాటిని మాత్రమే చూడగలుగుతున్న ఆయనకు చక్కటి చూపును అందించామని వైద్యులు ప్రకటించారు.

మార్కెట్లో హిమాలయా కొత్త ఉత్పత్తులు



హైదరాబాద్: రెగ్యులర్ సైజుకు రెట్టింపుగా ఉండే ఎక్స్‌ట్రా లార్జ్ బేబీ వైప్‌లను ఇండియాలో తొలిసారిగా ప్రవేశపెట్టినట్లు హిమాలయ ప్రకటించింది. చర్మాన్ని మరింత మృదువుగా ఉంచేందుకు ఇవి సాయపడతాయని, ఈ వైప్‌లలో ఆల్కహాల్, సిలికాన్, లనోలిన్ తదితరాలు ఉండవని సంస్థ తెలిపింది. బిడ్డకు అనారోగ్యంగా ఉన్న వేళ వేగంగా శుభ్ర, చేసేందుకు, భోజనం తరువాత శుభ్రం చేసేందుకు, ప్రయాణాల్లో ఉపయోగించేందుకు వీటిని వాడవచ్చని, 12, 24 వైప్‌ల ప్యాక్‌లను అందుబాటులో ఉంచామని ప్రకటించింది.

ధరలు తగ్గించిన ఇండియన్ మోటార్ సైకిల్



న్యూఢిల్లీ: లగ్జరీ బైకులను మార్కెట్ చేస్తున్న ఇండియన్ మోటార్ సైకిల్ తాము విక్రయిస్తున్న బైకుల ధరలను రూ. 3 లక్షల వరకూ తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. ఈ విషయాన్ని సంస్థ ఎండీ పంకజ్ దూబే ఓ ప్రకటనలో వెల్లడించారు. కస్టమ్స్ సుంకాలను కేంద్రం తగ్గించిన మీదట, ఆ ప్రయోజనాలను తాము కస్టమర్లకు అందించాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. ఇటీవలి కాలంలో లగ్జరీ బైకులపై కస్టమర్ల ఆసక్తి పెరిగిందని, ఈ నిర్ణయంతో మరిన్ని యూనిట్లను తాము విక్రయిస్తామన్న నమ్మకం ఉందని ఆయన అన్నారు.

హీరో నుంచి కొత్త సూపర్ స్ప్లెండర్



హైదరాబాద్: ఒకప్పుడు అత్యధిక విక్రయాలను నమోదు చేసిన స్ప్లెండర్ మోడల్‌ను మరింత వినూత్నంగా తీర్చిదిద్ది ఆకర్షణీయమైన రూ. 57,539 ధరలో తిరిగి విడుదల చేసినట్టు హీరో మోటార్స్ వెల్లడించింది. ఇప్పటికే 125 సీసీ సెగ్మెంట్‌లో 55 శాతం మార్కెట్ వాటాను కలిగివున్న హీరో, కొత్త స్ప్లెండర్‌తో మరింత వాటాను పెంచుకుంటుందని భావిస్తున్నామని సంస్థ సేల్స్ విభాగం హెడ్ అశోక్ భాసిన్ వెల్లడించారు.

స్మార్ట్‌ఫోన్లపై రూ. 2000 క్యాష్‌బ్యాక్: ఐడియా

ముంబై: ప్రముఖ సెల్యులార్ సంస్థ ఐడియా 4జీ స్మార్ట్‌ఫోన్ల కోసం కొత్త క్యాష్ బ్యాక్ ఆఫర్‌ను ప్రకటించింది. కొత్తగా ఫోన్లు కొనుగోలు చేసేవారికి ఐడియా సిమ్ వాడుకుంటే రూ. 2 వేల విలువైన ఆఫర్లు లభిస్తాయని సంస్థ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శశిశంకర్ వెల్లడించారు. ఈనెల 23 నుంచి కొనుగోలు చేసిన ఫోన్లకు మాత్రమే ఈ ఆఫర్ వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఈ ఆఫర్ పొందాలంటే ప్రీపెయిడ్ వినియోగదారులు నెలకు రూ. 199, అంతకన్నా మించిన మొత్తంతో రీచార్జ్ చేయించుకోవాలని, వీరికి రోజుకు 1.4 జీబీ డేటా, 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు 28 రోజుల పాటు లభిస్తాయని, వీరు వరుసగా 18 నెలల పాటు రీచార్జ్ చేసుకుంటే రూ. 750, ఆపై 18 నెలలు కొనసాగిస్తే రూ. 1,250 క్యాష్‌బ్యాక్ ఇస్తామని అన్నారు.

టెక్కీల వినూత్న యాప్



హైదరాబాద్: మహిళలకు భద్రత, కాంటాక్ట్ డేటాకు భరోసాను ఇస్తూ, ఏ మొబైల్స్‌లో అయినా పాత కాంటాక్టులను తిరిగి పొందడంతో పాటు, గుర్తు తెలియని కాల్స్‌ను విడిపోత పట్టేలా హైదరాబాద్ టెక్కీలు ఓ వినూత్న యాప్‌ను తయారు చేశారు. ఈ యాప్‌ను వాడటం ద్వారా కాలర్, రిసీవర్ ఫోన్ల రెండింటిలో ఉన్న ఉమ్మడి కాంటాక్టులను తెరపై చూపుతుందని దీని ద్వారా అపరిచితుల వివరాలు తెలుస్తాయని యాప్‌ను తయారుచేసిన ఎంటైర్ యాప్ వ్యవస్థాపకుడు మునిపల్లె సాంబశివరావు వెల్లడించారు. ఈ సౌలభ్యం మహిళలకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు.


విచారణకు హాజరైన సునీల్ మెహతా



ముంబై: నీరవ్ మోదీ మోసం కేసులో నేడు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎండీ సునీల్ మెహతా సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ ఎదుట హాజరయ్యారు. రూ.12,636 కోట్ల పీఎన్‌బీ మోసం కేసులో మెహతాకు ఎస్ఎఫ్ఐఓ సమన్లు జారీ చేసింది. ఆయనతో ఇప్పటికే యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ సీఈవోలు కూడా ఎస్ఎఫ్ఐఓ ఎదుట హాజరయ్యారు. మార్చి 31 నుంచి బ్యాంకు అధికారులకు నోటీసులు జారీ చేసేందుకు రంగం సిద్ధమైంది. ఈ బ్యాంకులు కూడా నీరవ్‌మోదీ, మెహుల్ చోక్సీలకు భారీగా ఎక్స్‌పోజర్‌ను ఇచ్చినట్లు ఎస్ఎఫ్ఐఓ భావిస్తోంది. ఇప్పటికే ఈ కేసులకు సంబంధించి 12మందిని సీబీఐ అరెస్ట్ చేసింది. వీరిలో పీఎన్‌బీ మాజీ అధికారులు, నీరవ్, మెహుల్ సంస్థలకు చెందిన సిబ్బంది కూడా ఉన్నారు.

పట్టణ వాసులపై ఫ్లిప్‌కార్ట్ ఫోకస్

- పోగొట్టుకున్న చోటే వెతుక్కునే కార్యక్రమం
- దేశంలో నంబర్ 1 అయినా పట్టణాల్లో మాత్రం వెనుకంజ
- వేగవంతమైన డెలివరీతో దూసుకుపోతున్న అమేజాన్
- ఇకపై తాను ఇదే విధంగా నడవాలని ఫ్లిప్ కార్ట్ నిర్ణయం



న్యూఢిల్లీ: దేశంలో అతిపెద్ద ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్ కార్ట్ పట్టణ వాసులకు మరింత దగ్గరయ్యే ప్రయత్నాలు మొదలు పెట్టింది. సాధారణంగా నగరాలు, పట్టణాల్లోని వారు ఎక్కువగా ఖర్చు పెడుతుంటారు. ఆన్ లైన్ షాపింగ్ లో వీరిదే గణనీయమైన వాటా. అమేజాన్ అదే రోజు డెలివరీ, మరుసటి రోజు డెలివరీ వంటి చర్యలు, ఆఫర్లతో పట్టణ వాసులకు దగ్గరైంది. కానీ, ఈ విషయంలో ఫ్లిప్ కార్ట్ ఇన్నాళ్లూ వెనుకబడింది. నగర, పట్టణ వాసులు అమేజాన్ ప్లాట్ ఫామ్ పై ఎక్కువగా షాపింగ్ చేస్తున్నారు. దీంతో ఫ్లిప్ కార్ట్ దిద్దుబాటు చర్యలు మొదలు పెట్టింది. కోల్పోయిన చోటే తిరిగి కస్టమర్లను వెతుక్కునే ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇందుకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయనుంది. అవసరమైతే కస్టమర్లకు రాయితీల రూపంలో ఖర్చు చేసేందుకు సైతం సిద్ధమైంది. దీనికి కావాల్సిన నిధులను పెట్టుబడిదారుల నుంచి సమీకరించింది. ఆ నిధులతో అమేజాన్‌కు గట్టి పోటీనిచ్చే ప్రణాళికతో ఉంది. మెట్రోల్లో గడిచిన ఏడెనిమిది నెలల్లో 30-40 పాయింట్ల వృద్ధిని సాధించామని, అక్కడ తాము బలంగా లేమని ఫ్లిప్ కార్ట్ సీఈవో కల్యాణ్ కృష్ణమూర్తి తెలిపారు. ఫ్లిప్ కార్ట్ గతేడాది సుమారు 4 బిలియన్ డాలర్లు (రూ.25,000 కోట్లకుపైగా) నిధులను జపాన్ సాఫ్ట్ బ్యాంకు, చైనా టెన్సెంట్

ఒక్క ట్వీట్ చేస్తే రూ. 8 లక్షలు

- ప్రియా ప్రకాశ్‌కి భారీ మొత్తంలో కంపెనీల ఆఫర్లు
- ప్రియా క్రేజ్‌ను ఉపయోగించుకునేందుకు కంపెనీల క్యూ
- ఉత్పత్తుల ప్రచారానికి ఒక్కో పోస్టుకు 8 లక్షలిస్తామంటూ ఆఫర్లు
- 5.8 మిలియన్లను దాటిన ముద్దుగుమ్మ ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్య



తిరువనంతపురం: 'ఒరు అదార్ లవ్' చిత్రంలోని కనుగీటు సీన్‌తో ఓవర్‌నైట్‌లో క్రేజ్ సంపాదించుకున్న మలయాళ నటి ప్రియా ప్రకాష్ వారియర్‌కి బాలీవుడ్ నుంచే కాక దక్షిణాది సినీ రంగాల నుంచి కూడా ఆఫర్లు వస్తున్నట్లు ఈ మధ్య వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. తాజాగా ఆమెకు సోషల్ మీడియాలో ఉన్న క్రేజ్‌ను ఉపయోగించుకునేందుకు కొన్ని కంపెనీలు సైతం క్యూ గడుతున్నట్లు సమాచారం. తమ ఉత్పత్తులకు ప్రచారం చేసిపెట్టాలని, ఇందుకు భారీగానే రెమ్యూనరేషన్ ముట్టజెప్పుతామని ఆమెకు ఆఫర్ ఇస్తున్నాయట. ప్రియా తన ఇన్‌స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా ఖాతాల్లో తమ ఉత్పత్తి గురించి ఒక పోస్టు పెడితే రూ.8 లక్షల వరకు ఇస్తామంటూ ఆమెకు పలు కంపెనీలు ఆఫర్ల మీద ఆఫర్లు ఇస్తున్నట్లుగా తెలిసింది. కాగా, ప్రియా ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్య అతి తక్కువ సమయంలోనే 5.8 మిలియన్లను దాటేసింది.


వరుసగా ఆరో రోజూ పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు



న్యూఢిల్లీ: అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతుండటం, డిమాండ్ కూడా పెరుగుతుండటంతో... మన దేశంలో పెట్రో ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా ఆరో రోజు కూడా పెరిగాయి. మెట్రో సిటీలలో లీటర్ పెట్రోల్ రూ. 80కి చేరువవుతోంది. డీజిల్ ధరలు సైతం రూ. 67కు చేరుకున్నాయి. జనవరి 24న పెట్రోల్ ధరలు మూడేళ్ల గరిష్ట స్థాయిని తాకాయి. అప్పటి నుంచి ఈ పెరుగుదల కొనసాగుతూనే ఉంది. ముడి చమురు ఉత్పత్తి దేశాలు (ఒపెక్) చమురు ఉత్పత్తులను నియంత్రణలో ఉంచడంతో... ఇంధన ధరలకు రెక్కలొచ్చాయి. డాలర్ తో పోలిస్తే రూపాయి మారకం విలువ, పెట్రో ఉత్పత్తులపై సుంకాలతో పెట్రో ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయి. మరోవైపు, పెట్రో ఉత్పత్తులపై పన్ను భారాన్ని తగ్గించాలని కేంద్రాన్ని రాష్ట్రాలు కోరుతున్నాయి. ఇదే సమయంలో, పెట్రోల్ పై వ్యాట్, ఇతర పన్నులను తగ్గించాలని రాష్ట్రాలను కేంద్రం కోరుతోంది.

ఆధార్ గడువు పొడిగించే ఛాన్స్

- ఆధార్ కేసు తేలనందున మళ్లీ గడువు పొడిగించే ఛాన్స్
- అటార్నీ జనరల్ వాదనతో ఏకీభవించిన సుప్రీం బెంచ్
- ఇప్పటివరకు లింకు చేయని వారికి మళ్లీ అవకాశం



న్యూఢిల్లీ: పలు సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందడానికి ఉద్దేశించిన ఆధార్ అనుసంధానం తుది గడువును ప్రభుత్వం మళ్లీ పొడిగించే అవకాశముంది. ఇప్పటివరకు ఈ గడువు ఈ నెలాఖరు వరకే ఉన్న సంగతి తెలిసిందే. దీనిని ప్రభుత్వం మరోసారి పెంచే అవకాశమున్నదని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. ఆధార్ కేసు విషయంలో తుది తీర్పు రావడానికి మరింత సమయం పట్టే అవకాశమున్నందు వల్ల ఆధార్ లింకుకు తుది గడువును మార్చి 31 నుంచి మరికొంత కాలం పొడిగిస్తామని తెలిపింది. ఈ దిశగా అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ చేసిన వాదనతో ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా, న్యాయమూర్తులు ఏకే సిక్రి, ఏఎం ఖాన్‌విల్కర్, డీవై చంద్రచూడ్, అశోక్ భూషణ్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. గతంలో ఆధార్ అనుసంధానం తుది గడువును మేము పొడిగించాం. దీనిని మళ్లీ పొడిగిస్తాం. కానీ, ఆధార్ కేసులో పిటిషనర్ల వాదోపవాదాలు ముగిసిన తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకుంటామని అటార్నీ జనరల్ కోర్టుకు తెలిపారు. అటార్నీ జనరల్ తాజా ప్రకటనతో ఇప్పటివరకు ఆధార్‌ను లింకు చేయని వారికి మళ్లీ అవకాశం లభించినట్లయింది. కాగా, గతేడాది డిసెంబరు 15న ఆధార్ తుది గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించిన సంగతి విదితమే.

బాబు సర్కారు ఇంతవరకు లెక్కలు చెప్పలేదు : ఏపీ బీజేపీ నేత కన్నా లక్ష్మీనారాయణ



గుంటూరు,సూర్యబ్యూరో: వ్యక్తిగత విమర్శలు చేయించడం అందరూ తిట్టిన తర్వాత బీజేపీ నేతలపై విమర్శలు చేయవద్దని చెప్పడం సరికాదని సీఎం చంద్రబాబును ఉద్దేశించి ఏపీ బీజేపీ నేత కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రం ఏపీకి రూ. 12,500 కోట్లు ఇస్తే ఇంత వరకు లెక్కలు చెప్పలేదని విమర్శించారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులు దేని కోసం ఖర్చు చేసింది. దానికి సంబంధించిన నివేదిక కేంద్రానికి ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని, తాము అండగా ఉంటామని చెబుతున్నామని ఆయన అన్నారు. మిత్ర ధర్మాన్ని పాటించి పెట్టుబడుల కోసం చంద్రబాబు ఏ దేశానికి వెళతానన్న కేంద్రం అనుమతి ఇచ్చిందని కన్నా అన్నారు. హోదా కంటే ప్రత్యేక ప్యాకేజీ ద్వారా రాష్ట్రానికి నిధులు ఇచ్చే సదుపాయం కేంద్రం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వస్తున్నాయని ముఖ్యమంత్రి, ఆయన తనయుడు లోకేష్ చెప్పారని, ఈ ఏడాది రూ.2 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టుకోగలికే రాష్ట్రం పేద పలుకులు పలికి, ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రధాని మోదీ కట్టుబడి ఉన్నారని, ఏపీలో రైతు, డ్వాక్రా రుణమాఫీ, నిరుద్యోగ భృతి, అన్న క్యాంటీన్ల గురించి అడిగితే తమకు ప్రజలు ఐదేళ్లు సమయం ఇచ్చారని ప్రభుత్వం చెబుతోందని, అలాగైతే విభజన చట్టంలో ఏపీ అభివృద్ధి కోసం పదేళ్ల సమయం ఉందని, ఈ పదేళ్లలో ఏ రాష్ట్రానికి ఇవ్వనంత సహకారం కేంద్రం ఇచ్చింది ఇస్తుందని ఆయన అన్నారు. ఇంత చేస్తున్న కేంద్రాన్ని, బీజేపీని ఆంధ్రా ప్రజల్లో దోషిగా చిత్రీకరిస్తున్నారని, మిత్ర ధర్మానికి వ్యతిరేకమని కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు.

మా మనోభావాల్ని దెబ్బతీయొద్దు

- కేంద్రం నిధులు ఖచ్చితంగా ఇవ్వాల్సిందే
- హక్కులను సాధించుకునేందుకు దేనికైనా సిద్ధం
- కేంద్రం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



(అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి) : విభజన చట్టంలో ఉన్నవన్నీ అమలు చేయాలని ఐదు కోట్ల మంది ప్రజల తరఫున కేంద్రాన్ని మళ్లీ మళ్లీ డిమాండ్ చేస్తున్నానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అసెంబ్లీలో ఆయన సుమారు రెండున్నర గంటల పాటు సుదీర్ఘంగా ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన నిధుల అంశంపైనే కాకుండా, ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం బాధ్యతతో నెరవేర్చాలని డిమాండ్ల చేశారు. విభజన చట్టాన్ని గౌరవించాలని కోరారు. పార్లమెంట్‌లో విభజన బిల్లుకు సహకరించడమే కాకుండా రాజ్యసభలో బిజెపి డిమాండ్ల చేసిన విధంగా అన్ని హామీలను నెరవేర్చి రాష్ట్ర అభివ ద్ధికి సహకరించాలని, ప్రజల మనోభావాలను గౌరవించాలని కోరారు. దేశ అభివద్ధి కోసం తామంతా పనిచేస్తామని, అందువల్ల విభజన సందర్భంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అసెంబ్లీ ద్వారా, రాష్ట్ర ప్రజానీకం తరఫున కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ల చేస్తున్నానన్నారు. "ప్రజలు నాపై విశ్వాసం ఉంచారు. నేనైతే తప్ప రాష్ట్రాన్ని బాగుచేయలేరనే నమ్మకంతోనే టీడీపీకి ఓట్లు వేసి గెలిపించారు. అందువల్ల రాష్ట్రానికి మేలు చేయాల్సిన గురుతరమైన బాధ్యత నాపై ఉంది. కేంద్రం ఇవ్వాల్సిన నిధుల్ని కచ్చితంగా ఇవ్వాల్సిందే. ఇందులో ఏమాత్రం రాజీపడబోం. హక్కులను సాధించుకొనేందుకు దేనికైనా సిద్ధం. కేంద్రం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవడం వల్ల ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఆవేశాలు, బాధలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి మనిషికి ఆత్మగౌరవం ఉంటుంది. అన్యాయం జరిగినప్పుడు అంతా ప్రశ్నిస్తారు. అదే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతోంది. సరిచేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందా? లేదా? అని ప్రజలు అడుగుతున్నారు. రాష్ట్ర విభజనతో అన్యాయానికి గురైన ప్రజలు తిరిగి న్యాయం కోరడంలో తప్పులేదు. నాలుగేళ్ల తర్వాత అదే అన్యాయం జరుగుతుంటే ప్రజలు ఏవిధంగా స్పందిస్తారో ఆలోచించండి. తలసరి ఆదాయంలో తక్కువలో ఉన్నాం. ఆ రోజు యూపీఏ -2 ప్రభుత్వం రాష్ట్రాన్ని విడగొట్టినప్పుడు రాజకీయ పార్టీలన్నీ పార్లమెంట్‌లో ఉన్నాయి. వారంతా ఇప్పుడు సానుభూతి తెలుపుతున్నారు. మావి గొంతెమ్మ కోర్కెలు కాదు. మేం అడిగింది అన్యాయం అయితే అన్యాయం అని చెప్పండి. మొండి వైఖరి అవలంబిస్తే మాత్రం సరికాదు. అది సహకార సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమవుతుంది. రాజ్యసభలో ఇచ్చిన హామీలను తూ.చ తప్పకుండా కేంద్రం అమలు చేయాల్సిందే. నేను ఆవేదనతో అడుగుతున్నా. రాజకీయంగా అడగడంలేదు. మాలో శక్తి ఉంది. కష్టపడుతున్నాం. మీరు మా పట్ల వివక్ష చూపడం దారుణం.

ఆ లెక్కలు చెప్పాల్సిన అవసరంలేదు : రాష్ట్ర విభజన తర్వాత గవర్నర్ పాలనలో ఆదాయ లోటును నిర్ధారించారు. రెవెన్యూ లోటు రూ.16,072 కోట్లు ఉందని అప్పట్లో తేల్చారు. కేంద్రం మాత్రం రూ.3900 కోట్లు మాత్రమే ఇచ్చింది. రెవెన్యూ లోటు గురించి అడిగితే లెక్కలు అడుగుతున్నారు. తెలుగు రాష్ట్రాలు ప్రాధాన్యతలను బట్టి బడ్జెట్‌లో మార్పులు చేసుకున్నాయి. ఆ ప్రకారమే రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ, పీఆర్‌సీలాంటి వాటిని తీసుకున్నాం. కేంద్రం ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోతే రాష్ట్రం ఇబ్బంది పడదా? కేంద్రం ఒప్పుకున్న మేరకు నిధులు ఇవ్వకపోవడం న్యాయమా? రెవెన్యూలోటు కింద ఇచ్చిన నిధులకు లెక్కలు చెప్పాల్సిన అవసరం లేదు.

విశాఖకు రైల్వేజోన్ ఇవ్వాల్సిందే : రైల్వేజోన్ ఇస్తామని కేంద్రం స్పష్టంగా చెప్పింది. విభజన తర్వాత ఆర్నెళ్లలోపు ఇస్తామన్నారు. నాలుగేళ్లయినా రైల్వేజోన్ ఎందుకు ఇవ్వడంలేదు? విశాఖలో రైల్వేజోన్ ఇవ్వాలని డిమాండ్ల చేస్తున్నాం. సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకొని అమరావతి రాజధాని నిర్మాణం చేపడుతున్నాం. ఢిల్లీకి మించిన నగరాన్ని నిర్మించేందుకు సహకరిస్తామని ఆనాడు ప్రధాని తిరుపతిలో హామీ ఇచ్చారు. హైదరాబాద్ లాంటి నగరం నిర్మాణానికి రూ.5లక్షల కోట్లు అవుతుందని ముందే చెప్పాం. ఆంధ్రప్రదేశ్‌కు మహానగరం కావాలనుకోవడం తప్పుకాదు. అమరావతి నిర్మాణానికి రూ.1500 కోట్లు ఇచ్చారు. వాటికి లెక్కలు అందజేశాం. కేంద్రం ఉదారంగా ముందుకొచ్చి రాజధాని నగర నిర్మాణానికి నిధులు ఇవ్వాల్సిన బాధ్యత ఉంది.

దుగరాజపట్నంపై సమాధానంలేదు : రాష్ట్రంలో 11 జాతీయ విద్యా సంస్థలకు రాష్ట్రం తరఫున భూములు కేటాయించాం. వాటి నిర్మాణానికి ఇప్పటివరకు కేవలం రూ.420 కోట్లు మాత్రమే ఇచ్చింది. తిరుపతిలో ఐఐటీకి కేవలం రూ.100 కోట్లు మాత్రమే ఇచ్చారు. దుగరాజపట్నం పోర్టు నిర్మాణం సాధ్యం కాదంటున్నారు. ఎందుకు సాధ్యం కాదంటే చెప్పట్లేదు. హామీ మేరకు దుగరాజపట్నంపోర్టు నిర్మాణం చేయాల్సిందేనని డిమాండ్ల చేస్తున్నా. ఇకపోతే ఏపీ శాసనసభ సీట్లు పెంచాల్సిన అవసరం ఉంది. సీట్ల పెంపునకు డబ్బుల అవసరం లేదు కదా? సీట్లు పెంచాలంటే నాకోసం అడుగుతున్నానని అనుకుంటారు. అందుకే నేను ఆ డిమాండ్లను అడగడంలేదు. విభజన చట్టంలోని 9, 10 షెడ్యూల్ అంశాలను అమలు చేయాలని కోరుతున్నాం.

ఆ రోజు ఒప్పుకుని ఇప్పుడెందుకివ్వడంలేదు? : పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేసినప్పుడు ప్రస్తుత కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ, ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పోరాడి బిల్లులో కొన్ని అంశాలు పెట్టి పాస్ చేయించారు. మరి దాన్ని అమలుచేయడంలో మీరెందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? ఆంధ్రప్రదేశ్ పట్ల ఎందుకింత ఉదాసీనత? అని అడుగుతున్నా. అప్పుడు ఆంధ్ర ప్రజలు పోరాడారు. ఇప్పటికీ పోరాడుతున్నారు. సరికాదని ప్రతిపక్ష పార్టీలన్నీ చెబుతున్నప్పుడు ఎందుకు కనికరించడంలేదు. ఎవరైతే రాష్ట్రానికి అన్యాయం చేశారో.. ఆ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మళ్లీ మేం అధికారంలోకి వస్తే తొలి సంతకం ప్రత్యేకహోదాపైనేనని ప్రకటనలు చేసే పరిస్థితి ఉంటే మీరు ఎందుకు ఇవ్వలేకపోతున్నారో చెప్పాలి. నాలుగేళ్లు నేను ఆవేదనతో, బాధతో ఎంతో ఓపికగా 29సార్లు ఢిల్లీకి వెళ్లి అడిగితే కనీసం కనికరించలేదు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలనే ఎందుకు అమలుచేయడంలేదు. మేం సమాఖ్య స్ఫూర్తికి కట్టుబడి ఉన్నాం.

ఆ లీకులు చూసి బాధేసింది : నిన్న, మొన్న వచ్చిన లీకులు చూసి బాధేసింది. తెలుగువారి ఆత్మగౌరవం అంటే.. తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి కూడా ఇదే విధమైన డిమాండ్లు వస్తాయని లీకులు ఇస్తున్నారు. తెలుగు వాళ్లను అవమానించకపోతే తెదేపా ఆవిర్భవించేది కాదని సాక్షాత్తూ ప్రధానే పార్లమెంట్‌లో చెప్పారు. లాలూచీ రాజకీయాలు నా జీవితంలో లేవు. ఈ దేశంలో ఉన్న సీనియర్ నాయకుల్లో నేను తొలిస్థానంలో ఉంటా. అది ప్రజలు ఇచ్చిన గౌరవం. తెలుగు జాతికి ఎప్పటికీ రుణపడి ఉంటా. జాతీయ రాజకీయాల్లో నేను కీలక పాత్ర పోషించాను. నిప్పులా బతుకుతున్నా.. ఎవరికీ భయపడను. నా జీవితంలో శాశ్వతంగా తెలుగు ప్రజలకు రుణపడి ఉంటా.

ఇంకా రూ. 42 వేల కోట్లు రావాల్సి ఉంది : పోలవరం ప్రాజెక్ట్ వ్యయం రూ. 58 వేల కోట్లని, ఇంకా 42వేల కోట్లు రావాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. బుధవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఖర్చు చేసిన డబ్బులో రూ. 2,566 కోట్లు రావాల్సి ఉందని, పోలవరం అథారిటీకి ఎప్పటికప్పుడు లెక్కలు పంపుతున్నామని తెలిపారు. విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఇవ్వాల్సిందేనని చంద్రబాబు స్పష్టం చేశారు. హైదరాబాద్ లాంటి రాజధానిని నిర్మించుకోవాలనుకోవడం తప్పా? అని ఆయన ప్రశ్నించారు. భారతదేశంలోనే అమరావతిని నెం-1 సిటీగా నిర్మిస్తామని స్పష్టం చేశారు. రాజధానిలో మౌలిక వసతుల కల్పనకే రూ. 42 వేల కోట్లు అవుతుందని, ఢిల్లీకి మించిన రాజధాని నిర్మిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. రూ. 1500 కోట్లు ఇచ్చి లెక్కలు సరిగా లేవంటున్నారని అనడం విడ్డూరమని సీఎం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఏపీ లోటు బడ్జెట్‌ను ద ష్టిలో పెట్టుకుని కేంద్రం ఉదారంగా నిధులు ఇవ్వాలని కోరుతున్నామని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కేంద్ర సంస్థలకు రూ. 11,300 కోట్లు అవసరమని, అయితే రూ. 421 కోట్లే ఇచ్చారని చంద్రబాబు తెలిపారు. తిరుపతి ఐఐటీకి రూ. 3300 కోట్లు అవసరం కాగా రూ. 100 కోట్లే ఇచ్చారన్నారు. తాడేపల్లి ఎన్ఐటీకి రూ. 60 కోట్లు ఇచ్చారని, నిధులు ఇవ్వకపోతే విద్యాసంస్థలు ఎప్పటికి నిలదొక్కుకుంటాయని సీఎం ప్రశ్నించారు. నిర్ణీత గడువులోగా విద్యాసంస్థలను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, అసెంబ్లీ సీట్లను పెంచలేదని విభజన చట్టంలో ఉన్నా కేంద్రం పెంచలేదని, ఈ విషయాన్ని తాను అడగదల్చుకోలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

అసెంబ్లీ లాబీలో రాజీనామా హైడ్రామా


- రాజీనామా చేయాలని బీజేపీ మంత్రులకు హైకమాండ్ ఆదేశం?
- అసెంబ్లీ దగ్గర రాజకీయ ఉత్కంఠ
- ఢిల్లీ నుంచి మంత్రి కామినేనికి అందిన ఆదేశాలు




(వెలగపూడి సూర్య ప్రధాన ప్రతినిధి): అమరావతి అసెంబ్లీ వద్ద బుధవారం రాజకీయ ఉత్కంఠ నెలకొంది. బీజేపీతో పొత్తును ఉపసంహరించుకుంటామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటిస్తే వెంటనే రాజీనామా చేయాలని బీజేపీ మంత్రులకు హైకమాండ్ ఆదేశాలు జారీ చేసినట్లు వచ్చిన వార్తలతో హైడ్రామా నెలకొంది. ఈమేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావుకు ఢిల్లీ నుంచి ఆదేశాలు అందినట్లు మీడియాలో వార్తలు హల్‌చల్ కావడంతో అందరూ ఉత్కంఠగా ఎదురు చూశారు. దీంతో వెంటనే అమరావతిలో బీజేపీ మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశ మయ్యారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న బీజేపీ ఎంపీ కంభంపాటి హరిబాబుతో బీజేపీ మంత్రులు ఫోన్ ద్వారా మాట్లాడారు. హైకమాండ్ ఆదేశాలు అలాగే ఉన్నాయని తెలిపి.. స్పీకర్‌ను అడిగి సమయం తీసుకుని రాజీనామా చేయాలని బీజేపీ మంత్రులకు హరిబాబు సూచించినట్లు సమాచారం. అయితే మంత్రి కామినేని శ్రీనివాస్ మాత్రం అలాంటిదేమీ లేదని పొత్తుల గురించి అధిష్టానం చూసుకుంటుందని మీడియాకు స్పష్టం చేశారు.

టీడీపీ దారిలోనే బీజేపీ కూడా

- కామినేని, పైడికొండల రాజీనామా
- కేంద్ర మంత్రివర్గం నుంచి తప్పుకున్న టీడీపీ
- ఆ వెంటనే రాష్ట్ర మంత్రివర్గం నుంచి తప్పుకున్న బీజేపీ
- తమ మంత్రులు రాజీనామా చేశారన్న విష్ణుకుమార్ రాజు
- రాత్రి 11.30 గంటల సమయంలో మీడియాకు వెల్లడి





తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపీలు అశోక్‌గజపతిరాజు, సుజనాచౌదరిలు కేంద్రమంత్రి పదవులకు గురువారం ఉదయం రాజీనామాలు సమర్పించనున్నారని ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించిన నిమిషాల తరువాత నవ్యాంధ్ర రాజకీయం శరవేగంగా మారిపోయింది. విజయవాడలోని ఐలాపురం హోటల్‌లో సమావేశమైన బీజేపీ నేతలు, ఎమ్మెల్యేలు కూడా సంచలన నిర్ణయాన్ని తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గంలో ఉన్న కామినేని శ్రీనివాస్, పైడికొండల మాణిక్యాలరావులు రాజీనామా చేయనున్నారని బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజు వెల్లడించారు. రాత్రి 11.30 గంటల సమయంలో ప్రత్యేక మీడియా సమావేశాన్ని ఆయన వెల్లడించారు. చంద్రబాబునాయుడు గతంలో కూడా ఇదే విధమైన మోసం చేశారని, ఆపై పదేళ్ల పాటు అధికారానికి దూరమయ్యారని విమర్శించారు. బాబు ఈ నిర్ణయం తీసుకుంటారన్న విషయం తమకు ముందుగానే తెలుసునని చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదా లేదు



పంపిణీ జరుగుతోందని వివరించారు. కొన్ని పరిణామాల వల్ల ప్రత్యేక హోదా అనే విధానమే మనుగడలో లేకుండా పోయిందని జైట్లీ చెప్పారు. ప్రస్తుతం ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలు లేవని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రజలకు ఇష్టం లేకుండానే రాష్ట్ర విభజన జరిగిందని, ఆ సమయంలో ఏపీకి రెవెన్యూ లోటు పూడ్చాలని విభజన చట్టంలో ఉందని అన్నారు. ఏపీకి సాయం చేస్తామని చెప్పారు. ఏపీ తీసుకునే విదేశీ రుణాల్లో 90 శాతం కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. నిధుల విషయంలో ప్రజల సెంటిమెంట్లను పరిగణనలోకి తీసుకోవడం కుదరదని జైట్లీ అన్నారు. ప్రతి రాష్ట్రం కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు పొందేందుకు హక్కుదారేనని అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా లేదు కానీ దాని వల్ల వచ్చే ప్రయోజనాలను మాత్రం ఇస్తున్నామని అన్నారు. తాము ఇస్తామన్న దానితో పోల్చితే ఏపీకి ప్రత్యేక హోదా వల్ల వచ్చేది తక్కువగా ఉంటుందని అన్నారు. పోలవరానికి ఇప్పటికే రూ.5000 కోట్లు ఇచ్చామని చెప్పారు.

ఖరీఫ్‌కు మిడ్ మానేరు



పూర్తయిందని వెల్లడించారు. ఒకప్పుడు ప్రాజెక్టు అంటే కల అని, నేడు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టు అంటే నిజం అని హరీశ్ రావు అన్నారు. ఎవరు అడ్డుపడ్డా వచ్చే వానాకాలానికి కాళేశ్వరం నీళ్లు హుస్నాబాద్ కు నీళ్లు వస్తాయని స్పష్టం చేశారు. నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి హరీశ్ రావు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఎకరాకు 2 లక్షలు పరిహారం ఇస్తే, తమ ప్రభుత్వం ఎకరాకు దాదాపు 7 లక్షలు చెల్లిస్తున్నదని తెలిపారు. గౌరవెల్లి 1.4 టీఎంసీ వరద కాలువ ఉన్నప్పుడు 693 ఇండ్లు మునిగితే, ఇప్పుడు 8.3 టీఎంసీలకు పెంచితే అదనంగా మునుగుతున్న ఇండ్లు 150 మాత్రమేనని మంత్రి హరీశ్ రావు వెల్లడించారు. మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్మాణం 98 శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టులో గత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడేండ్లకు 52 వేల క్యూబిక్ మీటర్ల పని చేసిందన్నారు. మట్టి పనులు మినహా స్ట్రక్చర్స్, ఇతర సాంకేతిక పనులు చేయలేదన్నారు. శ్రీరాం సాగర్ వరదకాలువలో భాగమైన మిడ్ మానేరు ప్రాజెక్టుకు చెందిన 25 గేట్లు పూర్తయినట్టు హరీశ్ చెప్పారు.మిడ్ మానేరు లో 25 టి.ఎం.సీలను నింపే విధంగా నిర్మాణం పూర్తయి నట్టు తెలిపారు.ఈ నెలాఖరులోగా మిడ్ మానేరు రెడీ అవుతుందన్నారు. ఇప్పటికే 5 టి.ఎం.సి.ల నీటిని నిల్వ ఉంచగలిగామన్నారు. గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం హయాంలో పాదయాత్రలు,ప్రసంగాలు, ఎన్నికల హామీలు మినహా వరదకాలువ పనులు 27 సంవత్సరాలుగా కాలేదని మంత్రి విమర్శించారు.

విగ్రహ రాజకీయం



కలిగించింది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి తమిళనాడు వాసులు తమ నేతగా కొలుచుకునే పెరియార్ రామస్వామి విగ్రహం ధ్వంసం చేస్తామనడంపై మోదీ సీరియస్ అయ్యారు. ఇదే సమయంలో పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో నిత్యమూ బిజీగా ఉండే కాళీ ఘాట్ ప్రాంతంలో ఉన్న శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ (బీజేపీ పూర్వపు పార్టీ అయిన జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు) విగ్రహానికి అవమానం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహాన్ని కూల్చి వేశారు. ఇలా విగ్రహాల కూల్చివేతకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మోదీ సూచించారని, నిందితులు ఎవరైనా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించాలని హోం మంత్రిత్వ శాఖ అధికారులు సూచించారు. ఈ తరహా దాడులు దేశ భవిష్యత్తుకు మంచిది కాదని ప్రధాని అభిప్రాయపడ్డారని వెల్లడించారు. ఇటువంటి ఘటనలు మరోసారి జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ప్రధాని ఆదేశించారని తెలిపారు. తమిళనాడులో పెరియార్ విగ్రహాల వద్ద భద్రతను పెంచాలని ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. తమిళనాడులో పెరియార్ రామస్వామి విగ్రహం ధ్వంసం: ఈశాన్య రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చామన్న అనందంలో ఉన్న బీజేపీ శ్రేణులు, త్రిపురలో లెనిన్ విగ్రహాన్ని కూల్చి వేసిన తరువాత, 'ఇవాళ త్రిపురలో లెనిన్, రేపు కుల తీవ్రవాది రామస్వామి నాయకర్' అంటూ ట్విట్టర్ ద్వారా బీజేపీ నేత హెచ్ రాజా సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆయన ట్వీట్ చేసిన గంటల వ్యవధిలో వెల్లూరు జిల్లాలో ఓ పెరియార్ రామస్వామి విగ్రహాన్ని ధ్వంసం చేసి, రాజా చెప్పినట్టుగానే చేశారు బీజేపీ కార్యకర్తలు. దీంతో తమిళనాడులో పలు ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణ పరిస్థితి ఏర్పడింది. తిరువుత్తూరు కార్పొరేషన్ కార్యాలయంలోకి గత రాత్ర 9 గంటల సమయంలో జొరబడిన ఆందోళనకారులు, విగ్రహాన్ని ధ్వంసం చేశారు. జరిగిన ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు, భారీ భద్రతను ఏర్పాటు చేయడంతో పాటు ఘటనకు కారకులుగా భావిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు ప్రకటించారు. విగ్రహం కళ్లు, ముక్కు దెబ్బతిన్నాయని, ఓ బీజేపీ కార్యకర్త, మరో సీపీఐ కార్యకర్త మద్యం మత్తులో ఈ పని చేశారని పోలీసు వర్గాలు వెల్లడించాయి. పెరియార్ రామస్వామి విగ్రహం ధ్వంసంపై తమిళ సంఘాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, ఈ ఉదయం నిరసనలకు పిలువునివ్వడంతో ఉద్రిక్త పరిస్థితితులు నెలకొన్నాయి.

యూపీలో అంబేద్కర్ విగ్రహం కూల్చివేత: దేశంలోని పలు ప్రాంతాల్లో కొందరు ఆందోళనకారులు ప్రముఖుల విగ్రహాలను కూల్చి వేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. త్రిపురలో లెనిన్ విగ్రహాన్ని కూల్చి వేసిన అనంతరం తమిళనాడులో వేలూరు సహా కొన్ని జిల్లాల్లో పెరియార్ విగ్రహాలను కొందరు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. మరోవైపు పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనసంఘ్ స్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ విగ్రహాన్ని కూడా ధ్వంసం చేశారు. ఈ రోజు కూడా విగ్రహాల కూల్చివేత జరగడం కలకలం రేపుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ విషయంపై స్పందించి హెచ్చరించినప్పటికీ ఈ రోజు ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లా మనావాలో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చేశారు. ఈ దారుణ ఘటనపై దళితులు ఆందోళనలకు దిగి, రహదారిపై బైఠాయించారు. ఈ క్రమంలో పోలీసులకు, వారికి మధ్య వాగ్వివాదం చెలరేగింది.

విగ్రహాల విధ్వంసం దురదృష్టకరమన్న అమిత్ షా: త్రిపుర, తమిళనాడు రాష్ట్రాల్లో విగ్రహాల విధ్వంసం ఘటనలపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా స్పందించారు. త్రిపురలో లెనిన్, తమిళనాడులో పెరియార్ విగ్రహాల కూల్చివేత ఘటనలు చాలా దురదృాఎష్టకరమైన విషయమని, ఇలాంటి ఘటనల్లో పార్టీ కార్యకర్తల ప్రమేయం ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారతదేశం భిన్న సిద్ధాంతాలు, ఆలోచనలకు నిలయమని, అంతా కలిసికట్టుగా ఉండాలనే సిద్ధాంతాన్ని తమ పార్టీ బలంగా నమ్ముతుందని అన్నారు. విగ్రహాలు ఎవరివైనా వాటిని ధ్వంసం చేయడం, అపవిత్రం చేయడం వంటి చర్యలను సహించమని అమిత్ షా స్పష్టం చేశారు. కాగా, త్రిపుర, తమిళనాడుతో పాటు తాజాగా, యూపీలోని మీరట్ జిల్లా మనావాలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చివేసిన విషయం వెలుగులోకి వచ్చింది.

బిజెపితో తెగదెంపులు

జరిగిన అన్యా యం నేపథ్యంలో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నట్టు మీడియాకు ముందే సమాచారం అందింది. కేంద్ర మంత్రి వర్గం నుంచి టీడీపీ బయటకు రావాలని నిర్ణయం తీసుకున్నట్టు వార్తలు వచ్చేశాయి. కాగా, కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు అందుబాటులో లేకపోవడంతో టీడీపీ ఎంపీలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్డీఏ నుంచి బయటకు వచ్చేద్దామనే దాదాపు అందరూ ఎంపీలు చెప్పారని,ఈ నేపథ్యంలోనే చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడంలో కేంద్రంలోని బీజేపీ సహా ప్రతి ఒక్కరూ నాటకాలు ఆడారని, ఇక భవిష్యత్తులో ఏం చేయాలో తనకు తెలుసునని చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశాన్ని తమిళులు, కన్నడిగులతో పోల్చడం ఏంటని ప్రశ్నించిన ఆయన, నాలుగు సంవత్సరాల పాటు ఓపిక పట్టామని, ఇంకా వేచి చూడటం అనవసరమన్న ఆలోచనకు వచ్చేశామని తెలిపారు. ఎన్డీయే సర్కారు నుంచి వైదొలగి, ప్రజల్లోకి వెళ్లి జరిగిందంతా చెబుతానని ఆయన అన్నారు. పోలవరం సహా ఎన్నో అంశాల్లో ఇంకా రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఎన్నో ఉన్నాయని వెల్లడించిన ఆయన, ప్రతి విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం నాన్చుడు ధోరణినే అవలంభించిందని తెలిపారు. ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని ఎంతగానో తాను చెప్పి చూశానని, అయినా పట్టించుకోలేదని విమర్శించారు.

ఇప్పటికే రాజీనామాలు చేయాలని కేంద్ర మంత్రులను ఆదేశించానని, తనకు దేశ రాజకీయాలకన్నా, రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేసిన ఆయన, భవిష్యత్ కార్యాచరణను అతి త్వరలోనే ప్రకటిస్తామని అన్నారు. గురువారం నాడు సుజనా చౌదరి, అశోక్ గజపతిరాజులు రాజీనామా చేస్తారని స్పష్టంగా చెప్పిన చంద్రబాబు, రాష్ట్రంలో మంత్రులుగా ఉన్న బీజేపీ ఎమ్మెల్యేల విషయంలో తాను ఎటువంటి నిర్ణయాన్నీ ఇంకా తీసుకోలేదని అన్నారు.

మొదటి పేజీ తరువాయి


హస్తినలో కాంగ్రెస్ విందు రాజకీయం



పరిశీలిస్తే నరేంద్ర మోడీని ఎదుర్కొనే నాయకుడిగా రాహుల్‌గాంధీని ప్రజలు ప్రత్యామ్నాయంగా భావిస్తున్నారని, ఇందుకు గుజరాత్, ఆ తరువాత వివిధ రాష్ట్రాలలో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడమే ఇందుకు నిదర్శనమని వారు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ నేతృత్వంలో మహాకూటమిని ఏర్పాటుచేస్తే వచ్చే ఎన్నికల్లో మోడీ సర్కార్ ఘోర పతనం తప్పదని వారు పేర్కొంటున్నారు.

థర్డ్ ఫ్రంట్‌కు చెక్‌పెట్టేందుకేనా? : కేసీఆర్ ప్రకటించిన థర్డ్ ఫ్రంట్‌కు చెక్‌పెట్టేందుకేనా కాంగ్రెస్ నాయకత్వం ఈ విందు రాజకీయాలుకు తెరలేపిందన్న చర్చ మరోవైపు సాగుతోంది. దీనిని కొన్ని రాజకీయ పక్షాలు మాత్రం కొట్టిపారేయలేకపోతున్నాయి. దక్షణాధి రాష్ట్రాలలో ఏ ఫ్రంట్ పేరు తెరపైకి వచ్చినా తొలుత అది నేనే అన్న సంకేతాలు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇస్తారు. కానీ ఈ సారి దక్షణాధి నుంచి ఆ కార్యానికి శ్రీకారం చుట్టడంకోసం కేసీఆర్ ముందుకు రావడంతో రాజకీయ వర్గాలలో అది తీవ్ర చర్చాంశనీయంగా మారింది. ఇది ముమ్మాటికీ తమ థర్డ్‌ఫ్రంట్‌కు భయపడే కాంగ్రెస్ ఢిల్లీలో విందు రాజకీయాలకు శ్రీకారంచుడుతుందని టీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విందుకు ఏపీ సీఎం చంద్రబాబు సైతం హాజరయ్యే అవకాశాలున్నాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

రైతన్నలకు జగన్ భరోసా



ధర కూడా లేదని వాపోయారు. శనగ క్వింటాల్ ధర నాలుగు నుంచి అయిదు వేలు ఉంటోందని, మద్దతు ధర రూ.6వేల నుంచి రూ.8వేలకు, మిర్చికి పదివేల రూపాయిలకు పెంచేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని రైతుల విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 106వ రోజు ప్రజాసంకల్ప యాత్రను ప్రారంభించారు. బుధవారం ఉదయం ఆయన ఇంకొల్లు శివారు నుంచి పాదయాత్రను ప్రారంభించారు. అనంతరం హనుమోజిపాలెం చేరుకుంటారు. అక్కడ జనంతో వైఎస్ జగన్ మమేకం అవుతారు. ఆ తర్వాత జరుబులపాలెం, కొడవలివారిపాలెం మీదుగా కేశరపుపాడు చేరుకొని పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. అనంతరం రంగప్పనాయుడు పాలెం క్రాస్, నందిగుంటపాలెం మీదుగా సంతరావూరు చేరుకుంటారు. అక్కడ ప్రజలను కలుసుకొని సమస్యలను తెలుసుకుంటారు. ప్రజాసమస్యలపై పోరాటం చేస్తూ ప్రతిపక్షనేత వైఎస్ జగన్ చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 1,429.4 కిలోమీటర్లకు చేరుకుంది.



రాష్ట్రాభివృద్ధిపై కేంద్రానికి చిత్తశుద్ధిలేదు

ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథ రెడ్డి

వెలగపూడి, సూర్య బ్యూరో : కేంద్రానికి మన రాష్ట్రంపై అంకిత భావం గానీ, అభివ ద్ధి విషయంలో చిత్తశుద్ధి గానీ లేదని ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథ రెడ్డి విమర్శించారు. శాసనసభా ప్రాంగణంలోని మీడియా పాయింట్ వద్ద బుధవారం ఉదయం ఆయన మాట్లాడారు. విభజన హామీలకు సంబంధించిన 19 అంశాలను కేంద్రం వెంటనే అమలు పరచాలని డిమాండ్ల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 29 సార్లు ఢిల్లీ వెళ్లి హామీల విషయం గుర్తు చేసి వేడుకున్నా కేంద్రం పెడచెవిన పెట్టిందన్నారు. రాష్ట్రాభివ ద్ధికి తాము నిధులు కావాలని కోరితే, సైనికులకు కేటాయించిన బడ్జెట్లో నుంచి ఇవ్వాలా? అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెటకారంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. బుందేల్ ఖండ్ కి రూ.20 వేల కోట్లు, ఎన్నికల ముందు ఉత్తరప్రదేశ్ కు రూ.80 వేల కోట్లు ప్రకటించారని, తమకు ఎందుకు ఇవ్వరో సూటిగా చెప్పాలని డిమాండ్ల చేశారు. 5 కోట్ల ఆంధ్ర ప్రజలకు కాంగ్రెస్ అన్యాయం చేసి మట్టి కరిసిందని, అదే పరిస్థితి మీకు వస్తుందని హెచ్చరించారు. పోలవరం జాతీయ ప్రాజెక్ట్ కు రూ.7740 కోట్లు ఇవ్వాలని, అయితే ఇప్పటికి రూ.4321 కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. రాష్ట్రానికి రావలసిన 11 జాతీయ సంస్థలలో ఇంకా 2 పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. రాజధాని నిర్మించే బాధ్యత తనదేనన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికి భవనాల నిర్మాణానికి కేవలం రూ. 1500 కోట్లు, డ్రైనేజీ నిర్మాణానికి రూ.1000 కోట్లు ఇచ్చారని వివరించారు. పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీలకు విలువలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు.

ఇక టాటా... బైబై...

- మద్దతు ఉపసంహరించుకుంటున్నాం
- రాష్ట్రానికి అన్యాయం చేశారని ఈ నిర్ణయం
- ఎన్డీయేకు టీడీపీ గుడ్‌బై
- కేంద్రమంత్రులు అశోక్‌గజపతిరాజు, సుజనాచౌదరి రాజీనామా
- విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రత్యేక హోదా సాధ్యం కాదని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్ జైట్లీ తేల్చి చెప్పడంతో అమరావతిలో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. బుధవారం రాత్రి సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. కేంద్ర కేబినెట్‌లో ఉన్న మంత్రులు అశోక్‌గజపతిరాజు, సుజనాచౌదరి గురువారం ఉదయం రాజీనామా చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. పార్టీనేతలందరితో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. కేంద్ర కేబినెట్‌లో ఉన్నప్పటికీ రాష్ట్రానికి న్యాయం జరగడంలేదనే ఉద్దేశంతోనే కేంద్రమంత్రులు రాజీనామా చేస్తున్నట్లు సీఎం స్పష్టం చేశారు.

చంద్రబాబుపై టీడీపీ ఎంపీల ఒత్తిడి

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రెస్‌మీట్ తర్వాత అమరావతిలో పరిణామాలు వేగంగా మారాయి. ఎంపీలు, కేంద్రమంత్రులతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని ఎంపీలు చంద్రబాబుకు తెగేసి చెప్పినట్లు తెలుస్తోంది. కేంద్రం పాతపాటే పాడుతోందని, ఏదో ఒక నిర్ణయం తీసుకోకపోతే.. ప్రజల విశ్వాసాన్ని కోల్పోతామని ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి చెప్పినట్లు సమాచారం. కేంద్రం వైఖరి సరిగా లేదని మరో ఎంపీ రామ్మోహన్‌నాయుడు ఆరోపించారు. కేంద్రం ఇంకా చేద్దాం, చూద్దామని చెబుతోందని రామ్మోహన్‌నాయుడు వ్యాఖ్యానించారు. అరుణ్‌జైట్లీ ప్రకటనలో కొత్తదనం లేదని ప్రణాళిక సంఘం చైర్మన్ కుటుంబరావు విమర్శించారు. ఈ సమావేశంలో మంత్రులు యనమల రామకష్ణుడు, అచ్చెన్నాయుడు, లోకేష్, కళా వెంకట్రావు, కాల్వ శ్రీనివాసులు, నారాయణ పాల్గొన్నారు.

బీజేపీకి పుట్టగతులుండవు

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రకటన ఐదు కోట్ల మంది ఆంధ్రులను తడి గుడ్డతో గొంతుకోయడమేనని సీపీఐ నేత ముప్పాళ్ల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలపై కూడా వెనక్కి వెళ్తున్నారని, ఇదే వైఖరి కొనసాగిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి పుట్టగతులు ఉండవని ఆయన జోస్యం చెప్పారు. ప్రజాగ్రహం ఒక్కటే కేంద ప్రభుత్వం మెడలు వంచగలుగుతుందని ముప్పాళ్ల నాగేశ్వరరావు చెప్పారు.

చంద్రబాబుకు నేతల కీలక ప్రతిపాదనలు

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఎంపీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ అర్ధరాత్రి వరకు నిర్వహించారు. అందుబాటులో ఉన్న మంత్రులతో అత్యవసర సమావేశం నిర్వహించిన సీఎం ఎంపీలతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. తొలి అడుగుగా టీడీపీకు చెందిన కేంద్ర మంత్రులతో రాజీనామా చేయిద్దామని పలువురు నేతలు సీఎంకు సూచించినట్టు తెలుస్తోంది. ఈ సమావేశంలో రెండు ప్రతిపాదనల్ని పరిశీలించినట్టు సమాచారం. కేంద్ర మంత్రులతో తక్షణమే రాజీనామా చేయించి తమ నిరసనలో మరో అడుగు ముందుకేయాలనేది ఒకటి కాగా.. కేంద్రమంత్రుల ద్వారా విభజన హామీల సాధన పోరును ఉద్ధ తం చేసి ముందుకెళ్లాలా? అనేది రెండోది. ఈ రెండిం టిపైనే ప్రధానంగా ఈ భేటీలో చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. రాజీనామా చేయిస్తే పోరాడే అస్త్రాలు కోల్పోయినట్టు అవుతుందని పలువురు నేతలు సీఎంతో అన్నట్టుగా సమాచారం. సీఎం ఇంకా స్పష్టమైన నిర్ణయం తీసుకోనప్పటికీ పలువురు నేతల




అభిప్రాయం తెలుసుకుంటున్నట్టు సమాచారం. ఇప్పటికే అధిక శాతం మంది ఎంపీలు ఎన్డీయే నుంచి బయటకు రావాలని చంద్రబాబుతో చెప్పినట్టుగా తెలుస్తోంది. ఎంపీలతో టెలీకాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం మంత్రులతో ఈ కీలక నిర్ణయంపై సమాలోచనలు చేస్తున్నారు. ఈ భేటీ కాసేపట్లో ముగియగానే ఏ క్షణంలోనైనా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మంత్రులు కళావెంకట్రావు, యనమల రామక ష్ణుడు, లోకేశ్, చినరాజప్ప, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాలవ శ్రీనివాసులు, నారాయణ తదితరులు ఉన్నారు.

జైట్లీ పాత పాటే పాడారు: కుటుంబరావు

పాత పాట పాడినట్లే కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీ మాట్లాడారని ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు కుటుంబరావు అసంత ప్తి వ్యక్తంచేశారు. గ్రాంటు రూపంలో ఇవ్వకుండా క్లిష్టతరమైన పద్ధతుల్లో ఇవ్వడం సరికాదన్నారు. ఎఫ్ఆర్‌బీఎం పరిమితి పెంచాలని అడిగినా పట్టించుకోలేదని విమర్శించారు.

మా డిమాండ్ ప్రత్యేక హోదా


ఎమ్మెల్యే అప్పలనాయుడు



వెలగపూడి, సూర్య బ్యూరో : రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలన్నదే తమ డిమాండ్ అని గజపతినగరం శాసన సభ్యుడు డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు స్పష్టం చేశారు. శాసనసభ ప్రాంగణంలోని మీడియా పాయింట్ వద్ద బుధవారం ఉదయం ఆయన మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధిని ద ష్టిలోపెట్టుకొని గతంలోనే తాము శాసనసభలో ప్రత్యేక హోదాపై తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లు తెలిపారు. 70 ఏళ్ల వయసులో కూడా ముఖ్యమంత్ర చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివ ద్ధికి నిరంతరం క షి చేస్తున్నారని, 29 సార్లు ఢిల్లీ వెళ్లి విభజన హామీలు అమలు చేయమని కోరినా కేంద్రం పట్టించుకోలేదన్నారు. తమ ప్రధాన డిమాండ్ల ప్రత్యేక హోదా అని, తమ ఎంపీలు పార్లమెంట్ లో దీనికోసమే పోరాటం చేస్తున్నారని డాక్టర్ అప్పలనాయుడు చెప్పారు.

ఢిల్లీలో ఆంధ్రుల పోరాటానికి మద్ధతుగా సి.పి.ఐ జలదీక్ష!

దోనేపూడి శంకర్ పిలుపు



విజయవాడ, సూర్య బ్యూరో : ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన కోసం ఢిల్లీ వేదికగా పోరాడుతున్న ఆంధ్రులకు మద్ధతుగా సి.పి.ఐ నగర సమితి బుధవారం స్థానిక దుర్గాఘాట్‌లో జలదీక్ష చేపట్టింది. కృష్ణానదీ జలాలలో కార్యకర్తలు రెండు గంటల పాటు నిలబడి జలదీక్ష చేశారు. చెవిలో పూలుపెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ప్రత్యేకహోదా సాధన కోసం వామపక్షాలతో పాటు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు గత కొన్ని రోజులుగా ఢిల్లీలోనే మకాం వేసి ఉద్యమిస్తుంటే బిజెపికి చీమకుట్టినట్లయినా లేదని, నిన్న కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ హోదా లేదు గీదా లేదంటూ వ్యాఖ్యానించడం మోడీ ప్రభుత్వ నిజస్వరూపాన్ని బట్టబయలు చేసిందన్నారు. ప్రత్యేకహోదా సాధన కోసం జలదీక్ష చేస్తున్న సి.పి.ఐకు టిఆర్ఎస్ మద్ధతు తెలిపింది. టిఆర్ఎస్ నాయకులు ఆదినారాయణ దీక్ష చేస్తున్న నాయకుల వద్దకు చేరుకుని సి.పి.ఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్‌కు కండువా కప్పి హోదా ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ నగర సహాయకార్యదర్శి జి.కోటేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు పల్లాసూర్యారావు, లంక దుర్గారావు, కార్యవర్గసభ్యులు డివి.రమణబాబు, బుట్టి రాయప్ప, తాడిపైడియ్య, ఈడే ప్రసాద్, ఆర్.యాకోబు, సంగుల పేరయ్య, కెవి.భాస్కరరావు, ఈమని దాము, కొట్టు రమణారావు, నక్కా వీరభద్రరావు, తూనం వీరయ్య, కుర్రా శివకుమార్, మందలపు శ్రీనివాస్, ఎండి.ఇక్బాల్, సమితి సభ్యులు నూతక్కి సీతారామయ్య, కె.కొండలరావు, శింగరాజు సాంబశివరావు, పి.పెదవెంకటేశ్వర్లు, బెవర దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

13న ఉద్యోగుల భారీ ర్యాలీ

ఎన్.జి.వో నేత ఎ. విద్యాసాగర్



విజయవాడ, సూర్య బ్యూరో : కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విభజన హామీల అమలు పరచడంలో ప్రదర్శిస్తున్న వైఖరికి నిరసరగా ఈ నెల 13వ తేదిన విజయవాడలో ఉద్యోగులు భారీ ర్యాలీని నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేయనున్నట్లు ఉద్యోగ సంఘాల జెఎసీ నేత ఎ.విద్యాసాగర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దా అమలు, నిధుల మంజూరులో ఆంధ్రప్రదేశ్‌కు చేస్తున్న తీవ్ర అన్యాయానికి నిరసరగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో ఈ నెల 13వ తేదిన విజయవాడలో నిర్వహించనున్న కార్యక్రమంపై బుధవారం విజయవాడ గాంధీనగర్‌లోని ఎ.పి.ఎన్.జి.వో ం నందు ఉద్యోగ సంఘాల జెఎసీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చిన హామీలను అమలు పరచడంలోను అనంతరం కేంద్రంలో ఏర్పడిన బి.జె.పి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన హామిలను అమలు చేయడంలో చూపుతున్న వైఖరి ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. జెఎసీ సమావేశంలో పెన్షనర్ల సంఘం జిల్లా ఆధ్యక్షులు కె.దాలినాయుడు, యూ.టి.ఎఫ్ జిల్లా ఆధ్యక్షులు మనోహర్, లాయర్స్ ఆసోసియేషన్ ప్రతినిధి మట్టా జయకర్, యూనివర్శిటీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎం అక్కిరాజు, విద్యార్థి సంఘం అధ్యక్షులు జగదీష్, ఎ.పి.ఎన్.జి.వో ఆసోసియేషన్ నాయకులు ఎం.డీ ఇక్బాల్, డి.సత్యనారాయణరెడ్డి, కోనేరు రవి, పి.రమేష్, బి.ఆనంద్, జె.స్వామి, ఎం.సుజాత, ఎన్. హేమకళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సమస్యలు పరిష్కరిస్తాం

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డా.కామినేని శ్రీనివాస్

విజయవాడ, సూర్య బ్యూరో : వైద్యుల సమస్యలను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని అదే సమయంలో వైద్యులు కూడా ప్రజల ఆదరాభిమానాలను తప్పక చూరగోనాల్సి ఉందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డా.కామినేని శ్రీనివాస్ తెలిపారు. బుధవారం స్థానిక ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్శిటిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి నీట్ పిజి2018 స్పెషల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వివరాలు పేర్కొంటూ తొలి పది మంది విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ నీట్ ప్రత్యేక పరీక్షలలో ఇండియా వ్యాప్తంగా 1,24,605 మంది పాల్గొనగా, ఆంధ్ర ప్రదేశ్ నుంచి పరీక్షలు రాసిన 10,200 మంది కి గాను 6,078 మంది అల్ ఇండియా క్యాటగిరిలో అర్హత సాధించారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డా.కామినేని శ్రీనివాసరావు తెలిపారు. ఏపిలో మొదటి ర్యాంకర్, ఇండియాలో 9వ ర్యాంకర్ బివిఆర్ ఎస్.సాయి విరంచి యాదవ్, ఎ.పిలో రెండవ ర్యాంకు సాధించిన ఉమామహేశ్వరి, 3వ ర్యాంకు సాధించిన సుజనను మంత్రి అభినందించారు. జూనియర్ డాక్టర్లతో ప్రభుత్వం చర్చలు జరువుతోందని చర్చలు సానుకూల దృక్పదంలో జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ పరంగా సాధ్యమైనంత మేరకు వారి డిమాండ్లను పరిష్కరించే దిశలో చర్చలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే సినియర్ రెసిడెన్స్ డాక్టర్ల జీతం 40 శాతం పెంచామని, వారందరికి త్వరలోనే బకాయిలను కూడా చెల్లిస్తామన్నారు. పిజీలకు 201618 సంవత్సరానికి సంబంధించిన బకాయిలు రూ.32 కోట్లను కూడా త్వరలోనే చెల్లిస్తామన్నారు. 2018వ సంవత్సరానికి సంబంధించి పెంచవలసిన వాటిపై ఒక కమిటీని వేశామని, కమిటీ నివేదిక వచ్చిన వెంటనే భత్యాల పెంపుకు చర్యలు తీసుకుంటామన్నారు. సినీయర్ రెసిడెన్స్‌గా పనిచేసే పిజీలకు మొదటి సంవత్సరం పూర్తయిన తరువాతే రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఒరిజినల్ సర్టిఫికేట్ జిరాక్స్‌లను యూనివర్శిటీలకు అందజేయాలని మంత్రి తెలిపారు. గుంటూరులో అతీసార వ్యాధి ప్రబలడంపై ముఖ్యమంత్రితో చర్చించినట్లు ఆయన తెలిపారు. అతిసార వ్యాధి బారిన పడిన బాధితులకు




మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, ఎటువంటి సంబంధం లేకుండా అంత మంది చనిపోవడం బాధాకరమన్నారు. కలుషిత త్రాగునీరు త్రాగడం వల్ల అతిసారం వచ్చినట్లు తెలుస్తుందన్నారు. సంబంధిత బాధ్యులపై కఠినంగా వ్యవహరించమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారన్నారు. బాధితులకు ప్రభుత్వం తరవున ముఖ్యమంత్రి ఇప్పటికే ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని, 10 సంవత్సరములు పైబడిన వారికి రూ.10 లక్షలు, 10 సంవత్సరముల లోపువారికి రూ.2 లక్షల చొపన ఎక్స్‌గ్రేషియా ముఖ్యమంత్రి ఆర్థిక సహాయాన్ని ప్రకటించారన్నారు. ఎపీలో మొదటి ర్యాంకర్ బి.వి.ఆర్.ఎస్ సాయి విరించి యాదవ్ (అల్ ఇండియా ర్యాంక్9), రెండవ ర్యాంకర్ ఎస్ ఉమామహేశ్వరి (అల్ ఇండియా ర్యాంక్16), 3వ ర్యాంకర్ ఎస్.వి.ఆర్ సుజన (అల్ ఇండియా ర్యాంక్23), 4వ ర్యాంకర్ కె.శ్రీరామమూర్తి (అల్ ఇండియా ర్యాంక్99), 5వ ర్యాంకర్ ఆర్ వురుషోత్తమ్‌రెడ్డి (అల్ ఇండియా ర్యాంక్123), 6వ ర్యాంకర్ కె.వైష్ణవి రాణి (అల్ ఇండియా ర్యాంక్175) 7వ ర్యాంకర్ వి.ఫణిబాబు (అల్ ఇండియా ర్యాంక్182), 8వ ర్యాంకర్ కె.నవీన్‌కుమార్ (అల్ ఇండియా ర్యాంక్223), 9వ ర్యాంకర్ సి.హెచ్ హేతూ (అల్ ఇండియా ర్యాంక్267), 10వ ర్యాంకర్ ఎ.సాహితి (అల్ ఇండియా ర్యాంక్321) లను మంత్రి అభినందించారు.

కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్‌ను కలిసిన మంత్రి గంటా

కేంద్ర విద్యా సంస్థలకు నిధులు

యునెస్కో ఎమ్.జి.ఈ.ఐపి సెంటర్ అంశంపై చర్చ



(న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి): రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కేంద్ర విద్యాసంస్థలకు నిధులు విడుదల చేయాలని రాష్ట్ర మానవ వనరుల అభివ ద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర మానవ వనరుల అభివద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ ను బుధవారం న్యూఢిల్లీ లో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కేంద్ర విద్యాసంస్థలకు సరిపడినంత నిధులు అందజేయాలని మంత్రి గంటా కోరగా.... నిధులు విడుదల చేస్తామని.. ఎపికి చెందిన కేంద్ర ఉన్నత విద్యా కార్యదర్శి రెడ్డి సుబ్రమణ్యం, ఇతర ఉన్నతాధికారులతో ఎపి అధికారులు చర్చించాలని జవదేకర్ సూచించారు. సెంట్రల్ వర్శిటీ, గిరిజన వర్శిటీని త్వరితగతిన ఏర్పాటు చేయాలని మంత్రి గంటా కోరారు. ఈఎంసీ క్లియరెన్స్ వచ్చిన తర్వాత కేబినెట్ లో ప్రవేశ పెట్టి రెండు వర్శిటీలను త్వరలోనే ప్రారంభించేలా చూస్తామని కేంద్ర మంత్రి జవదేకర్ స్పష్టం చేశారు. యూనెస్కో ఎమ్.జి.ఈ.ఐ.పి సెంటర్ ను వైజాగ్ లో ఏర్పాటు చేయాలని కోరుతూ ఎపి సీఎం చంద్రబాబు నాయుడు రాసిన లేఖను మంత్రి గంటా జవదేకర్‌కు అందజేశారు. ఈ అంశాన్ని తప్పక పరిశీలిస్తామని జవదేకర్ తెలిపారు.

గ్రానైట్ కార్మీల సమస్యల పరిష్కారానికి కృషి

మంత్రిసుజయ్ కృష్ణ రంగారావు



(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు భూగర్భ గనుల శాఖ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావుని కలిశారు. గ్రానైట్ క్వారీల నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. సమస్యలను పరిశీలించి ముఖ్యమంత్రితో సంప్రదించి సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలియజేశారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు సెక్రటరీ మైన్స్ బి.శ్రీధర్, ప్రభుత్వ విప్ కూన రవికుమార్, గొట్టిపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ఈ రోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాచకొండ స్పీ మహేశ్ భాగవత్ మాట్లాడుతూ.. మహిళలు నిర్భయంగా ఫిర్యాదులు చేయడానికి వీలుగా రాచకొండలో రెండు మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. అలాగే సరూర్నగర్, కుషాయిగూడ, భువనగిరి పోలీస్ స్టేషన్ లో మూడు మహిళ కౌన్సిలింగ్ సెంటర్ లను కూడా ఏర్పాటు చేసి కావురాలకు చెక్కబెట్టామని ఆయన అన్నారు. కుషాయిగూడలోని కౌన్సిలింగ్ సెంటర్ లో 50 శాతం ఫ్యామిలీ జంటలను కలిపామన్నారు. భార్యభర్తల గొడవపడి వచ్చిన వెంటనే కేస్ పెట్టకుండా మూడు సార్లు కౌన్సిలింగ్ చేసి వారిలో మార్పు తీసుకువస్తున్నామని ఆయన అన్నారు. ఎన్ఆర్ఐ పెళ్లిళ్లు బాగా కాంప్లికేటెడ్ అవుతున్నాయని ఆయన అన్నారు. వారిని కూర్చోబెట్టి కౌన్సిలింగ్ చేయడం కష్టంగా ఉంటోందని అన్నారు. ఈమధ్యకాలంలో ఆల్కహాల్ వలన వేధింపులు ఎక్కువగా అవుతున్నాయి. పెళ్లి ఐన తర్వాత భార్య భర్తలు ఎలా ఉండాలి అనేదానిమిద ప్రి మెడికల్ కౌన్సెలింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఆలోచన ఉందని ఆయన అన్నారు.

జాతీయ రాజకీయాల్లోకి తుమ్మల

- ఖమ్మం పార్లమెంట్ బరిలో దిగే ఆవకాశం
- ఎమ్మెల్యేగా ఎంపి పొగులేటి?
- మూడవ కూటమిలో కీలకంగా వ్యవహరించే ఆవకాశం
- జిల్లా రాజకీయాల్లో పెను మార్పులు
- రెండు మూడు నియోజకవర్గాల్లో అభ్యర్ధుల మార్పు




(ఖమ్మం-సూర్యబ్యూరో): ఖమ్మంజిల్లా రాజకీయాల్లో మూడు దశాబ్దాలుగా చక్రం తిప్పిన సీనియర్ మంత్రి , ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడు తుమ్మల నాగేశ్వర రావు పార్లమెంట్‌కు పోటిచేస్తారా? రాజకీయాలలో తిరగులేని నేతగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తుమ్మల అనేక మందిని పార్లమెంట్‌కు పోటిచేయించినా, తాను మాత్రం పార్లమెంట్‌కు పోటి చేయాలనే ఆలోచన చేయలేదు. ఎంత క్లిష్టమైన పరిస్థితులనైనా తనకు అనుకూలంగా మార్చుకోవటంలో ఆయన నేర్పరి, ప్రత్యర్ధి పార్టీ వారికి సైతం అంతు పట్టని విధంగా ఎత్తులు వేయటంలో దిట్ట. స్వంత పార్టీలోనే కాకుండా ప్రత్యర్ధిపార్టీల్లో సైతం తుమ్మల మనుషులు ఉంటారు జాగ్రత్త అంటు ఆయన్ను గురించి తెలిసిన వారు సరదగా అంటుంటారు. ఆయన పార్లమెంట్‌కు పోటిచేస్తే ఏలా ఉంటుంది? అనే దానిపై జిల్లాలో ఆశక్తికర చర్చ జరుగుతుంది.




కేసీఆర్ మూడవ ఫ్రంట్ ప్రకటన దేశ రాజకీయాల్లో సంచలనం కాగా టిఆర్‌యస్‌లో కూడా చర్చలకు దారి తీసింది. కేసీఆర్ ప్రకటనపై దేశ వ్యాపితంగా చర్చలు జరుగుతుండగా నిజంగా కేసీఆర్ మూడవ ఫ్రంట్ దేశ రాజకీయాల్లో ఎంతవరకు ప్రభావం చూపుతుంది. దీనికి మద్దతు ఇచ్చేవారు ఏవరు? వారికి ఆయా రాష్ట్రాల్లో ఉన్న బలమెంత అనేదానిచూట్టు రాజకీయాలు తిరిగే ఆవకాశం ఉంది. దేశ రాజకీయాల్లో ప్రభావం ఎంతవరకు ఉన్నా తెలంగాణ లో కీలకంగా ఉన్న నేతలను దేశ రాజకీయాల్లో తనకు చేదోడు వాదోడుగా ఉపయోగించాలనే యోచనలో ఉన్న కేసీఆర్ ఉన్నారు. అందుకు అనుగుణంగా ఆయన పావులు కదుపుతున్నారు. ఇందులో రెండు ఆంశాలు ఇమిడి ఉన్నాయి. అందులో ఒకటి కేటీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయటంతో పాటు సీనియర్లుగా ఉన్న మంత్రులను పార్లమెంట్‌కు పోటిచేయించటం ద్వారా వారికి ప్రమోషన్ ఇవ్వటంతో పాటు వారి సేవలను ఉపయోగించుకోవటం. ఇప్పటికే కొందరు నేతలను పార్లమెంట్‌కు పోటిచేయించేందుకు సిద్దమౌతున్నారు.



ఖమ్మంజిల్లాలో కీలక నేత రాష్ట్ర క్యాబినెట్‌లో సీనియర్ మంత్రిగా ఉన్న తుమ్మలను తనతో పాటు జాతీయ రాజకీయాల్లో తీసుకునే పోవాలనే ఉద్దేశ్యతో కేసీఆర్ ఉన్నారు. దీనిలో భాగంగా ఖమ్మం పార్లమెంట్ బరిలోకి దించేందుకు కసరత్తు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై మంత్రి నుంచి ఏలాంటి స్పందన లేదు. అయితే మంత్రి తుమ్మల కేసీఆర్‌ను కలిసి మూడవ ఫ్రంట్‌ప్రకటనపై అభినందనలు తెలిపారు. ఆత్మీయగా కౌగలించుకున్నారు. తుమ్మల ముఖ్యమంత్రికి సన్నిహితుడు, సమకాలీనుడు కావటంతో ఆయన్ను తనతో పాటు హస్తిన రాజకీయాల్లోకి తీసుకొని వెళ్ళటం ద్వారా వివిధ రాష్ట్రాల నేతలతో జరిగే సంప్రదింపుల్లో ఆయన్ను కూడా భాగస్వామిని చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.





తుమ్మల తనకు జాతీయ రాజకీయాల పట్ల ఇష్టలేకపోయినా కేసీఆర్ నిర్ణయాన్ని కాదనలేక పోవచ్చుననే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న తుమ్మల ఖమ్మం పార్లమెంట్‌కు పోటిచేస్తారనే వార్తలు హట్ టాపిక్‌గా మారాయి. తుమ్మల పార్లమెంట్‌కు పోటిచేస్తే మరి ప్రస్తుతం ఎంపిగా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిస్థితి ఏమిటి? ఆయన్ను అసెంబ్లీకి పంపుతారా? లేక రాజ్యసభకు పంపే ఆవకాశం ఉందా? అనే చర్చలు జరుగుతున్నాయి. శ్రీనివాసరెడ్డి విషయంలోను కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకునే ఆవకాశం ఉంది. శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రికి సన్నిహితంగా మెలుగుతున్నారు. ఆయన రాజకీయభవిష్యత్‌పై కూడా కేసీఆర్ సీరియస్‌గానే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది. శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేగా పోటిచేసేందుకు సుముఖంగా ఉంటారా? లేదా? అనే ఆశక్తి నెలకొన్నది. అయితే రానున్న కాలంలో రాష్ట్రంలో కేటీఆర్ కీలకంగా వ్యవహరించే ఆవకాశం ఉన్నందున ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్, పొంగులేటి,శ్రీనివాసరెడ్డి , జలగం వెంకట్రావు లాంటి నేతలు కీలకంగా వ్యవహరించే ఆవకాశాలు ఉన్నాయి. దీంతో ఇప్పటి వరకు జిల్లా రాజకీయా లను తన కనుసైగలతో నడిపిన తుమ్మల పార్లమెంట్‌కు వెళ్ళితే జిల్లా రాజకీయాలపై ఆయన ప్రభావం తగ్గే ఆవకాశాలు ఉంది. కాని ఆయన పార్లమెంట్‌కు పోటిచేస్తే దాని ప్రభావం అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉంటుందని ఫలితంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టిఆర్‌యస్‌కు మంచి ఫలితాలు వస్తాయని రాజకీయ పండితులు అంచనగా . ఈ సారి ఖమ్మం జిల్లాలో కూడా అభ్యర్ధుల మార్పుపై కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఇద్దరు ముగ్గురు అభ్యర్ధులను మార్చే ఆవకాశం ఉందనే చర్చ జరుగుతుంది. దీంతో టిఆర్‌యస్‌లో కొనసాగుతున్న ఎమ్మెల్యేలు ఎవరికి వారు తమ భవిష్యత్‌పై మల్లగుల్లాలు పడుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తు తనదైన ముద్ర వేసిన తుమ్మల జాతీయ రహదారుల అనుమతుల కోసం నితిన్‌గడ్కరి లాంటి కేంద్ర క్యాబినెట్ మంత్రులతో నేరుగా సంబంధాలు ఉండటంతోపాటు ఉపరాష్ట్రపతిగా ఉన్న వెంకయ్యానాయుడు లాంటి వారితో తుమ్మలకు విడదీయరాని బంధం ఉంది. రాష్ట్రంలో తుమ్మలలో పాటు కడియం శ్రీహరి, ఈటల రాజేందర్ , తన్నీరు హరిష్‌రావు, పోచారం శ్రీనివాసరెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, తలసాని శ్రీనివాస యాదవ్‌ల పేర్లుకూడా పార్లమెంట్‌కు పోటి చేసే వాళ్ళ జాబితాలో ఉండటంతో గట్టి టీమ్‌నే కేసీఆర్ తన వెంట తీసుకుని పోయేందుకు సిద్దపడుతున్నట్లు తెలుస్తుంది.





పసుపు, కుంకుమ, రుణాలు పంపిణీ చేసిన సునీత


విజయవాడ, సూర్య బ్యూరో : కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో బుధవారం మహిళా శిశు సంక్షేమం, సెర్ప్ శాఖ మంత్రి పరిటాల సునీత, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఉన్నతాధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. తొలుత మంత్రి పరిటాల సునీత స్వర్గీయ ఎన్.టి.ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పెనమలూరు నియోజకవర్గం, పోరంకి లో మహిళా సంఘాలకు 3వ విడత చంద్రన్న పసుపు కుంకుమ క్రింద రూ.7.95 కోట్ల రుణాలను స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో కలిసి పంపిణీ చేసిన మంత్రి పరిటాల సునీత. డ్వాక్రా మహిళలకు 250 కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మంత్రి. మన కోడి కార్యక్రమంలో భాగంగా 60 యూనిట్ల కోళ్లను మహిళలకు అందజేసిన మంత్రి. అనంతరం మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఖాతాల్లో 3 వ విడతగా రెండు వేలు జమ చేస్తున్నామన్నారు. 3వ విడతగా ఒక్కొక్కరికీ 2 వేల చొప్పున రూ. 2021 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఇప్పటికే ప్రతి సభ్యురాలి ఖాతాలో రెండువిడతల్లో రూ.6 వేలు జమ చేశాం. ఇందుకోసం రూ.4862 కోట్లు ఖర్చు చేసామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 86 లక్షల డ్వాక్రా సంఘ సభ్యులకు మూడు విడతల్లో రూ.6883 కోట్లు రుణ మాఫీ చేశామన్నారు. మిగిలిన రూ.2 వేలను త్వరలో ఇస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 30 నెలల వడ్డీ మాఫీ క్రింద రూ.2514 కోట్లు ఖర్చు చేశామన్నారు. బ్యాంక్ లింకేజ్ ద్వారా గత మూడేళ్లలో రూ.32818 కోట్ల రుణాలిచ్చామన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ మహిళలను ఆదుకోవాలనే ఉద్దేశంతో సి.ఎం డ్వాక్రా రుణమాఫీ చేశారన్నారు.



హోదా మాకెందుకివ్వరు?



● రైతుల దయ వల్లే అమరావతిలో అసెంబ్లీ ● రాష్ట్రాన్ని కేంద్రం ఆదుకోవాలి ● రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీపడబోను ● న్యాయం కోసం ఎలా ముందుకెళ్లాలి? ఎలా పోరాడాలో అలా పోరాడాలి?



విజయవాడ సూర్య ప్రతినిధి: హోదా వేరే రాష్ట్రాలకు ఇచ్చినవ్పుడు మాకెందుకు ఇవ్వరు. ద్రవ్యలోటును ఎందుకు పరిష్కరించరు? రెండు పార్టీలు కలిసి పొత్తుపెట్టుకున్నాయంటే లాభం వస్తుందనే తప్ప ఇంకొకటి కాదు. కలిసుంటే ఇంకా ఎక్కువ లాభం వస్తుందని ఎన్నికలకంటే ముందే మేం బిజెపితో పొత్తు పెట్టుకున్నాం. మిత్రపక్ష ధర్మంగా వ్యవహరించాలి. ప్రజల్లో ఆవేదనను మనం గుర్తించాలి. మొన్న కేంద్ర బడ్జెట్‌లో చూశాక.. ఇక వీలు కాదు. అడగకపోతే ప్రజలు చరిత్రలో నన్ను క్షమించరనే బాధతోనే గట్టిగా అడిగాను. కేంద్రం తీరు సరిగ్గాలేదు. ఆవేశంతో ఏది పడితే అదిమాట్లాడొద్దని మా ఎంపీలకు చెప్పాను. సమస్యపై రాజీ వద్దు. గట్టిగా పోరాడుదాం. హుందాతనాన్ని ఎవరూ కోల్పోవద్దని ఎంపీలకు విజ్ఞప్తి చేశాను. మనకు న్యాయం జరిగిందా? లేదా? న్యాయం కోసం ఎలా ముందుకెళ్లాలి? ఎలా పోరాడాలో అలా పోరాడాలి? తెలుగువారి ఆత్మగౌరవం కోసం పెట్టిన పార్టీ టీడీపీ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని సూచించాను. మన హక్కుల కోసం పోరాడుతూనే కష్టపడి పనిచేద్దాం. అనుకున్న ప్రగతిని సాధించుకొని ముందుకెళ్దాం. విభజన సమయంలో బిజెపి ప్రధాని అభ్యర్థిగా ఉన్నప్పుడు మోదీ చాలా మాటలు చెప్పారు. వురుడుపోసితల్లిని చంపేశారని అన్నారు. తాము అధికారంలో ఉంటే తల్లీబిడ్డను బతికించేవాళ్లమన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వవద్దని 14వ ఆర్థిక సంఘం ఎక్కడా చెప్పలేదు. ఆంధ్రప్రదేశ్‌ది ప్రత్యేక పరిస్థితి. ఈ రోజు బిజెపి నేతలు రెండంకెల వద్ధిని ఆంధ్రప్రదేశ్ సాధించిందని, అందుకే కేంద్రం నుంచి నిధులు రావడంలేదని కొందరు మాట్లాడుతున్నారు. ఇదెక్కడి వాదన? రెండంకెల వద్ధి సాధించడం గర్వకారణం. జాతీయ పార్టీలు బాధ్యతతో మెలగాలి. ప్రజల మనోభావాలతో ఆడుకోవడం మంచిది కాదు. మంత్రి పదవుల కోసం మేం ప్రధానిని అడగలేదు. రాష్ట్రానికి అన్యాయం జరిగింది కాబట్టి న్యాయం చేయాలని అడుగుతున్నాం" అని చంద్రబాబు అన్నాడు.

హేతుబద్ధత లేకుండా విభజించారు

నూతన అసెంబ్లీలో రెండోసారి సమావేశాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చంద్రబాబు సభలో ప్రసంగించారు. రైతుల దయ వల్లే అమరావతిలో అసెంబ్లీ నిర్వహించుకుంటున్నామని. రూ.40 వేల కోట్ల విలువైన 34వేల ఎకరాల భూమిని ఇచ్చిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. తమిళనాడు నుంచి విడిపోయాక తెలంగాణతో కలిసి ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. 50 ఏళ్లలో అభివ ద్ధి అంతా అక్కడే కేంద్రీక తమైంది. తప్పనిసరి పరిస్థితుల్లో విభజన జరిగిన తర్వాత కట్టుబట్టలతో ఇక్కడికి వచ్చాం. నేను ముఖ్యమంత్రి అయిన మూడు నెలల్లోనే హుద్‌హుద్ తుపాను రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. తొలినాళ్లలో ఏం చేయాలో ఎలా చేయాలో తెలియని పరిస్థితి. రాష్ట్రాభివ ద్ధి కోసం రాత్రింబ వళ్లు కష్టపడుతున్నాం. 2014-15లో 9.2 వద్ధి సాధిస్తే, 2017-18లో 11.22 వృద్ధి సాధించాం. లక్ష్యాలు సాధించాలంటే 12శాతం వ ద్ధి సాధించాల్సి ఉంది. రాష్ట్రాభివద్ధికి ఏడు మిషన్లు, ఐదు గ్రిడ్లు నిర్దేశించుకున్నాం. నవనిర్మాణ దీక్ష స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం. విభజన సమస్యల నుంచి ఇప్పుడిప్పుడే బయట పడు తున్నాం. అప్పుల విభజన జనాభా ప్రకారం, ఆస్తుల విభజన భౌగోళికంగానూ పంచారు. హేతుబద్ధత లేని విభజన వల్ల ఎన్నో సమస్యలు వచ్చాయి. రాజధాని లేకుండా తప్పనిసరి పరిస్థితుల్లో ఇక్కడికి వచ్చాం. ఎన్నికలకు ముందు బిజెపితో పొత్తు పెట్టుకున్నాం. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడంతోనే బిజెపి పొత్తుకు ముందుకెళ్లాం. ఆంధ్రపదేశ్ విభజన హేతుబద్ధత లేకుండా విభజించారు. విభజన సమయంలో ఆంధ్రా ప్రజల మనోభావాలను కాంగ్రెస్ పార్టీ దెబ్బతీసింది. అందువల్లే ఆ పార్టీకి రాష్ట్రంలో ఒక్క స్థానం గెలవలేకపోయింది.

పదేళ్లు హోదా అన్నారు.. ఇప్పుడెందుకివ్వరు?

రాష్ట్రవిభజన సమయంలో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు పదేళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించిన భాజపా ఇప్పుడెందుకు ఇవ్వడంలేదని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. 14వ ఆర్థిక సంఘం వద్దని చెప్పినందువల్లే ఎవరికీ ప్రత్యేకహోదా ఇవ్వడంలేదని ఇప్పుడు బిజెపి అంటోందని, అలాంటప్పుడు ప్రస్తుతం హోదా కింద ఇప్పుడు ఏయే రాష్ట్రాలకు ఎంతమేర నిధులు, సౌకర్యాలు కల్పిస్తున్నారో అవన్నీ ఆంధ్రప్రదేశ్‌కు తప్పకుండా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన అసెంబ్లీలో రాష్ట్ర విభజన హామీలపై కీలక ప్రసంగం చేశారు. "రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీపడబోను. రాష్ట్ర ప్రయోజనాల కోసమే టీడీపీ, బీజెపి కలిశాయి. పారిశ్రామిక ప్రోత్సాహకాలు మాకు ఇవ్వాలని అడిగాను. ముందుగానే లాలూచీ పడినట్టు మాట్లాడితే మ్రాం సరికాదు. ప్రత్యేక హోదా ఆంధ్రప్రదేశ్ హక్కు అని ప్రజలు భావిస్తున్నారు. రాష్ట్రాన్ని కేంద్రం ఆదుకోవాలని కోరుతున్నారు. అంతా దానికోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. ఆ రోజు ఏమ్కెతే చెప్పారో అవన్నీ ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్గ చేస్తున్నా. హోదా అనేది ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కు. దాన్ని గౌరవించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. విభజన సమయంలో బిజెపి ఆంధ్రప్రదేశ్‌కు పదేళ్లపాటు హోదా ఇస్తామని ప్రకటించింది. ఈ మేరకు ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ప్రకటించింది. పారిశ్రామికంగా ప్రోత్సాహం కల్పించేందుకు పన్ను రాయితీలు.. రాయలసీమ, ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతాలకు బుందేల్‌ఖండ్గ తరహాలో ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారు. దాన్ని మీకు గుర్తుచేస్తున్నా. మీరు(భాజపా) దాన్నుంచి తప్పించుకోలేరు. మీరు దిల్లీకి వెళ్లి మాట్లాడితే అంతా హర్షిస్తాం. అలాకాకుండా భాజపా నేతలు మాపై ఎదురుదాడి చేస్తే మ్రాం ప్రజలు వూరుకోరు. నేను 29 సార్లు దిల్లీకి వెళ్లాను. అందరినీ కలిశాను. పదేపదే విజ్ఞప్తి చేశాను. మా మత్రులను, అధికారులను, ఎంపీలను పంపాను. ప్రత్యేకహోదా ఇవ్వరు, నిధులు ఇవ్వరంటే చాలామంది ఆందోళన చెందారు. భయభ్రాంతులకు గురయ్యారు. ఆ సమయంలో ప్రధానికి ఫోన్‌చేసి ఇక్కడి పరిస్థితిని వివరిస్తే.. ఆయన రమ్మన్నారు. దిల్లీకి వెళ్లాం. నీతిఆయోగ్‌ను పిలిచి చెబితే అన్నీ వివరించాం. పోలవరం ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తే అనుకున్న సమయానికి పూర్తవుతుందని భావించి రాష్ట్రానికి ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫారసు చేసింది. రాష్ట్రానికి జీవనాడి ప్రాజెక్టు అది. ఇప్పటివరకు పోలవరం కోసం 13,054 కోట్లు ఖర్చుపెట్టాం. కేంద్రం దీనికోసం రూ.5,349.70 కోట్లు ఇచ్చింది. మనం ఖర్చుపెట్టిన దాంట్లో ఇంకా రూ.2568 కోట్లు రావాల్సి ఉంది. రూ.4,932 కోట్లకు లెక్కలను పోలవరం అథారిటీ ద్వారా కేంద్రానికి పంపాం. పోలవరం అథారిటీకి ఎప్పటికప్పుడు వివరాలు ఇస్తున్నాం. ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనైనా పూర్తి చేసుకోవాలి.

ఎంపీ మురళీమోహన్‌ను చుట్టుముట్టారు




న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : ఎంపీ మురళీ మోహన్‌ను ప్రత్యేక హోదా సాధన సమితి సభ్యులు అడ్డుకున్నారు. ప్రత్యేక హోదా కోసం చిత్తశుద్ధితో పోరాటం చేయాలని డిమాండ్గ చేశారు. ఎంపీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్గ చేశారు. మరోవైపు ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్గ చేస్తూ ప్రత్యేక హోదా సాధన సమితి ఢిల్లీలో పోరాటాన్ని ఉధ తం చేసింది. రెండు రోజులుగా ఆందోళన చేస్తున్న సమితి సభ్యులు మూడో రోజు పార్లమెంటు ముట్టడికి యత్నించారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు.

వైసీపీ రాజ్యసభ అభ్యర్థిగా 'వేమిరెడ్డి' నామినేషన్



అమరావతి, సూర్య బ్యూరో : వైసీపీ రాజ్యసభ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె. సత్యనారాయణకు వేమిరెడ్డి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఆయన వెంట వైసీపీ ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆళ్ల రామకష్ణారెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులున్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి అనుబంధంగా ఆయన సతీమణి ప్రశాంతిరెడ్డి కూడా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఒక హీరో అని ఆయన అడుగుజాడల్లో జగన్ నడుస్తున్నాడన్నారు. జగన్ 125 సంవత్సరాల కాంగ్రెస్ తో, 40 సంవత్సరాల టీడీపీ తో పోరాటం చేస్తున్నాడని, జగన్ లాంటి నాయకత్వ లక్షణాలు ఏ నాయకుడికి లేవన్నారు. రాజశేఖర్ రెడ్డికి, విజయమ్మకి జగన్ లాంటి కొడుకు పుట్టటం వాళ్ళ అదష్టంమని, జగన్ కోసం తాను ఒక సైనికుడుగా పని చేస్తానని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమంలో నెల్లూరు నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఏదో ఒకటి ఇవ్వటం కాదు మేము అడిగింది ఇవ్వాలి: యనమల



అమరావతి, సూర్య బ్యూరో : ఏపీలో ఇంత ఆందోళన జరుగుతున్నా కూడా ఆర్థికశాఖ అధికారులను కూర్చోపెట్టి సమస్యను ఓ కొలిక్కి తీసుకువచ్చే వాతావరణం కేంద్రంలో లేదని మంత్రి యనమల రామక ష్ణుడు అన్నారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధానంగా మూడు అంశాలపై తాము పట్టుబడుతున్నామని అందులో ప్రత్యేక హోదా మొదటి డిమాండ్ అని అన్నారు. అయితే ప్రత్యేక హోదా కుదరదు అని కేంద్రం అంటోందని చెప్పారు. 2017 నీతి ఆయోగ్ నిబంధనల ప్రకారం పారిశ్రామిక రాయితీ ఇస్తున్న 11 రాష్ట్రాల జాబితాలో చేర్చమన్నా పరిశీలిస్తామని చెబుతున్నారని అన్నారు. ఆర్థిక లోటు భర్తీపైనా అదేవిధంగా చెబుతున్నారని వ్యాఖ్యానించారు. కేంద్రం ఏదో ఒకటి ఇస్తామనటం వేరు తాము అడిగింది ఇవ్వడం వేరని యనమల అన్నారు.

రూ.12,440 కోట్ల పనులకు యూసీలు పంపలేదు: బీజేపీ

అమరావతి, సూర్య బ్యూరో : కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన రూ. 12,440 కోట్ల విలువైన పనులకు ఇంతవరకు యుటిలైజేషన్ సర్టిఫికెట్(యూసీ)లు పంపలేదని బీజేపీ నేతలు పేర్కొన్నారు. బుధవారం అమరావతిలో బీజేపీ మత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీలో ప్రస్తావించాల్సిన అంశాలపై చర్చ జరిగింది. అలాగే అసెంబ్లీలో ప్రస్తావించాల్సిన అంశాలపై కూడా చర్చిస్తున్నారు. కాగా కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి నాలుగేళ్ళలో ఇచ్చిన నిధులపై బీజేపీ నోట్ తయారు చేసింది.

త్వరలోనే రైల్వేజోన్ వస్తుంది : విష్ణుకుమార్ రాజు

● రాష్ట్రానికి మేలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా
● మా కార్యాలయం లోపల ఎన్ని యాంగిల్స్ ఉన్నాయో'



అమరావతి, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని గతంలో బిజెపీ మేనిఫెస్టోలో పెట్టిందని, అలాగే రాజ్యసభలో కూడా ఆ రోజు అడిగామని అన్నారు బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు. సీఎం చంద్రబాబు ప్రసంగం అనంతరం ఆయన మాట్లాడారు. 14వ ఆర్థిక సంఘం సూచనల ప్రకారం హోదాను ఏ రాష్ట్రాలకు ఇవ్వడానికి అవకాశంలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అందువల్లే హోదాకు బదులుగా ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామన్నారు. రాష్ట్రానికి మేలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దీనిలో ఎలాంటి మార్పులేదన్నారు. రాష్ట్రానికేదో అన్యాయం జరిగిపోయిందనుకోవాల్సిన అవసరం లేదని, రైల్వేజోన్ త్వరలోనే వస్తుందని భావిస్తున్నట్టు చెప్పారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలన్నీ పదేళ్లలో పూర్తిచేయాల్సి ఉండగా మూడున్నరేళ్లలో మెజార్టీ అంశాలు ఇప్పటికే పూర్తిచేసినట్టు చెప్పారు. ఇచ్చిందాన్ని కూడా అంగీకరించాల్సిన అవసరంఉందన్నారు. పోలవరానికి సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో లేవని తనకు తెలిసిన సమాచారమని, బిల్లులన్నీ సరిగ్గా కేంద్రానికి చేరి ఉంటే ఆ నివేదికలు ఇస్తే దిల్లీకి వెళ్లి తాను నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తానన్నారు.

ఏపీకి చంద్రబాబు అదష్టం : విభజన తర్వాత ఆంధ్ర రాష్ట్రానికి ఏదన్నా అదష్టం వచ్చిందంటే అది కేవలం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అవడమేనని బీజేపీ శాసనసభా పక్ష నేత విష్ణు కుమార్ రాజు కొనియాడారు. ప్రతిపక్ష పార్టీ ఏ విధంగా ప్రవర్తిస్తుందో అందరికీ తెలిసిందేనని, చట్ట సభలకు వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరిస్తారని ప్రజలు ఎన్నుకుంటే పాదయాత్రలు చేస్తూ, కొంతమంది ఇళ్లల్లో మరికొంతమంది, ఎవరో చెప్పిన దానికి కట్టుబడి, మనసు చంపుకుని కొంత మంది ఎమ్మెల్యేలు ఉన్నారని ఆయన అన్నారు. అసెంబ్లీకి రావాలని ఉన్నా.. నాయకుడి మాట జవదాటకూడదనే ఉద్దేశంతో వారు రాలేకపోతున్నారని విష్ణు కుమార్ రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు.

నారా లోకేష్ , విష్ణుకుమార్ రాజు మధ్య ఆసక్తికర చర్చ : వెలగపూడి, సూర్య బ్యూరో : రాష్ట్ర మంత్రి నారా లోకేష్, బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు మధ్య బుధవారం అసెంబ్లీ లాబీల్లో ఆసక్తికర చర్చ జరిగింది. శాసనమండలికి వెళ్తున్న లోకేష్‌ను విష్ణుకుమార్ రాజు ఆపి బీజేపీ ఎల్పీ కార్యాలయానికి తీసుకెళ్లారు. అనంతరం 'చూడండి, మా కార్యాలయం లోపల ఎన్ని యాంగిల్స్




ఉన్నాయో' అన్నారు. అలాగే మా కార్యాలయం వాస్తు బాగోలేదన్న విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. దీనిపై లోకేష్ మాట్లాడుతూ ఈ కార్యాలయం సరిపోకపోతే నా కార్యాలయాన్ని వాడుకోండి. నేను బీజేపీ ఎల్పీ కార్యాలయం వాడుకుంటానని అన్నారు. దీనికి వద్దు సార్ మీరు మత్రులు, మీరు మా కార్యాలయంలో ఎలా వుంటారని విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.

రైతు వేషంలో పార్లమెంటుకు.. ఎంపీ శివప్రసాద్ వినూత్న నిరసన



న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్‌కు కేంద్రం చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ చిత్తూరు ఎంపీ శివప్రసాద్ వినూత్న నిరసన చేపట్టారు. రైతు వేషధారణలో పార్లమెంటుకు వచ్చిన ఆయన్ని ఇతర రాష్ట్రాలకు చెందిన పలువురు ఎంపీలు పలకరించారు. మోదీ గారు ఎక్కడుంటారండీ.. అంటూ ఆయన పలువురు ఎంపీలను అమాయకంగా అడుగుతూ నిరసన తెలిపారు. అమరావతి శంకుస్థాపన వచ్చిన ప్రధాని మట్టి, నీరు ఇచ్చారని, ఇప్పుడవి ఆయనకే తిరిగిచ్చేస్తామని చెప్పారు. శివప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం అమరావతి శంకుస్థాపనకు వచ్చినప్పుడు ప్రధాని మోదీ వేల కోట్ల రూపాయలు ప్రకటిస్తామరేమో అని ఆశపడ్డాం. కానీ ఆయన మట్టి, నీరు ఇచ్చి చేతులు దులుపుకున్నాం. సరేలే మిత్రపక్షంగా ఉన్నాం కదా ఏమైనా మేలు చేయకపోరా? అని ఎదురుచూశాం. కానీ కేంద్రం మమ్మల్ని పట్టించుకోవడం లేదు. అందుకే ఆయనిచ్చిన మట్టి, నీరు ఆయనకే తిరిగిచ్చేస్తాం. ఒకవేళ ఆయన తీసుకోకపోతే పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద పెట్టేస్తాం' అని తెలిపారు.


చంద్రబాబును కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ బండారు హనుమంతరావు



విజయవాడ, సూర్య బ్యూరో : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును జిల్లా గ్రంథాలయ చైర్మన్ బండారు హనుమంతరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

దేశంలో నేనే తొలిస్థానంలో ఉన్నా

● బీజేపీ డిమాండ్‌తోనే ఏపీకి ప్రత్యేక హోదా ● ఉమ్మడి ఏపీలో కేంద్రాన్ని ఎప్పుడూ నిధులు అడగలేదని, ఇప్పుడు కష్టాల్లో ఉన్నాం ● నీతి ఆయోగ్ చెప్పడం వల్లే పోలవరం బాధ్యతను రాష్ట్రానికి అప్పగించార



(వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి) : ఏపీ హక్కుల సాధనలోఎక్కడా రాజీపడలేదని, లాలూచీ రాజకీయాలు ఎప్పుడూ చేయలేదని సీఎం చంద్రబాబు చెప్పారు. తనపై ఎలాంటి కేసులు లేవని, నిప్పులా బతికానని ఆయన చెప్పుకొచ్చారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, దేశంలో సీనియర్ నేతల్లో తొలిస్థానంలో ఉన్నానని ఆయన తెలిపారు. సమాఖ్య స్ఫూర్తికి కట్టుబడి ఉన్నానని మరోసారి స్పష్టం చేశారు. ఉమ్మడి ఏపీలో కేంద్రాన్ని ఎప్పుడూ నిధులు అడగలేదని, ఇప్పుడు కష్టాల్లో ఉన్నాం కాబట్టే సహకరించాలని కోరుతున్నామన్నారు. సంపద స ష్టించే రాష్ట్రాలను ఆదుకోవాలని, కేంద్రం నిధులు ఇవ్వలేదని అభివ ద్ధి ఆగదన్నారు. కేంద్రం సాయం చేయలేదని... చెప్పడానికి సిద్ధంగా లేనని చంద్రబాబు చెప్పారు. జాతీయ సగటు కన్నా ఎక్కువ వ ద్ధిరేటు సాధిస్తున్నామన్నారు. రాయలసీమలో ఎప్పుడూ జరగనంత అభివ ద్ధిని చేసి చూపామని, కొంతమంది ప్రాంతీయ విద్వేషాలను రగిలించాలని చూస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు.

ఖర్చులను తగ్గించుకుని పెన్షన్లు ఇస్తున్నాం

పెన్షన్ నిధులను లోటుబడ్జెట్‌లో చేర్చారని అంటున్నారని, ప్రభుత్వ ఖర్చులను తగ్గించుకుని పెన్షన్లు ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. బుధవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ఆయన మాట్లాడుతూ పెన్షన్, రుణమాఫీ నిధులను రెవెన్యూలోటులో చేర్చలేదని అన్నారు. పోలవరం కోసం ఏడు మండలాలను ఏపీలో కలిపినందుకు ఎన్నోసార్లు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపానని సీఎం తెలిపారు. నీతి ఆయోగ్ చెప్పడం వల్లే పోలవరం బాధ్యతను రాష్ట్రానికి అప్పగించారని చంద్రబాబు అన్నారు. యూసీలు ఇవ్వలేదని కేంద్రం లీకులు ఇచ్చిందని, పోలవరం కోసం ఖర్చు చేసిన రూ. 4900 కోట్లకు యూసీలను పంపామని ఆయన చెప్పారు. పోలవరం భూసేకరణకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని కేంద్రానికి పంపామని, 1-5-2014 తర్వాత పోలవరం ఖర్చంతా భరిస్తామని కేంద్రం ప్రకటించిందని, రాజధాని నిర్మాణానికి రూ. 1500 కోట్లు ఇచ్చారని, యూసీలు పంపినట్లు చంద్రబాబు చెప్పారు. వెనుక బడిన ప్రాంతాలకు ఇచ్చిన నిధులకు యూసీలు పంపామని సీఎం వెల్లడించారు. ఏపీకి విభజన సమయంలో రాజ్యసభలో జరిగిన ఓ సన్నివేశాన్ని సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రస్తావించారు. ఏపీకి ఐదు సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ రాజ్యసభలో చెబుతుండగా దానికి అడ్డుపడిన వెంకయ్యనాయుడు ఐదేళ్లు కాదు, పది సంవత్సరాలు ఏపీకి ప్రత్యేక హోదా కావాలని పట్టుబట్టిన విషయం తెలిసిందే. అప్పుడు రాజ్యసభలో జరిగిన చర్చను సీఎం చంద్రబాబు బుధవారం అసెంబ్లీలో గుర్తు చేశారు. విభజన సమయంలో బీజేపీ డిమాండ్గ చేయడంతో ప్రత్యేక హోదా ఇస్తామని రాజ్యసభలో నాటి ప్రధాని హామీ ఇచ్చారని తెలిపారు. బీజేపీ న్యాయం చేస్తుందనే పొత్తుపెట్టుకున్నామని, విభజన సమస్యలు చాలా వరకు పరిష్కారం కాలేదని ఆరోపించారు. ఆస్తులను ప్రాంతాలవారీగా, అప్పులను జనాభా ప్రాతిపదికన పంచారని, ఏపీకి రాజధాని లేదని, విద్యాసంస్థలు లేవని చెప్పారు. హేతుబద్ధత లేకుండా రాష్ట్రాన్ని విభజించిన కాంగ్రెస్‌ను, ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. ఏ రాష్ట్రానికి హోదా ఇవ్వడం లేదని బీజేపీ నేతలు అంటున్నారని, ఆ పేరు లేకుండా 11 రాష్ట్రాలకు రాయితీలు ఇచ్చారని దుయ్యబట్టారు. ఏపీకి ఎందుకు సాయం చేయడం లేదని, ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామన్నారని, ప్యాకేజీ రూపంలోనైనా ఏపీకి సాయం చేయాలి కదా అని కేంద్రాన్ని చంద్రబాబు ప్రశ్నించారు. ప్రత్యేక హోదా విష యంలో ఎక్కడా రాజీపడలేదని, పారిశ్రామిక రాయితీలు ఇవ్వాలని మొదటి నుంచి కోరుతున్నామని, ప్రత్యేక హోదా ఏపీ హక్కని చంద్రబాబు స్పష్టం చేశారు.

పేరు లేకుండా 11 రాష్ట్రాలకు రాయితీలు

ఏ రాష్ట్రానికి హోదా ఇవ్వడం లేదని బీజేపీ నేతలు అంటున్నారని, ఆ పేరు లేకుండా 11 రాష్ట్రాలకు రాయితీలు ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఏపీకి ఎందుకు సాయం చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. బుధవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామన్నారని, ప్యాకేజీ రూపంలోనైనా ఏపీకి సాయం చేయాలి కదా? అని ఆయన అన్నారు. ప్రత్యేక హోదా విషయంలో ఎక్కడా రాజీపడలేదని, పారిశ్రామిక రాయితీలు ఇవ్వాలని మొదటి నుంచి కోరుతున్నామని, ప్రత్యేక హోదా ఏపీ హక్కని చంద్రబాబు స్పష్టం చేశారు. హోదా రాదని ప్రజలు ఆందోళనకు గురయ్యారని, ఆత్మహత్యలు జరుగుతాయని ప్రధానికి ఫోన్ చేశానని చంద్రబాబు చెప్పారు. కొంత మంది సూసైడ్గ నోట్లు కూడా రాసిపెట్టుకున్నారని ఆయన తెలిపారు.హోదాతో సమానంగా ఆర్థికసాయం చేస్తామని కేంద్ర ఆర్థికమంత్రి జైట్లీ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నామని, ప్యాకేజీ కింద నిధులు ఇంత వరకు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాబార్డ్ లేదా హడ్కో ద్వారా ఇప్పించాలని ఎప్పటి నుంచో కోరుతున్నామని, పదేళ్లపాటు హోదా ఇస్తామని బీజేపీ మేనిఫెస్టోలో ప్రకటించిందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. వెనుకబడిన ప్రాంతాలకు బుందేల్‌ఖండ్గ తరహాలో నిధులు ఇస్తామన్నారని, అయినా నిధులు విడుదల చేయలేదని ఆయన అన్నారు. బీజేపీ నేతలు తనపై ఎదురు దాడి చేయాలని చూస్తే ప్రజలు క్షమించరని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఆర్థికలోటు భర్తీ చేస్తామని బీజేపీ మేనిఫెస్టోలో ప్రకటించిందని, 16వేల కోట్ల ఆర్థికలోటు ఉందని కేంద్రానికి నివేదిక పంపామని చంద్రబాబు తెలిపారు. ఇప్పటి వరకు రూ. 3900 కోట్లు మ్రామే ఇచ్చారని, కాగ్ ఇచ్చిన లెక్కలు సరిగా లేవని సాకుగా చూపుతున్నారని ఆయన విమర్శించారు. మొదటి సంవత్సరం ఆర్థికలోటును ఇప్పటి వరకు భర్తీ చేయలేదని, ఆర్థికలోటును భర్తీ చేయాల్సిన నైతిక బాధ్యత కేంద్రంపై ఉందని ఆయన అన్నారు.

మహిళలూ మహారాణులు





సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ప్రపంచవ్యాప్తంగా మహిళలు రాణించడం ఆరంభమైంది చాలా రంగాల్లో పురుషులను అధిగమించడం ఈ శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా గమనించవచ్చు. దేశాధ్యక్షులుగా ప్రధానులుగా బాధ్యతలు స్వీకరించిన మహిళలు అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. పురుషులను హక్కులకోసం ఒకనాడు అడిగిన మహిళలే, నేడు వారికి ఉపాధినిస్తున్నారు. నేడు పురుషులతో పోటీ పడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు. వ్యవసాయం, వ్యాపారం, ఉద్యోగం ఇప్పుడు అన్నింటా పురుషులని మించిన పాత్ర పోషిస్తున్నారు. మహిళలు దినదినాభివృద్ధి చెందుతున్నా తగిన రక్షణ చట్టాల అమలు ఆందోళన కలిగిస్తోంది. అగ్రభాగాన నిలచిన ఎందరో మహిళలు మనకి చరిత్రలో దర్శనమిస్తారు. వారిలో కొందరి గురించి....

మార్గరేట్ థాచర్

రాజకీయాల్లో మీరు ఏవైనా కోరుకుంటే ఒక మనిషిని అడగండి. మీరు ఏదైనా చేయాలనుకుంటే ఒక మహిళను అడగండి అంటూ బ్రిటన్ రాజకీయాలలోకి వచ్చిన మార్గరేట్ థాచర్ బ్రిటన్ మొట్టమొదటి మహిళా ప్రధానిడి ఉవొడొన రసాయన శాస్త్ర పరిశోధకురాలిగా, బారిసర్‌గా పనిచేసి,1953లో ఆ దేశ చట్ట సభ హౌజ్ ఆఫ్ కామన్స్‌కు ఎన్నికైంది. అప్పటి ప్రుభుత్వాలలో వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించింది. ఆమె ప్రధాని అయ్యాక బ్రిటన్ ఆర్థికంగా నిలదొక్కుకోవటంతో పాటు ప్రజలకు అందాల్సిన ఫలితాలు అందేందుకు కృషి చేసారామె. ఈక్రమంలో ఆమె ప్రవేశపెట్టిన ప్రభుత్వరంగ సంస్కరణలు అరుదైన ఫలితాలు ఇచ్చింది. నేటికీ ఆ సంస్కరణలోని అంశాలను ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందాయి,. ఇవి నేటికీ పలు దేశాల్లో అమల్లో ఉండటం విశేషం. ఆమెను విమర్శించిన పార్టీలు సైతం తాము అధికారంలోకి రాగానే వాటిని కొనసాగించారంటే అవి అందించిన ఫలితాలేపాటివో అర్థం చేసుకోవచ్చు.

ఇందిరాగాంధీ

20వ శతాబ్దపు విశ్వవిఖ్యాత మహిళగా ఇందిరాగాంధీ భార త ప్రధానిగా రెండు విడుతలుగా బాధ్యతలు నిర్వహించారు. భారత దేశ ఏకైక మహిళా ప్రధాని కూడా ఆమె కావటం విశే షం. 1966లో లాల్ బహదూర్ శాస్త్రి మరణాంతరం గుల్జారీ లాల్ నంద 13 రోజులు ఆపద్ధర్మ ప్రధానిగా చేశారు, ఆ తర్వాత ఇందిరాగాంధీ ప్రధానిగా భాధ్యతలు స్వీకరించారు. 1984లో స్వీయ రక్షకుల చేతిలోనే దారుణ హత్యకు గురైన ఆమె గొప్ప రాజనీతిజ్ఞు రాలిగా ప్రపంచవ్యాప్త మన్ననలను పొందారు. బంగ్లాదేశ్ విమోచనలో ఆమె పోషించిన కీలక భూమికతో ఆమె అపరదుర్గగా ప్రతిపక్షాల మెప్పును కూడా పొందింది.

సిరిమావో బండారు నాయకే




ప్రపంచంలోనే తొలిసారి ఒక మహిళ శ్రీ లంక ప్రధానమంత్రిగా అధికారం చేపట్టి అంతర్జాతీయంగా సంచలనం కలిగించింది. ఆమే సిరిమావో బండారు నాయకే. 1960లో ఆమె శ్రీలంక ఫ్రీడం పార్టీ తరవున పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించి, శ్రీలంక దేశానికి 7వ, 9వ, 15వ ప్రధానిగా మూడుసార్లు బాధ్యతలు చేపట్టి రికార్డు సృష్టించారు. సిరిమావో పరిపాలన కాలంలో చేపట్టిన సంస్కరణల కారణంగా అనేక దేశాలకు శ్రీలంక దగ్గరైంది. పాలనా కాలంలో ఈమె సింహళ భాషను శ్రీలంక జాతీయ భాషగా చేశారు. 1970లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించాక సిలోన్‌గా పిలిచేదేశాన్ని శ్రీలంకగా నామకరణం చేసి. దేశంలో వేర్పాటువాదాన్ని ధీటుగా అణచివేశారు.

ఏపిలో భారీ పెట్టుబడులు

రిలయన్స్ ఆంధ్రప్రదేశ్ లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది వ్యవసాయంతోపాటు ఎలక్ట్రానిక్స్ రంగంలో ఈ సంస్థ పెట్టుబడు లు పెట్టనుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ ఇటీవల అమరావతిలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో పలు అంశా లపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఏపీ సచివాలయంలో అమలు చేస్తున్న రియల్‌టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) సెంటర్‌ను అంబానీ సంద ర్శించారు. దీని పని తీరును చంద్రబాబు స్వయంగా ముఖేష్ అంబానీకి వివరించారు. రిలయన్స్ ప్రాథమికంగా అంగీకరించిన దాని ప్రకారం తిరు పతిలో 150ఎకరాల్లో ఎలక్ట్రానిక్స్ పార్కు ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇందులో ఏటా కోటి జియో సెల్‌ఫోన్లు తయారు చేస్తారు. జియో ఫోన్లు, చిప్ డిజైన్, బ్యాటరీలు, సెట్‌టాప్ బాక్సల

గోల్డా మీర్



ఇజ్రాయిల్ దేశం వ్యవస్థాపకుల్లో ఒకరైన గోల్డా మీర్, మొదట్లో ఉపాధ్యాయురాలిగాపనిచేస్తూ, భర్తతో పాటు ఉద్యమంలోపాల్గొనేది. 1948లో ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వంలోమంత్రిగా చేరి, దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సోవియట్ యూనియన్‌లో ఇజ్రాయిల్ రాయబారిగా గోల్డా మీర్‌ను నియమించింది ప్రభుత్వం. దరిమిలా దేశానికి తిరిగొచ్చిన ఆమె లేబర్ పార్టీ జనరల్ సెక్రటరీగా ఉండగా, అప్పటి ప్రధాని హఠాన్మరణంతో, తన డెభ్భైయవ ఏట, 1969లో ఇజ్రాయిల్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి, ఐదేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగింది. 1978లో చనిపోయా రు.

బెనజీర్ భుట్టో



జుల్ఫికర్ అలీ భుట్టో కూతురు బెనజీర్ భుట్టో, తండ్రి మరణానం తరం ఆతని వారసురాలిగా, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ నాయకత్వా న్ని చేపట్టిన ఆమె1988-90, 1993-96 మధ్యకాలంలో రెండు పర్యాయాలు పాకిస్థాన్ ప్రధానిగా పనిచేసారు. ప్రపంచంలోని ఓ ముస్లిం దేశానికి నాయకత్వం వహించిన తొలి మహిళగా బెనజీర్ ఆ ఖ్యాతి దక్కించుకున్నారు. హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాల్లో చదువుకున్న సమయంలోనే ఆమె ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌కు నాయకత్వం వహించిన తొలి ఆసియన్ మహిళగా నిలిచారు. ఆమె తండ్రి ప్రభుత్వాన్ని కూలదోసిన 1977 నాటి సైనిక తిరుగుబాటు తర్వాత కుటుంబ సభ్యులతో సహా బెనజీర్ పలుమార్లు గృహనిర్బంధంలో జీవించాల్సి వచ్చింది. 1979లో ఆమె తండ్రిని ఉరి తీశాక బెనజీర్, తన తల్లి నుస్రత్‌తో కలిసి గృహనిర్బంధంలో నుంచే ప్రజాస్వామ్యాన్ని పున: స్థాపించేందుకు ఉద్యమానికి నాయకత్వం వహించారు. 1984లో బెనజీర్ కుటుంబంతో పాటుగా లండన్ ప్రవాసం వెళ్ళి 1988 వరకూ అక్కడే జీవించారు. తిరిగి వచ్చాకా బెనజీర్ పీపుల్స్ పార్టీని 1988 పాకిస్తాన్ సాధారణ ఎన్నికల్లో గెలువు వైపు నడిపించారు. 1995 నాటి సైనిక తిరుగుబాటును తట్టుకుని నిలబడినా అవినీతి కారణంగా చూపి ఆమె ప్రభుత్వాన్ని అధ్యక్షుడు రద్దుచేయడం జరిగింది. 2008లో జరిగిన దాడిలో ఆమె దుర్మరణం చెందారు.

నేడు అంతర్జాతీయ మహిళాదినోత్సవం



మల్లికా శ్రీనివాసన్

మల్లికా శ్రీనివాసన్ నేడు బడా పారిశ్రామికవేత్త, రూ.7000 కోట్లకు అధిపతి అంటే ఆశ్చర్యం కలగక మానదు. కాలేజ్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ మార్కెటింగ్ అండ్ అడ్వర్టయిజింగ్‌లో దేశంలోనే మొదటిసారి కులపతి గోల్డ్‌మెడల్ అందుకున్న ఆమె,. మద్రాస్ యూనివర్సిటీ నుంచి ఎం.ఎ. ఎకానమిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే ఆల్ఫాబీటా గామా సొసైటీ సభ్యురాలిగా గ్రాడ్యుయేషన్, ఆ తర్వాత అమెరికాలో ప్రతిష్టాత్మక పెన్సిల్వేనియాలోని వార్టన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి ఎంబిఎ పూర్తి చేశారు. 1986లో మల్లికా తమ కుటుంబ వ్యాపారంలో చేరాలని భావించి అలా టఫే జనరల్ మేనేజర్‌గా కంపెనీలో అడుగుపెట్టారు. ట్రాక్టర్స్ ప్రపంచ మార్కెట్‌లో టఫే తీవ్ర పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. మల్లికా శ్రీనివాసన్ దాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనగలిగారు. తన మూడు పదుల అనుభవంలో సంస్థను ప్రపంచపు 3వ అతిపెద్ద ట్రాక్టర్ తయారీదారుగా తీర్చిదిద్దారు. ప్రపంచంలో అత్యధిక ట్రాక్టర్లను ఎగుమతి చేయడంలోనూ, ప్రపంచంలోనే అత్యంత లాభదాయకమైన ట్రాక్టర్ తయారీదారుగాను టఫేను ప్రపంచపటం మీద నిలిపారు. అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్న మల్లికా అత్యంత ధైర్యమైన నిర్ణయాలతో సంస్థను ఉన్నత స్థితికి చేర్చారు. మహీంద్రా ట్రాక్టర్ల తరువాత భారతదేశంలో అతిపెద్ద ట్రాక్టర్ సంస్థగా నిలిచిందంటే అంతా ఆమె చలువే అనటంలో సందేహం లేదు. బిజినెస్ టుడే నుండి మోస్ట్ పవర్‌ఫుల్ ఉమన్ ఆఫ్ ఇండియా, ఫోర్బ్స్ ఆసియా నుంచి 50 మంది పవర్ బిజినెస్ ఉమన్స్, ఇండియా లీడర్‌షిఫ్ అవార్డు వంటి పలు అవార్డులతో పాటు భారత ప్రభుత్వం నుండి 2014లో ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు.



అవానీ చతుర్వేది

ఫైటర్ జెట్ మిగ్-21 బైసన్ యుద్ధ విమానాన్ని సుమారు 30 నిమిషాల పాటు ఆకాశంలో రివ్వున చక్కెర్లు కొట్టిస్తూ ఇలాంటి ఫీట్ చేసిన తొలి భారత మహిళగా ఆమె రికార్డులకెక్కింది. అవానీ చతుర్వేది మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని రేవా జిల్లాలోని ఓ చిన్న గ్రామంలో జన్మించింది. బనస్థలి యూనివర్శిటీలో బ్యాచిలర్స్ ఆఫ్ టెక్నాలజీ పూర్తి చేసింది. ఆ సమయంలోనే ఆమె ఫ్లైయింగ్ క్లబ్‌లో చేరింది. అంతేకాదు వాయుసేన నిర్వహించే పరీక్షలోనూ ఉత్తీర్ణురాలయ్యింది. అనంతరం హైదరాబాద్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకుంది. ఆర్మీలో తన సోదరుడే ఆమెకు స్ఫూర్తి అని చెప్పుకుంటుంది అవానీ. ప్రస్తుతం అవానీ యుద్ధ విమానం మిగ్-21 నడపడంతో మన దేశం అమెరికా, ఇజ్రాయెల్, బ్రిటన్, పాకిస్తాన్ దేశాల సరసన నిలిచినట్లయింది. అవానీ స్టేజ్ 3 శిక్షణ కూడా పూర్తి చేసుకుంటే సుఖోయ్, తేజాస్ వంటి జెట్ స్పీడుతో వెళ్లే యుద్ధ విమానాలను నడిపే సామర్థ్యాన్ని సంతరించుకుంటుంది. ఈ శిక్షణ కర్నాటకలో పూర్తి చేయాల్సి వుంది. ఈ శిక్షణను కూడా దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని ఆశిద్దాం.

పి.వి. సింధూ



తెలుగునాడు పేరు ప్రఖ్యాతుల్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లిన క్రీడాకారిణి పి.వి. సింధూ. అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణిగా 2016 లో జరిగిన రియో ఒలంపిక్స్‌లో రజత పతకం సాధించి తొలి మహిళగా రికార్డు సృష్టించింది. 2013 లో తొలిసారి ప్రపంచ సీనియర్ చాంపియన్‌షిప్‌లో ఆడిన తెలుగు అమ్మాయి, తల్లిదండ్రులిద్దరూ వాలీబాల్ ఆటగాళ్ళైనా సింధు మాత్రం పుల్లెల గోపీచంద్ స్ఫూర్తితో బ్యాడ్మింటన్ ఎంచుకోవటం విశేషం. .అప్పటికి గోపీచంద్ ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ పోటీలలో గెలిచి వార్తలలో వ్యక్తికి ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ళ వయసు నుంచే బ్యాడ్మింటన్ ఆడటం ప్రారంభించిన సింధూ సెప్టెంబరు 21, 2012న అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సమాఖ్య ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో టాప్20 జాబితాలో చోటు దక్కించుకోవడం ద్వారా సింధుకు మొదటి సారిగా అంతర్జాతీయ గుర్తింపు వచ్చింది. ఆపై ఆగస్టు 10, 2013 న చైనాలో అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సమాఖ్య నిర్వహించిన ప్రపంచ చాంపియన్ షిప్‌లో పతకం సాధించి అలా గెలిచిన మొట్టమొదటి భారతీయురాలిగా రికార్డు సృష్టించింది. 2016 రియో ఒలింపిక్స్‌లో పతకాల కోసం భారత్ తల్లడిల్లుతున్న సమయంలో పి.వి.సింధు భారత్‌కు రెండో పతకాన్ని ఖాయం చేసింది. భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారామె.



బుద్దా అరుణ రెడ్డి

అంతర్జాతీయ వేదికలపై భారతదేశ పేరు ప్రఖ్యాతులు నిలిపిన అనేక క్రీడాకారుల సరసన మరో తెలుగు తేజం నిలచింది. ప్రతిష్ఠాత్మక ప్రపంచకప్ జిమ్నాస్టిక్స్ టోర్నమెంట్‌లో కొత్త చరిత్ర లిఖించిన తెలుగమ్మాయి బుద్దా అరుణ రెడ్డి ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరిగిన మెగా పోటీలో మహిళల వాల్ట్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించి తెలుగువాళ్ల సత్తా చాటింది. ఈ టోర్నమెంట్ చరిత్రలో పతకం నెగ్గిన తొలి భారతీయ జిమ్నాస్టిక్‌గా ఈ హైదరాబాద్ అమ్మాయి రికార్డు నెలకొల్పడం విశేషం. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అరుణకు జనం నీరాజనాలు పలుకుతున్నారు. ఒలింపిక్స్‌లో పతకమే లక్ష్యంగా జిమ్నాసిక్స్‌లో మరింత శిక్షణ పొందాలని బుద్దా అరుణారెడ్డికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్రావు ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు ఆమెకు రెండు కోట్ల నజరానా ప్రకటించారు కూడా. త్వరలో జరగనున్న కామన్వెల్త్ క్రీడలతో పాటు ఆపై జరగనున్న ఆసియా క్రీడ లలో పాల్గొని పతకాలు గెలుచుకోవడంపైనే పూర్తి దృష్టి సారించిన ఆమె తాష్కెంటలో తిరిగి శిక్షణ పొందేందుకు వెళ్తేంది. వీటిలో పథకాలు సాధించడంతో పాటు టోక్యో ఒలింపిక్స్‌లో పతకం సాధించమే తన లక్ష్యంగా ప్రకటించుకుంది ఆమె.

రంగస్థలం లో రామ్‌చరణ్ - సమంత



కుర్రకారుకు కిర్రాక్ అనిపించడం ఖాయం



నిఖిల్ మాట్లాడుతూ నా తొలి సినిమా 'హ్యాపీడేస్' తర్వాత పూర్తిస్థాయిలో మరో కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే సినిమా చేయలేదు. ఇది 15 సినిమా. ఇన్ని సినిమాల్లో నా గుండెకు దగ్గరైన సినిమాల్లో ఇదొకటి. సినిమాను ప్రేక్షకులకు రీచ్ చేయించడానికి రేపటి నుండి రెండు రాష్ట్రాల్లో టూర్‌కి వెళుతున్నాం. యూత్‌ఫుల్ మూవీ. అందరికీ నచ్చుతుంది" అన్నారు.అనిల్ సుంకర మాట్లాడుతూ సినిమా మే 16న సినిమా విడుదలవుతుంది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ కాంటెస్ట్‌ను నిర్వహిస్తున్నాం. సినిమాలో ఉపయోగించిన కారును ఈ కంటెస్ట్‌లో గెలిచిన వారికి ప్రథమ బహుమతిగా అందచేస్తాం. అలాగే రేపటి నుండి రెండు రాష్ట్రాల్లో టూర్‌ను నిర్వహిస్తున్నాం. ఈ నెల 10న విజయవాడలో ఆడియో వేడుకను నిర్వహిస్తున్నాం. అలాగే 13న ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహిస్తాం. శివ, హ్యాపీడేస్ తరహాలో పూర్తిస్థాయి కాలేజ్ నేపథ్యంలో సాగే చిత్రమిది. శరణ్ సినిమాను చక్కగా తెరకెక్కించాడు. చందు మొండేటి, సుధీర్ వర్మలు సినిమాకు తమ వంతు సహకారాన్ని అందించారు" అన్నారు. డైరెక్టర్ శరణ్ కోపిశెట్టి మాట్లాడుతూ ఈ నెల 16న సినిమా విడుదలవుతుంది. తప్పకుండా అందరూ వారిని తెరపై చూసుకునేలా సినిమా ఉంటుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ సిమ్రాన్ పరింజ, సంయుక్తా హెగ్డే, తదితరులు పాల్గొన్నారు.

ప్రియతమా నీ సమక్షం ఓ పరవశం



కెఎస్‌పి ప్రొడక్షన్స్ పతాకంపై యలమంచిలి ప్రవీణ్ సమర్పణలో డా.ఎ.స్. కీర్తి-డా.జి.పార్థసారథి రెడ్డి సంయుక్తంగా.. బియన్ రెడ్డి అభినయ దర్శకత్వంలో రూపొందిస్తోన్న చిత్ర 'నీతోనే హాయ్ హాయ్'. అరుణ్ తేజ్-ఛరిష్మా శ్రీకర్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రం ప్రారంభోత్సవం బుధవారం ఫిలింనగర్ టెంపుల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హీరో శ్రీకాంత్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ నివ్వగా 'మా' అధ్యక్షుడు శివాజీరాజా కెమెరా స్విచాన్ చేశారు. ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు గౌరవ దర్శకత్వం వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో దర్శకుడు బి.యన్.రెడ్డి అభినయ మాట్లాడుతూ.. 'మా నిర్మాతలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. బాగా డబ్బున్న వ్యక్తి వ్యక్తిత్వం ఎలా ఉంటుంది? మధ్య తరగతి కుటుంబానికి చెందిన వాడి మానవత్వం ఎలా ఉంటుంది? అనేది మా చిత్రం ద్వారా చూపిస్తున్నాం' అన్నారు.నిర్మాతలు డా.ఎస్. కీర్తి-డా. జి. పార్థసారథిరెడ్డి, సమర్పకులు యలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ...'బి.యన్.రెడ్డి పట్టుదల, తపనతో పాటు కథ నచ్చి ఈ చిత్రాన్ని నిర్మించడానికి ముందుకొచ్చాం. మా తొలి ప్రయత్నాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాం' అన్నారు!!

ఏదో ఒక మంత్రం వేసి మహేష్‌బాబు సినిమా కొట్టేయాలన్నది నా కోరిక

-ఏ మంత్రం వేశావే కథానాయకి శివానీ సింగ్



క్రేజీ కథానాయకుడు విజయ్ దేవరకొండ హీరోగా రూపొందిన 'ఏ మంత్రం వేశావె' చిత్రం ద్వారా హీరోయిన్‌గా పరిచయమవుతున్న చిన్నది శివాని సింగ్. మల్కాపురం శివ కుమార్ సమర్పణలో శ్రీధర్ మర్రి నిర్మాణం-దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 9న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శివాని మీడియాతో మాట్లాడారు.'మా కుటుంబానికి అసలు సినిమా బ్యాక్ గ్రౌండ్ లేదు. అమ్మ, నాన్న ఇద్దరూ ఉద్యోగాలు చేస్తుంటారు. నాకు మోడలింగ్ అంటే ఇష్టం. అక్కడి నుండే సినిమాల్లోకి వచ్చాను. మోడలింగ్ చేస్తున్నప్పుడు సినిమాల్లో నటించగలనని రియలైజ్ అయ్యాను. అప్పటి నుండి సినిమా ప్రయత్నాలు మొదలుపెట్టాను. 'ఏ మంత్రం వేశావె'లో నా పాత్ర చాలా బలంగా ఉంటుంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోగల అమ్మాయిగా కనిపిస్తాను. అదే విధంగా పాత్రలో ఒక సెన్సిటివిటీ కూడ ఉంటుంది. విజయ్ దేవరకొండతో వర్క్ చేయడం చాలా బాగుంది. విజయ్ సెట్స్‌లో చాలా సరదాగా ఉంటాడు. చాలా మంచివాడు. అతనితో వర్క్ చేయడాన్ని ఎంజాయ్ చేశాను. తెలుగులో నా ఫేవరెట్ హీరో మహేష్ బాబు. చాలా సింపుల్‌గా ఉంటారు. ఏదో ఒకలా మంత్రం వేసేసి ఆయనతో సినిమా చేయాలని నా కోరిక (పెద్దగా నవ్వుతూ)!!

ఈడు మగాడ్రా బుజ్జీ

19 గంటల్లో 10 మిలియన్ వీక్షణలు





ముఖ్యమంత్రిగా మహేష్‌బాబు నటిస్తున్న 'భరత్ అనే నేను' చంద్రబాబు పుట్టినరోజు (ఏప్రిల్ 20) విడుదలవుతుండడం ప్రాధాన్య తను సంతరించుకోనుంది!

'ఇచ్చిన మాట నిలబెట్టుకోనివాడు మగాడే కాదు' అంటూ టీజర్‌లో మహేష్‌బాబు చెప్పిన డైలాగ్‌ను.. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో నెలకొని ఉన్న రాజకీయ పరిస్థితులకు ఆపాది స్తుండడం, అన్వయిస్తుండడం దేశవ్యాప్తంగా సంచలనాలకు శ్రీకారం చుట్టనుంది!

ఇది మోదీకి వర్తిస్తుందంటూ నెటిజన్లు చేస్తున్న వ్యాఖ్యలు, ప్రచారం ముందుముందు తీవ్ర దుమారం రేపే ప్రమాదముంది!

ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేనివాడు మగాడు కాదు' అంటూ టీజర్‌లో మహేష్‌బాబు చెప్పిన డైలాగ్‌కు తెలుగు నెటిజన్లు బ్రహ్మరథం పడుతున్నారు. 'అతడు' చిత్రంలో మహేష్‌బాబును ఉద్దేశించి.. 'ఆడు మగాడ్రా బుజ్జీ' అని చెప్పిన డైలాగ్‌ను గుర్తు చేసుకుంటూ మహేష్‌బాబు ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు!

'విజన్' పేరుతో విడుదలైన 'భరత్ అనే నేను' టీజర్ యూ ట్యూబ్‌లో సంచలనం సృష్టిస్తోంది. రిలీజ్ చేసిన 19 గంటల్లో పది మిలియన్ వ్యూస్ (కోటి వ్యూస్) సరికొత్త రికార్డులు సృష్టించే దిశగా పరుగులు తీస్తోంది. ఈ వార్త మీరు చదువుతునేటప్పటికి మరో మిలియనో, లేక మినిమం హాఫ్ మిలియనో వ్యూస్ జత చేరి ఉన్నా ఆశ్చర్యం లేదు!

కొరటాల శివ దర్శకత్వంలో డి.వి.వి.దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి దేవిశ్రీప్రసాద్ సంగీతం సమకూర్చుతున్నారు. టీజర్‌లో మహేష్‌బాబు వాయిస్‌తోపాటు, దేవిశ్రీప్రసాద్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌కి మంచి స్పందన వస్తుండడం గమనార్హం. ఇప్పటికే దాదాపుగా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 20న విడుదల కానుండడం విశేషం!

అయితే ఏప్రిల్ 20.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు కావడం ప్రత్యేకతను సంతరించుకోనుంది. ముఖ్యంగా ఈ చిత్రంలో మహేష్‌బాబు ముఖ్యమంత్రిగా నటిస్తుండడం.. అందులోనూ 'ఇచ్చిన మాట నిలబెట్టుకోలేనివాడు మగాడు కాదంటూ' కుండబద్దలు కొట్టడాన్ని .. ఆంధ్రప్రదేశ్‌కి అన్యాయం చేస్తున్న మోదీకి ఆపాదిస్తుండడం సంచలనం సృష్టించనుంది!!



నూటికో.. కోటికో ఒక్కడు

ఈగ ఫేమ్ సుదీప్ హీరోగా నిత్యమీనన్ హీరోయిన్‌గా కె.ఎస్. రవికుమార్ దర్శకత్వంలో కన్నడ, తమిళ్ భాషల్లో రూపొందిన చిత్రం 'కోటిగొబ్బ-2'. ఈ చిత్రం ఇటీవల రిలీజై సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ హిట్ అయి 120 కోట్లకు పైగా కలెక్ట్ చేసింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు వి. సముద్ర, ప్రముఖ నిర్మాత, ఎస్.వి.ఆర్. మీడియా అధినేత్రి శోభారాణి, చిత్ర నిర్మాత కళ్యాణ్ ధూళిపాళ్ల పాల్గొన్నారు. నిర్మాత కళ్యాణ్ ధూళిపాళ్ల మాట్లాడుతూ ఒక మంచి మాస్ కమర్షియల్ సినిమా చెయ్యాలని ప్లాన్ చేస్తున్న టైమ్‌లో కన్నడలో 'కోటిగొబ్బ-2' చిత్రం చూశాను. నాకు బాగా నచ్చింది. నేను అనుకున్న కమర్షియల్ ఎలిమెంట్స్ అన్నీ ఈ చిత్రం లో వున్నాయి. తప్పకుండా ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులకు నచ్చుతుంది మా డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ ఎంతో ఎంకరేజ్ చేశారు. ఈ చిత్రాన్ని మార్చి 9న 300 థియేటర్లకు పైగా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం. తెలుగులో కూడా ఖచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని అన్నారు. ప్రముఖ దర్శకుడు వి.సముద్ర మాట్లాడుతూ సుదీప్ నేషనల్ హీరో. కె.ఎస్. రవికుమార్‌గారు నాకు చాలా ఇష్టమైన దర్శకుడు. అతను చేస్తున్న 'కోటికొక్కడు' మంచి హిట్ అయ్యి బాగా డబ్బులు రావాలి. ఆల్‌రెడీ మా కాంబినేషన్‌లో ఒక సినిమా చేస్తున్నాం. షూటింగ్ జరుగుతోంది అన్నారు. ఎస్.వి.ఆర్. మీడియా శోభారాణి మాట్లాడుతూ అతను టేస్ట్ వున్న నిర్మాత మాత్రమే కాదు.. మంచి ప్యాషన్ ఉన్న నిర్మాత ఇప్పుడు దుహర మూవీస్ బేనర్ ద్వారా 'కోటికొక్కడు' చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నందుకు చాలా హ్యాపీగా వుంది. కె.ఎస్. రవికుమార్ అందరి హీరోలతో చాలా గొప్ప సినిమాలు తీశారు. 'జై సింహా' కంటే ముందు 'కోటిగొబ్బ-2' చిత్రాన్ని తీశారు. 'కోటికొక్కడు' చిత్రాన్ని చూశాను. ఈ చిత్రంలో క్లైమాక్స్ అద్భుతంగా వుంటుంది.

శీలవతిగా షకీల సంచలనం సృష్టించడం తథ్యం



జి స్టూడియోస్ సమర్పణలో షకీలా 250వ చిత్రంగా రాఘవ ఎమ్ గణేష్ మరియు వీరు బాసింశెట్టి నిర్మాతలుగా, సాయిరామ్ దాసరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'శీలవతి.' కేరళలో జరిగిన యథార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం టీజర్ ప్రసాద్ ల్యాబ్‌లో విడుదలయ్యింది.

షకీలా మాట్లాడుతూ.. "ఈ చిత్రం నాకు చాలా స్పెషల్. నా 250వ చిత్రంలో ఇంపార్టెన్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నా. నెక్స్ట్ సీన్ ఏంటి అనేది నటించే నాకు కూడా తెలియకుండా స్క్రీన్‌ప్లే ప్లాన్ చేసాడు దర్శకుడు. నిర్మాతలిద్దరూ సినిమా కోసం ఏం కావాలన్నా అందించారు. మేలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం" అంటూ తెలిపారు.

గీతాంజలి (ఫ్రూటీ) మాట్లాడుతూ.. 'షకీలా గారితో ఇది నా రెండవ చిత్రం. యంగ్ టీమ్ కలసి పని చేసిన సినిమా కనుక చాలా ఫాస్ట్‌గా ఇంట్రెస్టింగ్‌గా షూటింగ్ పూర్తి అయింది' అన్నారు.

నిర్మాత గణేష్ మాట్లాడుతూ.. "మా బ్యానర్‌లో వస్తున్న మొదటి సినిమా. మేలో విడుదల చేయనున్నాము" అన్నారు.

మరో నిర్మాత వీరు బాసింశెట్టి మాట్లాడుతూ.. "ఇంతకు ముందు రెండు సినిమాలకు నిర్మాతగా వ్యవహరించినా... సంతృప్తినిచ్చిన సినిమా మాత్రం శీలవతి. నాకు, షకీలాగారికి మధ్య ఒక నిర్మాత, ఆర్టిస్ట్ లా మొదలైన జర్నీ.. అక్కా.. తమ్ముడు అనుకునేంతగా బంధం ఏర్పడింది. తను చాలా సపోర్ట్ చేశారు. సినిమా చాలా బాగా వచ్చింది. అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను' అన్నారు.

దర్శకుడు సాయిరామ్ దాసరి మాట్లాడుతూ.. 'కెమెరామెన్ బెస్ట్ వర్క్ ఇచ్చాడు. ఈ సినిమా చూశాక.. ఇంతకు ముందు షకీలా వేరు ఈ సినిమా తరువాత షకీలా వేరు అని అంటారు' అన్నారు!!



ప్రధాని మోదీని శ్రీ అని సంభోదించని ఫలితం..

- ఏడు రోజుల వేతనం కోల్పోయిన బీఎస్ఎఫ్ జవాను
- ప్రధాని పేరుకు ముందు గౌరవ సూచకం ఉపయోగించని జవాను
- బీఎస్ఎఫ్ చట్టం కింద దోషిగా తేల్చిన కమాండింగ్ ఆఫీసర్
- నెల జీతంలో ఏడు రోజుల వేతనం కోత

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్రమోదీని గౌరవించని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) జవాను ఏడు రోజుల వేతనాన్ని కోల్పోయాడు. ప్రధాని మోదీకి ముందు ఆనరబుల్ లేదంటే శ్రీ అనడాన్ని మర్చిపోయిన జవానుకు జరిమానాగా అతడి వేతనంలో కోత విధించడం చర్చనీయాంశంగా మారింది. గత నెల 21న పశ్చిమబెంగాల్‌లోని మహత్‌పూర్ బీఎస్ఎఫ్ 15వ బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. రోజువారీ నిర్వహించే పరేడ్‌లో పాల్గొన్న కానిస్టేబుల్ సంజీవ్ కుమార్ రిపోర్టు ఇస్తూ మోదీ ప్రోగ్రాం అని పేర్కొన్నాడు. మోదీకి ముందు గౌరవసూచకంగా ఉపయోగించే ఆనరబుల్, శ్రీ వంటి పదాన్ని ఉపయోగించకపోవడంతో దీనిని తీవ్రంగా పరిగణించిన బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ అనూప్ లాల్ భగత్ అతడిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. బీఎస్ఎఫ్ యాక్ట్ సెక్షన్ 40 ప్రకారం కుమార్‌ను దోషిగా తేల్చి నెల వేతనంలో ఏడు రోజుల జీతాన్ని కట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. వేతనంలో కోత విధించడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

'పెరియార్' భద్రత తమిళులకు తెలుసు



- విగ్రహాల భద్రతకు పోలీసులు అక్కర్లేదు
- కావేరీ బోర్డు ఏర్పాటు అంశాన్ని పక్కదోవ పట్టించేందుకే ఇవి
- లెనిన్, పెరియార్, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ విగ్రహాలు ధ్వంసం చేస్తారా?
- ఏం చెబుతున్నారు మీరు? : విధ్వంసకారులపై ప్రకాష్ రాజ్ నిప్పులు
- ట్విట్టర్ ఖాతా ద్వారా స్పందించిన ప్రకాష్ రాజ్
- మీ ఎజెండా ఇదేనా అని సూటి ప్రశ్న

చెన్నై : ప్రముఖ సంఘ సంస్కర్త, కుల వివక్ష వ్యతిరేక పోరాట యోధుడు, తమిళనాడుకు చెందిన పెరియార్ రామస్వామి విగ్రహాల కూల్చివేతపై ప్రముఖ నటుడు కమల హాసన్ స్పందించారు. పెరియార్ విగ్రహాలను పరిరక్షించేందుకు పోలీసులను నియమించాల్సిన అవసరం లేదు. వాటిని మేం కాపాడుకోగలం. కావేరీ నిర్వహణ బోర్డు ఏర్పాటు అంశాన్ని పక్కదోవ పట్టించేందుకే ఈ పని చేస్తున్నారని నేను భావిస్తున్నా అంటూ కమల్ ట్వీట్ చేశారు. తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో పెరియార్ రామస్వామి విగ్రహాన్ని బీజేపీ కార్యకర్తలు కొందరు గత రాత్రి కూల్చివేసిన విషయం తెలిసిందే. అలాగే, త్రిపురలో లెనిన్ విగ్రహాన్ని కూల్చివేయడంతో ప్రధాని మోదీ తీవ్రంగా స్పందించి, విగ్రహాల వద్ద బందోబస్తుకు ఆదేశించారు.

కాగా, దేశంలోని వివిధ ప్రాంతాల్లో వరుసగా జరుగుతున్న విగ్రహాల ధ్వంసంపై విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ తన ట్విట్టర్ వేదికగా స్పందించారు. తొలుత లెనిన్ విగ్రహాన్ని, ఆపై పెరియార్ విగ్రహాన్ని, తరువాత శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ విగ్రహాన్ని ధ్వసం చేశారని గుర్తు చేసిన ఆయన, విధ్వంస కారులను మీ ఎజెండా ఏమిటని ప్రశ్నించారు. మన చిన్నారులకు మీరు ఏం చెప్పదలచుకున్నారని అడిగిన ఆయన, దయచేసి ఈ విగ్రహాల రాజకీయాన్ని ఆపాలని చేతులెత్తి కోరుతున్నానని అన్నారు. హింసామార్గంలో వెళితే మరింత హింసను చూడాల్సి వుంటుందని, మీ ఎన్నికల మ్యానిఫెస్టో గూండాయిజాన్ని పెంచి పోషించడమా? లేక అభివృద్ధా? అంటూ నిప్పులు చెరిగారు.



కర్ణాటక లోకాయుక్త జస్టిస్ విశ్వనాథ్ షెట్టిపై దాడి... కత్తిపోట్లు

- బెంగళూరులోని లోకాయుక్త ఆఫీసులో సంఘటన
- విశ్వనాథ్ షెట్టిపై మూడుసార్లు కత్తితో పొడిచిన వైనం
- గాయపడ్డ విశ్వనాథ్ షెట్టి ఆసుపత్రికి తరలింపు
- పోలీసుల అదుపులో నిందితుడు



బెంగళూరు: కర్ణాటక రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ విశ్వనాథ్ షెట్టిపై ఆయన కార్యాలయంలోనే హత్యాయత్నం జరిగింది. బెంగళూరులోని లోకాయుక్త ఆఫీసులో ఈ రోజు ఈ సంఘటన జరిగింది. ఫిర్యాదుదారుడు తేజస్ శర్మ తన వెంట తెచ్చుకున్న కత్తితో విశ్వనాథ్ షెట్టిని మూడుసార్లు పొడిచాడు. వెంటనే అప్రమత్తమైన సిబ్బందిని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గాయపడ్డ విశ్వనాథ్ షెట్టిని మల్లయ్య ఆసుపత్రికి తరలించ చికిత్స అందించారు. ఈ విషయాన్ని కర్ణాటక హోం శాఖ మంత్రి రామలింగరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడ్డ విశ్వనాథ్ శెట్టిని ఆసుపత్రికి తరలించామని, కర్ణాటక సీఎం సిద్ద రామయ్య నేరుగా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించినట్టు తెలిపారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తన ఫిర్యాదుపై అలసత్వం ప్రదర్శించారనే కోపంతో జస్టిస్ విశ్వనాథ్ షెట్టిపై తేజస్ శర్మ కత్తితో దాడికి పాల్పడ్డాడని, నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. తేజస్ శర్మ తుముకూరు ప్రాంతానికి చెందిన ఓ కాంట్రాక్టరని, టెండర్ల వివాదంపై లోకాయుక్తకు ఫిర్యాదు చేశాడని, అనంతరం ఈ దాడికి పాల్పడినట్టు పోలీసుల సమాచారం. కాగా, లోకాయుక్త కార్యాలయంలో పలు చోట్ల సీసీటీవీ కెమెరాలు, మెటల్ డిటెక్టర్, భద్రతా సిబ్బంది ఉన్నారు. అయినప్పటికీ, ఈ సంఘటన చోటుచేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా, విశ్వనాథ్ షెట్టి గతంలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు. అనంతరం, 2017 జనవరిలో కర్ణాటక లోకాయుక్తగా నియమించారు.

కుమారుడు, ప్రత్యేక డాక్టర్‌ను వెంటబెట్టుకుని అమెరికాకు వెళ్లిన మనోహర్ పారికర్

- ముంబై నుంచి అమెరికాకు పయనం
- క్లోమా సంబంధ వ్యాధికి మెరుగైన చికిత్స కోసమే
- ఇండియాలో సమస్యకు లభించని పరిష్కారం!



ముంబై : గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్, మరింత మెరుగైన చికిత్స కోసం ఈ ఉదయం అమెరికా బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట ఓ ప్రత్యేక డాక్టర్ తో పాటు కుమారుడు ఉత్పల్ ఉన్నారు. ముంబై విమానాశ్రయంలో ఆయన అమెరికా విమానం ఎక్కారు. కాగా, పారికర్ డీ హైడ్రేషన్, క్లోమ సంబంధ సమస్యలతో బాధపడుతున్నారని తెలుస్తోంది. ఆయా సమస్యలకు ఇటీవలి కాలంలో ముంబైలోని లీలావతీ ఆసుపత్రిలో రెండు దఫాలు చికిత్స తీసుకున్నప్పటికీ, పరిస్థితిలో మార్పు లేకపోవడం వల్లనే అమెరికాకు వెళ్లాలని ఆయన నిర్ణయించుకున్నారు. తన అమెరికా పర్యటనపై గోవా గవర్నర్ మృాఎదులా సిన్హాకు సమాచారాన్ని ఇచ్చిన ఆయన, తాను నియమించిన మంత్రి మండలి రాష్ట్ర పాలనా వ్యవహారాలను పర్యవేక్షిస్తుందని తెలిపారు.

సినీ ప్రియులకు గుడ్ న్యూస్

- నేటి నుంచి యథావిధిగా సినిమాల ప్రదర్శన
- వీపీఎఫ్ ఛార్జీల తగ్గింపుకు డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల అంగీకారం
- సమ్మె విరమణ...రేపటి నుంచి ప్రదర్శనల పునరుద్ధరణ
- ఏప్రిల్ 6 నుంచి అమల్లోకి కొత్త ఛార్జీలు



హైదరాబాద్: వర్చువల్ ప్రింట్ ఫీ (వీపీఎఫ్) ఛార్జీలు, కట్ ఆఫ్ టైమ్ తగ్గింపు విషయంలో డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లకు (డీఎస్‌పీ), దక్షిణాది సినీ నిర్మాతలకు మధ్య నెలకొన్న ప్రతిష్టంభన ఎట్టకేలకు తొలగింది. ఇరు వర్గాల మధ్య ఈ రోజు జరిగిన చర్చలు సఫలమయ్యాయి. ఛార్జీల విషయంలో సౌత్ ఇండియన్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ఎస్ఐఎఫ్‌సీసీ) ఐక్య కార్యాచరణ సమితి (జాక్)–డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల మధ్య ఏకాభిప్రాయం కుదిరినట్లు తెలిసింది. డిజిటల్ ప్రొజక్షన్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన వీపీఎఫ్‌ను తగ్గించేందుకు డీఎస్‌పీలు అంగీకరించాయి. ఫలితంగా నిర్మాతల జాక్, ప్రదర్శనకారులు తమ సమ్మెను విరమించుకునేందుకు నిర్ణయించుకున్నారు. రేపటి నుంచి సినిమాలు యథావిధిగా ప్రదర్శితమవుతాయి. కాగా, ఏప్రిల్ 6 నుంచి కొత్త ఛార్జీలు అమల్లోకి రానున్నట్లు సమాచారం. వారం రోజుల బంద్ ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 1700 థియేటర్లు మూతపడిన సంగతి తెలిసిందే.

రంజాన్ ఎందుకు చేసుకోవాలి?

- యోగి ఆదిత్యనాథ్ మరో వివాదాస్పద వ్యాఖ్య
- ఇటీవల హోలీ, నమాజ్‌ను పోల్చిన ఆదిత్యనాథ్
- మరోసారి కలకలం రేపే వ్యాఖ్యలు
- హిందువుగా ఉన్న తాను ఈద్ జరుపుకోబోనన్న యోగి
- అసెంబ్లీ వేదికగా ప్రసంగం



లక్నో : హోలీ సంవత్సరానికి ఒక్కసారే వస్తుందని, నమాజ్ నిత్యమూ వస్తుందని ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేసిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేసి విమర్శలు కొనితెచ్చుకున్నారు. తానో హిందువునని, రంజాన్ పండగను ఎందుకు జరుపుకోవాలని ఆయన ప్రశ్నించారు. యూపీ అసెంబ్లీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం తీవ్ర కలకలాన్ని రేపింది. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీతో పాటు విపక్ష సమాజ్ వాదీ పార్టీ నేతలను లక్ష్యంగా చేసుకుని మాట్లాడిన ఆయన, నేను హిందువును. ఈద్ జరుపుకోను. అసలు రంజాన్‌ను నేనెందుకు జరుపుకోవాలి? నా మతం నాకు గర్వకారణం. నేను వారిలా మత విశ్వాసాలతో ఆడుకునే వ్యక్తిని కాదు. ఓ వైపు గుడిలో కాశీదారాలు కట్టించుకుని, మరోవైపు నెత్తిన టోపీ పెట్టుకుని, ఇంకోవైపు మోకాళ్లపై కూర్చుని ప్రార్థనలు చేయను, చేయబోను అని అన్నారు. త్రివురలో ఎన్డీయే కూటమి విజయాన్ని ప్రస్తావిస్తూ, ఆ రాష్ట్రం పాతికేళ్ల వామపక్ష పాలనకు చరమగీతం పాడిందని అన్నారు.

ప్రమాదం నుంచి బయటపడ్డ తొగాడియా

- కారును ఢీకొన్న ట్రక్
- గుజ్రాత్‌లోని సూరత్ స్మీపంలో ఘటన
- కారు బుల్లెట్ ప్రూఫ్ కాబట్టి ఆయన సురక్షితంగా బయటపడ్డారన్న అధికారులు
- ప్రమాదంపై ప్రవీణ్ తొగాడియా వివాదాస్పద వ్యాఖ్యలు



సూరత్: విశ్వహిందూ పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రవీణ్ తొగాడియా ప్రయాణిస్తోన్న కారును ఓ ట్రక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ప్రవీణ్ తొగాడియాకు ఎటువంటి గాయాలు కాలేదు. గుజరాత్‌లోని సూరత్ స్మీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆయన ప్రయాణిస్తోన్న కారు బుల్లెట్ ప్రూఫ్ కాబట్టి ఆయన సురక్షితంగా బయటపడ్డారని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ప్రవీణ్ తొగాడియా స్పందిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తనను హతమార్చేందుకు కొందరు కుట్ర పన్నారని ఆయన ఆరోపణలు చేశారు. తనకు జెడ్-ప్లస్ కేటగిరీ సెక్యూరిటీ ఉన్నప్పటికీ పోలీసులు తన కోసం ఎస్కార్ట్ టీమ్‌ను సైతం కేటాయించలేదని అన్నారు. తాను ప్రయాణిస్తున్న వాహనం బుల్లెట్ ప్రూఫ్ కాకపోయినట్లయితే సెక్యూరిటీ సిబ్బందితో పాటు అందరం ప్రాణాలు కోల్పోయే వారమని అన్నారు. ఇటీవలే ఆయన తనను పోలీసులు ఎన్‌కౌంటర్ చేస్తారేమోనని వ్యాఖ్యానించి వార్తల్లో కెక్కిన విషయం తెలిసిందే.

అట్టుడికిన పార్లమెంటు

- మోడీ సర్కార్‌కు కలసిరాని మళ్లీ విడత బడ్జెట్ సమావేశాలు
- హోదాపై ఏపీ ఎంపీలు..విగ్రహాల కూల్చివేత, కావేరి జలాలలపై ఇతర పార్టీల ఎంపీలు ఆందోళన
- మూడోరోజు దద్దరిల్లిన పార్లమెంటు
- రేపటికి వాయిదా పడిన పార్లమెంటు

(న్యూఢిల్లీ నుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో) : ఎన్నికల్లో తనకు తిరిగులేదు అని ధీమాను వ్యక్తంచేస్తూ వస్తున్న నరేంద్రమోడీ సర్కార్‌కు మాత్రం మళ్లీ విడత బడ్జెట్ సమావేశాలు కలసిరావడంలేదు. ఈ సమావేశాలు ప్రారంభమైన తొలినాటినుంచి ఉభయసభల సమావేశాలు సజావుగా సాగలేదు. ఏపీకి ప్రత్యేక హోదా అంశం ఇంతవరకు పార్లమెంటులోని ఉభయసభలను అట్టుడిక్కించిన బుధవారంనాడు మాత్రం హోదాతోపాటు త్రిపురలో, ఇతర చోట్ల విగ్రహాల కూల్చివేత అంశం, కావేరి నది జలాలల అంశం కూడా ఈ సారి జోడవ్వడంతో పార్లమెంటు ఉభయసభలు అట్టుడికిపోయాయి.

వరుసగా మూడోరోజు పార్లమెంటు దద్దరిల్లింది. ఒకవైపు ప్రత్యేక హోదా కోసం వైసీపీ ఎంపీల ఆందోళన, మరోవైపు విగ్రహాల ధ్వంసంపై రగడతో పార్లమెంటు ఉభయసభలు బుధవారం ఉదయం దద్దరిల్లాయి. ఎంపీల ఆందోళన, గందరగోళం నడుమ లోక్‌సభ ప్రారంభమైన వెంటనే వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ ప్రత్యేక హోదా ఆందోళనలు మూడురోజు కొనసాగాయి. తెలుగు ఎంపీలు బుధవారం కూడా రాజ్యసభలో ప్రత్యేక హోదా కోసం నిరసన తెలిపారు. విగ్రహాలపై దాడి అంశాన్ని ఇతర ప్రతిపక్ష పార్టీలు లేవనెత్తాయి. కావేరి నదీ జలాల అంశం కూడా దీనికి తోడయింది. దీంతో సభ్యుల ఆందోళన నడుమ కాసేపు కొనసాగిన రాజ్యసభ అనంతరం మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదాపడింది. అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి సమావేశమైనప్పటికీ మళ్లీ సభ్యులు తమ ఆందోళనను యథాతథంగా కొనసాగించారు. సభ్యుల ఆందోళన, గందరగోళం నడుమ ఎంతోసేపు సభ నడిపించలేకపోయిన స్పీకర్ సుమిత్రా మహాజన్ చివరకు గురువారానికి సభను వాయిదా వేశారు.



గత సోమవారం పునఃప్రారంభమైన పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో గత మూడురోజులుగా వాయిదాల పర్వం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఒకవైపు ప్రత్యేక హోదా కోసం వైసీపీ, ఇతర అంశాలపై తెలుగు రాష్ట్రాల ఎంపీల ఆందోళన, మరోవైపు కేంద్ర ప్రభుత్వ తీరుపై ఇతర ప్రతిపక్షాల నిరసన నేపథ్యంలో గత మూడు రోజులుగా పార్లమెంటు సమావేశాల్లో ప్రతిష్టంభన నెలకొంది. ఈ నేపథ్యంలో సభను సజావుగా నడిపించేందుకు లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు అఖిలపక్ష సమావేశం నిర్వహించబోతున్నారు.

పార్లమెంటులో వైసీపీ దూకుడు

ఏపీకి వెంటనే ప్రత్యేక హోదా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు బుధవారం కూడా ఆందోళనలు కొనసాగించారు.గాంధీ విగ్రహం వద్ద వైసీపీ ఎంపీలు బుధవారం ధర్నా చేపట్టారు. మరోవైపు ఏపీకి ప్రత్యేక హోదాపై వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి బుధవారం లోక్‌సభలో వాయిదా తీర్మానానికి నోటీసు ఇచ్చారు. ఇక హోదా ఉద్యమ సెగలు మంగళవారం పార్లమెంటును తాకిన సంగతి తెలిసిందే. విభజన కారణంగా జరిగిన నష్టాన్ని భర్తీ చేయడానికి హోదా తప్ప మరో ప్రత్యామ్నా యం లేదని నినదిస్తూ నాలుగేళ్లుగా అనేక రూపాలలో పోరాడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు వేదికగా తన పోరాటాన్ని కొనసాగిస్తోంది. పార్లమెంటు వెలుపల, లోపల ఆందోళనలతో ఆ పార్టీ ఎంపీలు మంగళవారం హోరెత్తించారు. సభలో 184 నిబంధన కింద నోటీసు ఇచ్చారు. ప్రత్యేక హోదా ఇవ్వాలి అని రాసి ఉన్న ప్లకార్డులతో స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లి నినాదాలు చేశారు.

సహనం నశిస్తే తెగదెంపులే : ఎంపీలు

విభజన హామీల అమలు కోసం చేస్తున్న పోరాటంలో రాజీపడేది లేదని తెలుగుదేశం పార్టీ ఎంపీలు స్పష్టం చేశారు. తెలుగుదేశం ఎంపీలు పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద వరుసగా మూడోరోజు ఆందోళన కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలంటూ ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. విభజన హామీలు నెరవేర్చకపోయినా మిత్రపక్షం కాబట్టే ఇన్నాళ్లూ వూరుకున్నామని ఇక సహించేది లేదని ఎంపీలు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహనం ఎక్కువ కాబట్టే ఇంకా వేచి చూస్తున్నారని ఆయన కుండ ఎప్పుడు బద్దలు కొడతారా అని ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. చంద్రబాబు ఆదేశాల మేరకే తమ పోరాటం ఉంటుందని తేల్చిచెప్పారు. మిత్రపక్షంగా ఉండి ఆందోళనలు చేస్తున్నా బీజేపీ తమను పట్టించుకోవడం లేదన్నారు. కేంద్రం ఇంకా ఏదో చేస్తుందన్న నమ్మకం తమకు లేదని అనంతపురం ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి అన్నారు. ఎంత పోరాటం చేసినా పట్టనట్లు వ్యవహరిస్తోందన్నారు.



భారత్‌కు చెందిన నిఘా డ్రోన్‌ను కూల్చేశాం



ఇస్లామాబాద్: దాయాది దేశం పాకిస్థాన్ ఓ కీలక ప్రకటన చేసింది. భారత్ కు చెందిన ఓ నిఘా డ్రోన్‌ను కూల్చివేశామని పాక్ ఆర్మీ తెలిపింది. కశ్మీర్‌లోని నియంత్రణ రేఖను ఆనుకుని ఉన్న చిరికోట్ సెక్టార్లో తొలుత దీన్ని గుర్తించామని... తమ గగనతలంలోకి ప్రవేశించగానే కూల్చి వేశామని పేర్కొంది. డ్రోన్‌కు చెందిన శిథిలాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పింది. గత ఏడాది కాలంలో భారత్ కు చెందిన డ్రోన్ ను కూల్చివేయడం ఇది నాలుగోసారి అని తెలిపింది. అయితే, డ్రోన్ కూల్చివేతపై ఇండియన్ ఆర్మీ ఇంతవరకు స్పందించలేదు.

ఏపీ ప్రజల వెంటే ఉంటాం : మల్లికార్జున ఖర్గే



న్యూఢిల్లీ: ఢిల్లీలో చేపట్టిన ఆత్మగౌరవ దీక్షలో ఎంపీ మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏపీ ప్రజల వెంటే తాము ఉంటామని, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఇతరత్రా అంశాలపై ఏపీ కాంగ్రెస్ నేతల పోరాటం కొనసాగించాలని అన్నారు. విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, తాము అధికారంలోకి వస్తే ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు.

బీజేపీ కార్యాలయంపై పెట్రోల్ బాంబులతో దాడి!



చెన్నై: త్రివుర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసిన తర్వాత ఆ పార్టీ వర్గీయులు విధ్వంసానికి పాల్పడ్డారు. లెనిన్ విగ్రహాన్ని కూల్చి వేశారు. అనంతరం తాజాగా తమిళనాడులోని వెల్లూరులో ద్రవిడ ఉద్యమ నేత పెరియార్ విగ్రహాన్ని పాక్షికంగా ధ్వంసం చేశారు. ఇద్దరు వ్యక్తులు ఈ దారుణానికి పాల్పడ్డారు. విగ్రహంలోని ముక్కు భాగాన్ని పాడు చేశారు. విగ్రహాన్ని ధ్వంసం చేస్తున్న కార్యక్రమం కొనసాగుతుండగానే... స్థానికులు వారిని పట్టుకుని, పోలీసులకు అప్పగించారు. వీరిలో ఒకరు బీజేపీ నేతగా గుర్తించారు. దీంతో, బీజేపీపై పెరియార్ మద్దతుదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, కోయంబత్తూరులోని బీజేపీ కార్యాలయంపై పెట్రోల్ బాంబులతో దాడి చేశారు. సీసీ కెమెరాల్లో దీనికి సంబంధించిన దృశ్యాలు రికార్డ్ అయ్యాయి. వీటి ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కేరళ అసెంబ్లీ హాలులోకి టియర్ గ్యాస్ షెల్‌తో ప్రవేశించిన ఎంఎల్‌ఏ



తిరువనంతపురం: కేరళ అసెంబ్లీలోకి ఓ కాంగ్రెస్ ఎంఎల్‌ఏ ఈ రోజు వినియోగిత బాష్పవాయు గుండు(టియర్ గ్యాస్ షెల్)ను వెంట తీసుకురావడం కలకలం రేపింది. 68 ఏళ్ల తిరువంచూర్ రాధాకృష్ణన్ కొట్టాయం అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అసెంబ్లీకి తీసుకొచ్చిన గుండును ఆయన స్పీకర్ పీ శ్రీరామకృష్ణన్‌కి చూపించారు. ఆయన గుండును స్పీకర్‌కి చూవుతున్నప్పుడు సభలో కాసేపు కలకలం రేగింది. గతవారం ఆందోళన చేపడుతున్న యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను చెదరగొట్టేందుకు పోలీసులు వాడిన బాష్పవాయు గుళ్లు కాలం చెల్లిపోయినవని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఇలాంటి వాటినే పోలీసులు ఇప్పటికీ ఉపయోగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తర్వాత ఈ షెల్‌ను ఆయన స్పీకర్‌కు సమర్పించారు.

ఆగని హింస : సోషల్ మీడియాపై నిషేధం



కొలంబో: ఎమర్జెన్సీ కొనసాగుతున్నప్పటికీ శ్రీలంకలో హింస ఆగలేదు. బుధవారం నాడు కూడా క్యాండీలోని పలు చోట్ల బౌద్ధులు–ముస్లింల మధ్య ఘర్షణలు జరిగాయి. బౌద్ధ సంఘాలకు చెందిన యువకులు కొందరు.. మసీదులను ధ్వంసం చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. అల్లర్లు నానాటకీ వ్యాప్తి చెందుతుండటంతో ఫేస్‌బుక్, వాట్సప్ సహా ఇతర సోషల్ మీడియా నెట్‌వర్క్‌లపై నిషేధం విధించారు. ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ వర్గాలు ప్రకటన చేశాయి. అయితే, నిషేధం ఎంతకాలం ఉంటుందనేది స్పష్టంగా తెలియరాలేదు. క్యాండీ జిల్లాల్లో చెలరేగిన హింసను అదుపుచేయడంలో భాగంగా మంగళవారం నుంచి 10 రోజులపాటు ఎమర్జెన్సీని విధించిన సంగతి తెలిసిందే.

కూలిన విమానాశ్రయం సీలింగ్



బీజింగ్ : కళ్లముందే విమానాశ్రయం పైకప్పు కూలడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురైన ఘటన చైనాలో చోటుచేసుకుంది. ఆ వివరాల్లోకి వెళ్తే.. తూర్పు చైనాలోని జియాంగ్జు ప్రావిన్స్‌లోని ప్రధాన విమానాశ్రయమైన నాన్ చాంగ్ చాంగ్ బీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయాణికులు సిద్ధమవుతున్నారు. ఆ సమయంలో అక్కడ వీచిన గాలుల తీవ్రతకు విమానాశ్రయం ప్రవేశద్వారం వద్ద డిజైన్ కోసం ఏర్పాటు చేసిన సీలింగ్ ప్యానల్స్ కుప్పకూలిపోయాయి. దీంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. ఈ ఘటనను పలువురు తమ సెల్ ఫోన్లలో బంధించారు. ఆ సమయంలో అక్కడెవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా, అటుగా వెళ్తున్న వాహనాలపై ఆ సీలింగ్ భాగాలు పడ్డాయి. అయినప్పటికీ ఎవరికీ ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

కూలిన రష్యా విమానం : 32 మంది మృతి



డమాస్కస్ : సిరియాలోని హిమిమిమ్ ఎయిర్ బేస్‌లో ల్యాండ్ అవుతున్న రష్యా రవాణా విమానం సాంకేతిక లోపం కారణంగా కూలిపోవడంతో 32 మంది మరణించారు. రష్యా రక్షణ శాఖ అధికారి ఒకరు వెల్లడించిన వివరాల ప్రకారం, సిరియాలోని రష్యా సైనికుల అవసరాలను తీర్చేందుకు ఈ విమానాన్ని వాడుతున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో ఆరుగురు సిబ్బంది సహా 26 మంది ప్రయాణికులు ఉన్నారని, వీరంతా మరణించారని తెలిపారు. విమానాన్ని ల్యాండ్ చేసే ప్రయత్నంలో పైలట్లు ఉన్నవేళ మంటల్లో చిక్కుకుందని తెలుస్తుండగా, రన్ వేకు కేవలం 500 మీటర్ల దూరంలో విమానం కూలిపోయింది. కాగా, జరిగిన ప్రమాదంపై అధికారుల విచారణ మొదలైంది. ఈ ఘటన వెనుక విమానయాన రక్షణ నిబంధనల ఉల్లంఘన ఏమైనా జరిగిందా? అన్న కోణంతో పాటు, ల్యాండింగ్ సమయంలో తేలికపాటి క్షిపణి ప్రయోగం జరిగిందా? అన్న కోణంలోనూ విచారిస్తున్నట్టు అధికారులు తెలిపారు. కాగా, గత డిసెంబర్ లో ఈ ఎయిర్ బేస్‌ను, ఇక్కడున్న రష్యా సైనిక స్థావరాన్ని ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సందర్శించిన సంగతి తెలిసిందే.

విరాట్... కౌంటీల్లో ఆడాలి : కపిల్ దేవ్

లండన్ : ఇంగ్లాండ్ జట్టుతో టెస్టు సిరీస్ ఆరంభానికి ముందు టీమిండియా కెప్టెన్ కోహ్లి కచ్చితంగా కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో కొన్ని మ్యాచ్‌ల్లో ఆడాలని భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ అన్నారు. ప్రస్తుతం కోహ్లి టెస్టు సగటు 53.40 (66 టెస్టుల్లో). చివరిసారిగా 2014 ఇంగ్లాండ్ టూర్‌లో పర్యటించినప్పుడు ఆ టెస్టు సిరీస్‌లో అతడి సగటు కేవలం 13.40 (5 టెస్టుల్లో) మాత్రమే. ప్రపంచ అత్యుత్తమ ఆటగాడిగా విరాట్ కోహ్లి నిలవాలనుకుంటే ప్రతిచోట పరుగులు సాధించాలని కపిల్ అభిప్రాయపడ్డారు. నిరంతర సాధన వ్యక్తిని అత్యుత్తమంగా తీర్చిదిద్దుతుంది. ప్రతిఒక్కరు అలాంటి పరిస్థితుల్లో ప్రాక్టీస్ చేయాలని ఆయన అన్నారు. ప్రపంచంలో అత్యంత కష్టతరమైన పరిస్థితులుగా భావిస్తామో... అక్కడ అతడు పరుగులు సాధించాలి. అక్కడికి వెళ్లి ఆడటాన్ని ప్రారంభిస్తే... అది కచ్చితంగా ఎల్లప్పుడూ అతనికి ఉపయోగపడుతుందన్నారు. ఇంగ్లీష్ కౌంటీ క్రికెట్లో ఒకటి గాని, రెండు సీజన్లు అతడు ఆడటం తప్పేంకాదని... అక్కడ మెరుగ్గా రాణించేందుకు సాయపడుతుందన్నారు. 2014లో ఇంగ్లాండ్‌లో పర్యటించిన టీమిండియా 1-3తో ఇంగ్లీష్ జట్టు చేతిలో ఓటమిపాలైంది. వచ్చే ఆగస్టులో విరాట్ కోహ్లి నేతృత్వంలోని భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది.



క్రికెటర్లకు కాసుల పంట





- భారీగా జీతాలు పెంచేసిన బీసీసీఐ
- కోహ్లీకి పెద్దపీట, ధోని స్థానం తగ్గింపు
- షమి పేరు తొలగింపు

న్యూఢిల్లీ : బీసీసీఐ క్రికెటర్లకు భారీగా జీతాలు పెంచింది. గత ఏడాదితో పోల్చుకుంటే ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన నూతన కాంట్రాక్ట్ విధానంతో క్రికెటర్లకు జీతాలు ఒక్కసారిగా పెరిగాయి. 2017 అక్టోబర్ నుంచి సెప్టెంబరు 2018 వరకు ఆటగాళ్ల ఏడాది కాంట్రాక్టులను సుప్రీంకోర్టు నియమించిన కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్ (సీఓఏ) బుధవారం ప్రకటించింది. దీనిలో భాగంగా ఈసారి నూతన గ్రేడింగ్ విధానాన్ని ప్రతిపాదించింది. గ్రేడ్-ఏ ప్లస్ కింద రూ.7కోట్లు, గ్రేడ్-ఏ కింద రూ.5కోట్లు, గ్రేడ్-బీ కింద రూ.3కోట్లు, గ్రేడ్-సీ కింద రూ.1కోటి ఇవ్వనున్నట్లు ప్రకటించింది. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనిని గ్రేడ్-ఏలో చేర్చగా, పేసర్ మహ్మద్ షమిని ఎందులోనూ చేర్చకుండా పూర్తిగా జాబితాలో నుంచే అతని పేరును తొలిగించారు.

ఇక గ్రేడ్-ఏ ప్లస్‌లో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, శిఖర్ ధవన్, భువనేశ్వర్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా ఉన్నారు. వీరికి వార్షికంగా రూ.7కోట్లు చెల్లిస్తారు. టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనిని గ్రేడ్-ఏ విభాగంలోకి చేర్చారు. ఇందులో ధోనితో పాటు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, మురళీ విజయ్, ఛతేశ్వర్ పుజారా, అజింక్యా రహానే, వృాఎద్ధిమాన్ సాహా ఉన్నారు. వీరికి వార్షిక చెల్లింపుగా రూ.5కోట్లు అందిస్తారు. ఇక గ్రేడ్-బీలో కేఎల్ రాహుల్, ఉమేశ్ యాదవ్, కుల్‌దీప్ యాదవ్, చాహల్, హర్దిక్ పాండ్యా, ఇషాంత్ శర్మ, దినేశ్ కార్తీక్ ఉన్నారు. వీరికి రూ.3కోట్లు చెల్లిస్తారు. కేదార్ జాదవ్, మనీశ్ పాండే, అక్షర్ పటేల్, కరుణ్ నాయర్, సురేశ్ రైనా, పార్థివ్ పటేల్, జయంత్ యాదవ్‌ను గ్రేడ్-సీలో చేర్చి వారికి రూ.1కోటి చెల్లిస్తారు. అంతకుముందు గ్రేడ్-ఏ ప్లస్ కేటగిరీ ఉండేది కాదు. గ్రేడ్-ఏ కింద రూ.2కోట్లు, బీ కింద రూ.1కోటి, సీ కింద రూ.50 లక్షలు మాత్రమే చెల్లించేవారు.

మహిళల కోసం : మహిళా జట్టుకు ఇప్పటివరకూ గ్రేడ్-ఏలో రూ.50 లక్షలు, గ్రేడ్-బీలో రూ.30లక్షలు చెల్లించేవారు. ఈ సారి కొత్తగా గ్రేడ్-సీ చేర్చి వారికి రూ.10 లక్షలు చెల్లించనున్నారు.

ధోనీకి హ్యాండిచ్చిన బీసీసీఐ

జటీమిండియా క్రికెటర్ల జీతాలు భారీగా పెంచింది బీసీసీఐ. దీంతో పాటు కొత్త కాంట్రాక్టు వ్యవస్థను కూడా ప్రవేశపెట్టింది. గతంలో సంపాదించేదానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ ఇప్పుడు మన క్రికెటర్లు సంపాదించనున్నారు. అయితే ఈ తాజా కాంట్రాక్టుల్లో టీమిండియా మాజీ కెప్టెన్ ధోనీకి హ్యాండిచ్చింది బీసీసీఐ. అతన్ని టాప్ గ్రేడ్ నుంచి తప్పించింది. ఇక గృహహింస ఆరోపణలు ఎదుర్కొంటున్న పేస్‌బౌలర్ మహ్మద్ షమిని మొత్తం కాంట్రాక్ట్‌లో నుంచే తొలగించడం గమనార్హం. ప్రపంచంలోనే అత్యుత్తమ జీతాలు మన క్రికెటర్లకు ఉండాలన్న ఉద్దేశంతో సుప్రీంకోర్టు నియమించిన కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్.. జీతాలను భారీగా పెంచింది అని బీసీసీఐ ఒక ప్రకటనలో వెల్లడించింది. అక్టోబర్ 2017 నుంచి సెప్టెంబర్ 2018 కాలానికిగాను కొత్త కాంట్రాక్టులను ప్రకటించింది. ఈ కొత్త కాంట్రాక్టుల ప్రకారం.. గ్రేడ్ ఎ+లో ఉన్న క్రికెటర్లకు ఏడాదికి రూ.7 కోట్లు, గ్రేడ్ ఎలో ఉన్నవారికి రూ.5 కోట్లు, గ్రేడ్-బి వారికి రూ.3 కోట్లు, గ్రేడ్-సి వారికి కోటి ఇవ్వనున్నారు. గతంలోఎ+ అన్న కేటగిరీయే లేదు. ఎ కేటగిరీ వారికే రూ.2 కోట్లు ఇచ్చేవాళ్లు. ఆ లెక్కన చూసుకున్నా.. జీతాలు భారీగా పెరిగినట్లే. మహిళా క్రికెటర్లకు కూడా కాంట్రాక్టులు ప్రకటించారు. గ్రేడ్-ఎ వారికి ఏడాదికి రూ.50 లక్షలు, బి వారికి రూ.30 లక్షలు, సీ వారికి రూ.10 లక్షలు ఇవ్వనున్నారు.



నా బ్యాటింగ్ హీరోకు జన్మదిన శుభాకాంక్షలు



న్యూఢిల్లీ : వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజ ఆటగాడు వీవి రిచర్డ్స్‌కు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపాడు. రిచర్డ్స్ 1952 మార్చి 07న జన్మించాడు. ఈ సందర్భంగా సచిన్ తన ట్వీటర్ అకౌంట్‌లో అతనితో కలిసి దిగిన ఫొటోను పోస్టు చేశాడు. నా బ్యాటింగ్ హీరోకు జన్మదిన శుభాకాంక్షలు అని పోస్టు చేశాడు. రిచర్డ్స్ విధ్వంకర బ్యాట్స్‌మెన్‌గా పేరు పొందిన విషయం తెలిసిందే. వెస్టిండీస్ జట్టుకు చాలా సంవత్సరాలు తన సేవలు అందించాడు రిచర్డ్స్. బ్యాటింగ్‌తో తన ప్రత్యేకతను చాటుకున్నాడు. ఆయన రాబోయే తరాల వారికి స్ఫూర్తిగా నిలిచాడు. వెస్టిండీస్ జట్టులో బౌలర్ల హవా కొనసాగుతున్న రోజుల్లో కూడా రిచర్డ్స్ బ్యాటింగ్‌తో అభిమానులను సంపాదించుకున్నాడు. రిచర్డ్స్ తన క్రికెట్ కెరీర్‌ను 1974 నవంబర్ 22న ఇండియాతో టెస్టు మ్యాచ్‌తో ప్రారంభించాడు. తన చివరి టెస్టు మ్యాచ్‌ను ఇంగ్లాండ్‌తో 1991 ఆగస్టు 8న ఆడాడు. 1975లో వన్డేలలో అరంగ్రేటం చేశాడు. రిచర్డ్స్ 19841991 కరేబియన్ జట్టుకు కెప్టెన్సీ భాద్యతలు చేపట్టాడు. రిచర్డ్స్ మొత్తం 121 టెస్టు మ్యాచ్‌లు ఆడి 8,540 పరుగులు సాధించాడు. వెస్టిండీస్ 1975, 79 వరల్డ్ కప్ సాధించడంలో రిచర్డ్స్ కీలకపాత్ర పోషించాడు.

పెరీరా ఇన్నింగ్స్ వల్లే ఓడాం



కొలంబో : పవర్ ప్లేలో శ్రీలంక ధారళంగా పరుగులు రాబట్టకున్నందుకే విజయం సాధించగలిగిందని తెలిపాడు భారత ఆటగాడు శిఖర్ ధావన్. నిదహాస్ ట్రోఫీలో భాగంగా మంగళవారం ఆతిథ్య శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 5 వికెట్ల తేడాతో పరాజయం పాలైన సంగతి తెలిసిందే. కుశాల్ పెరీరా (66, 37 బంతుల్లో)లంక విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్ శిఖర్‌ధావన్ ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 49 బంతుల్లో 90 పరుగులు సాధించి భారత్ గౌరవ ప్రదమైన స్కోరు సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం ధావన్ మాట్లాడుతూ.. మొదటి ఆరు ఓవర్లు ముగిసే సరికి శ్రీలంక రెండు వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. కుశాల్ పెరీరా అద్భుతంగా ఆడి మా నుంచి గేమ్‌ను లాగేసుకున్నాడు. మా పవర్ ప్లేలో రెండు వికెట్లకు 40 పరుగులు మాత్రమే చేయగలిగాం. ఆ తర్వాత మిడిల్ ఓవర్లలో తిరిగి కోలుకుని పరుగులు రాబట్టగలిగాం. పవర్‌ప్లేలో వచ్చిన పరుగులే ఇక్కడ లంక విజయంలో కీలకపాత్ర పోషించాయిఅని తెలిపాడు ధావన్. మొదటి రెండు ఓవర్లలో లంక రెండు వికెట్లు తీసి మాపై ఒత్తిడి తీసుకువచ్చింది. ఆదిలోనే వికెట్లు కోల్పోవడంతో మిగతా ఆటగాళ్లు దూకుడుగా ఆడలేకపోయారు. వికెట్లు కోల్పోకుండా ఉంటే కాస్త దూకుడుగా ఆడేవాళ్లు. నేను యథావిధిగా మొదటి నుంచి దూకుడుగానే ఆడాను అని ధావన్ వివరించాడు. టోర్నీలో భాగంగా భారత్-బంగ్లాదేశ్ మధ్య గురువారం రెండో మ్యాచ్ జరగనుంది.

ఢిల్లీ పగ్గాలు గంభీర్‌కే

న్యూఢిల్లీ : ఐపీఎల్‌లో ఈ ఏడాది దిల్లీ డేర్‌డెవిల్స్ జట్టు కెప్టెన్‌గా గౌతమ్ గంభీర్‌ను ఎంపిక చేసినట్లు ఆ జట్టు యాజమాన్యం ప్రకటించింది. ఐపీఎల్‌లో మొదటి మూడు సీజన్లు దిల్లీకి ఆడిన గంభీర్ ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ప్రాతినిథ్యం వహించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఐపీఎల్‌లో సొంతగడ్డకు ఆడాలని ఉందని గంభీర్ చెప్పాడు. ఆ తర్వాత జనవరిలో నిర్వహించిన వేలంలో దిల్లీ రూ.2.8 కోట్లకు గంభీర్‌ను దక్కించుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఢిల్లీ డేర్‌డెవిల్స్ ఫ్రాంఛైజీ ఈ రోజు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి కెప్టెన్ బాధ్యతలను గౌతమ్ గంభీర్‌కు అప్పగించినట్లు వెల్లడించింది.

ఛేజింగ్‌లో టేలర్ రికార్డుల మోత!

న్యూజిలాండ్ విజయం



గునెడన్ : సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా బుధవారం జరిగిన నాలుగో వన్డేలో న్యూజిలాండ్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆ జట్టు స్టార్ ఆటగాడు రాస్ టేలర్ (147 బంతుల్లో 181 నాటౌట్: 17 ఫోర్లు, 6 సిక్సర్లు) కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు. టాస్ గెలిచి ప్రత్యర్థి ఇంగ్లండ్‌ను బ్యాటింగ్ ఆహ్వానించిన కివీస్ అనుకున్నంత మేర ఇంగ్లండ్‌ను కట్టడి చేయలేకపోయింది. చక్కని ఆరంభాన్నిచ్చిన ఓపెనర్లు తొలి వికెట్‌కు 77 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేయగా... జోస్ రాయ్ (42) నిష్క్రమణ తరువాత క్రీజ్‌లోకి వచ్చిన జాయ్ రూట్ (102; 101 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సలు) అద్భుతమైన శతకంతో తనకు కలిసి వచ్చిన జానీ బిర్‌స్టో (138; 106 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సలు) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరు కలిసి మరో వికెట్ చేజారకుండా జాగ్రత్తపి ఇంగ్లాండ్‌ను 267 పరుగులకు చేర్చారు. ఈక్రమంలో మున్రో వేసిన బౌలింగ్‌లో బిర్‌స్టో నిష్క్రమించగా... మరో ఏడు పరుగుల తేడాతో రూట్ కూడా వికెట్ చేజార్చుకున్నాడు. అనంతరం క్రీజ్‌లోకి వచ్చిన బ్యాట్స్‌మెన్ వెంటవెంటనే వికెట్ల పోగొట్టుకోవడంతో 14 పరుగుల తేడాతో మరో ఐదు వికెట్లను చేజార్చుకున్న ఇంగ్లాండ్‌కు ఆఖర్లో అదిల్ రషీద్ (11), టామ్ కుర్రన్ (22) ఆఖరు వరకు క్రీజ్‌లో నిలిచి ఇంగ్లండ్ స్కోరును 335 పరుగులకే చేర్చారు.

అనంతరం భారీ విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కివీస్‌కు ఊహించని విధంగా షాక్ తగిలింది. ఓపెనర్లు ఇద్దరు డకౌట్‌గా వెనుదిరుగడంతో కివీస్ పూర్తిగా నిరాశలో పడిపోంది. అయితే మూడో స్థానంల బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ కానే విలియమ్‌సన్ (45)కు తజ కలిసిన సీనియర్ ఆల్‌రౌండర్ రాస్ టేలర్ ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. మూడో వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేసిన ఈ జోడీని విడగొట్టిన ఇంగ్లాండ్ స్టోక్ మరోసారి కివీస్‌కు కోలుకోలేని షాక్ ఇచ్చాడు. కాగా ఈ క్రమంలో బ్యాటింగ్‌కు వచ్చిన టామ్ లాథమ్ (71), కొలిన్ డీ గ్రాండ్‌థోమ్మే (23), ఎన్రీ నిఖోల్స్ (13 నాటౌట్)లతో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన టేలర్ ఆఖరు వరకు అజేయంగా నిలిచి 181 పరుగులు సాధించాడు. 147 బంతులు ఎదుర్కొన్న టేలర్ 17 ఫోర్లు, 6 సిక్సలు బాది 49.3 ఓవర్లలో కివీస్‌ను విజయ తీరానికి చేర్చాడు. మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించిన టేలర్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ విజయం సాధించడంతో ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఇప్పటి వరకు జరిగిన నాగులు మ్యాచ్‌ల్లో... ఇరుజట్లు చెరో రెండు మ్యాచ్‌లు గెలిచిన కారణంగా సిరీస్‌లో ఇరుజట్లు 2-2తో సమంగా నిలిచాయి. కాగా.. ఇంగ్లండ్- న్యూజిలాండ్ ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఫలితం తేల్చనున్న చివరిదైన ఐదో వన్డే శక్రవారం జరగనుంది.

టేలర్ రికార్డుల వెల్లువ

ఇంగ్లండ్ నిర్దేశించిన టార్గెట్‌ను ఛేజింగ్ చేసే క్రమంలో కివీస్ కీలక ఆటగాడు కొన్ని అరుదైన రికార్డులు సైతం తన పేరిట లిఖించుకున్నాడు. ఓ వన్డే ఛేజింగ్‌లో అత్యధిక పరుగులు చేసిన నాలుగో ఆటగాడయ్యాడు టేలర్ రికార్డులకెక్కాడు. దాంతోపాటుగా ఓ వన్డే ఛేజింగ్‌లో భాగంగా అత్యధిక ఇన్నింగ్స్ పరుగులు చేసిన కివీస్ ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. గతంలో మార్టిన్ గప్టిల్ (180 నాటౌట్) పేరిట ఉన్న రికార్డును ఈ ఇన్నింగ్స్‌తో అధిగమించాడు. ఓవరాల్‌గా వన్డే ఛేజింగ్ ఇన్నింగ్స్ టాప్-3 ఆటగాళ్లుగా వరుసగా షేన్ వాట్సన్ (185 నాటౌట్), ఎంఎస్ ధోని (183 నాటౌట్), విరాట్ కోహ్లి (183) ఉన్నారు. వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన కివీస్ రెండో క్రికెటర్‌గా టేలర్ (7267 పరుగులు) నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌లో 5 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద టేలర్ ఈ ఫీట్ సాధించాడు. కివీస్ మాజీ క్రికెటర్ నాథన్ ఆస్టల్ (7090 పరుగులు)ను టేలర్ అధిగమించాడు. దీంతో కివీస్ నుంచి అత్యధిక వన్డే పరుగుల వీరుల జాబితాలో టేలర్ రెండో స్థానంలో నిలవగా, ఆస్టల్ మూడో స్థానానికి పడిపోయాడు. ఈ మ్యాచ్‌కు ముందు 7086 వన్డే పరుగులతో ఉన్న టేలర్... విధ్వంసక ఇన్నింగ్స్ ఆడి నాలుగో వన్డేలో ఇంగ్లండ్‌పై న్యూజిలాండ్‌కు అద్బుత విజయాన్ని అందించి అజేయంగా నిలిచాడు. గతేడాది దక్షిణాఫ్రికాపై కివీస్ ఆటగాడు గప్టిల్ (180 నాటౌట్) సైతం అజేయంగా నిలవడం గమనార్హం. వన్డేల్లో కివీస్ నుంచి 8007 పరుగులతో స్టీఫెన్ ఫ్లెమింగ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

షమిపై భార్య సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : టీమిండియా ఆటగాడు మహమ్మద్ షమిపై ఆయన భార్య హాసిన్ జహాన్ సంచలన వ్యాఖ్యలు చేసింది. సామాజిక మాధ్యమాల్లో భార్య హాసిన్ జహాన్, కుమార్తెతో కలిసి దిగిన ఫొటోలను షేర్ చేస్తూ తరచూ అభిమానుల ఆగ్రహానికి గురయ్యే షమి ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఒక్కసారిగా హాట్‌టాపిక్‌గా మారాడు. తాజాగా హాసిన్ మీడియాతో మాట్లాడుతూ..గత రెండేళ్ల నుంచి షమితో పాటు ఆయన కుటుంబసభ్యులు నన్ను వేధింపులకు గురి చేస్తున్నారు. అంతేకాదు నన్ను చంపడానికి కూడా ప్రయత్నిస్తున్నారు. ఎందుకంటే షమికి ఎంతో మంది అమ్మయిలతో సంబంధాలు ఉన్నాయి. ఆ విషయం నాకు తెలియడంతో నన్ను వేధించడం మొదలుపెట్టారు అని హసిన్ చెప్పారు. దేశంలో చాలా మంది అమ్మాయిలతో షమికి అక్రమ సంబంధాలున్నాయి. ఒక రోజు షమి కారులో మొబైల్ ఫోన్ దొరికింది. దాన్ని ఓపెన్ చేసి చూస్తే అసభ్యకర సందేశాలు కనిపించాయి. అవన్ని చదవడానికి ఒక రాత్రి సరిపోలేదు. చాలా మంది అమ్మాయిల ఫొటోలు కనిపించాయి. పాకిస్థాన్‌కు చెందిన ఓ అమ్మాయితో షమికి పెళ్లి అయ్యింది. దక్షిణాఫ్రికాలో టెస్టు సిరీస్ అనంతరం షమి ఆ అమ్మాయి కోసం పాకిస్థాన్ కూడా వెళ్లాడు. గతంలో ధర్మశాలలో టీమిండియా మ్యాచ్‌కు నన్ను తీసుకెళ్లమని షమిని కోరాను. అతడు వద్దన్నాడు. అక్కడితో ఊరుకోకుండా అక్కడి నుంచి నాకు ఫోన్ చేసి మరీ నన్ను తిట్టాడు. టీమిండియా ఎక్కడికి వెళ్లినా కుల్‌దీప్ అనే వ్యక్తి... షమికి అమ్మాయిలను సప్లై చేస్తాడు. బీసీసీఐకి ఈ విషయం తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అని హాసిన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. త్వరలో షమితో పాటు ఆయన కుటుంబసభ్యులపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటానని ఆమె తెలిపారు. షమి-హాసిన్‌ది ప్రేమ వివాహం. 2014 జూన్ 6న వీరు పెళ్లి చేసుకున్నారు. 2012లో ఓ ఐపీఎల్ మ్యాచ్‌లో షమి తొలిసారి హాసిన్‌ను చూశాడు. అప్పటి నుంచి వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారు. రెండేళ్ల తర్వాత పెళ్లి చేసుకున్నారు. వీరికి ఒక పాప ఉంది. ఈ వార్తలపై షమి ట్విటర్‌లో స్పందించాడు. నా వ్యక్తిగత జీవితం గురించి ఏవేవో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. వాటిల్లో ఏమాత్రం నిజం లేదు. నాపై జరుగుతున్న కుట్ర ఇది. నా క్రికెట్ జీవితాన్ని నాశనం చేసేందుకే ఎవరో ఇదంతా చేస్తున్నారు. అని షమి పేర్కొన్నాడు.

షమీకి షాకిచ్చిన బీసీసీఐ

అసలే భార్య హసిన్ జహాన్ చేసిన తీవ్ర ఆరోపణలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న టీమిండియా క్రికెటర్ మహ్మద్ షమీకి బీసీసీఐ సైతం భారీ షాకిచ్చింది. ఓ వైపు భారత క్రికెటర్ల కాంట్రాక్టు ప్యాకేజీలు భారీగా పెంచుతూ బీసీసీఐ ప్రకటన చేయగా.. షమీని మాత్రం తప్పించింది. తాజా కాంట్రాక్టు ఆటగాళ్ల జాబితాలో ఏ కేటగిరిలోనూ బౌలర్ షమీ పేరు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. గాయాలబారిన పడుతున్నా నిలకడైన ప్రదర్శనతో కీలక సిరీస్‌లకు షమీ ఎంపికయ్యేవాడు. కానీ నేడు పునరుద్ధరించిన తాజా కాంట్రాక్టులో మాత్రం షమీకి మొండిచేయి లభించింది. వ్యక్తిగతంగానే కాదు, వృత్తిగతంగానూ షమీకి బుధవారం ఏమాత్రం కలిసిరాలేదు. తన భర్త షమీకి చాలామంది యువతులు, మహిళలతో వివాహేతేర సంబంధాలున్నాయంటూ ఆయన భార్య హసిన్ జహాన్ ఈ క్రికెటర్‌కు షాకిచ్చారు. అతడో శృంగార పురుషుడని వ్యాఖ్యానించిన జహాన్.. విడాకులు ఇవ్వాలంటూ తనను షమీ కుటుంబం వేధిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. కానీ వైవాహిక బంధాన్ని తెంచుకునే ప్రసక్తే లేదని, భర్తను కోర్టుకు లాగుతానని జాతీయ మీడియాకు తెలిపారు. భర్తతో సంబంధాలు కొనసాగిస్తున్న కొందరు యువతులు, మహిళల వివరాలు, ఫోన్ నెంబర్లను ఆమె సోషల్ మీడియాలో సైతం పోస్టు చేయడం కలకలం రేపింది. కాగా, కెరీర్ పరంగా తనను దెబ్బతీసేందుకు కొందరు ఈ కుట్ర పన్నారని.. భార్య తనపై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నాడు క్రికెటర్ షమీ. షమీని ఏ దురుద్దేశంతోనూ కాంట్రాక్టు జాబితా నుంచి తప్పించలేదు.

గేల్ రికార్డు శతకం యూఏఈ చిత్తు



హరారె : వెస్టిండీస్ విధ్వంసక ఓపెనర్ క్రిస్ గేల్ అరుదైన ఘనత సాధించాడు. వన్డేల్లో సచిన్, ఆమ్లాల తర్వాత 11 విభిన్న దేశాలపై శతకాలు సాధించిన ఆటగాడిగా నిలిచాడు. ప్రపంచ కప్ క్వాలిఫయర్స్‌లో భాగంగా మంగళవారం యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో చెలరేగి ఆడిన గేల్ 91 బంతుల్లో 123 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లో 11 సిక్సర్లు, 7 ఫోర్లు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో విండీస్ 60 పరుగుల తేడాతో గెలిచింది. మొదట విండీస్ 4 వికెట్ల నష్టానికి 357 పరుగుల భారీ స్కోరు సాధించింది. గేల్‌తో పాటు హెటీమర్ (127) కూడా చెలరేగాడు. అనంతరం యూఏఈ 50 ఓవర్లలో 6 వికెట్లకు 297 పరుగులు చేసింది. షాజాద్ (112) సెంచరీ సాధించాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·